# మన నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక

RNI : TGTEL/25/A4284

www.mananationalistvoice.com epaper.mananationalistvoice.com

ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 162 | 10 ఆదివారం, మే 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-

హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం



రిపోర్టర్లు కావలెను
మన నేషనలిస్ట్ వాయిస్
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాలు, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9666023180.8096660656 నంబర్లకు


## పట్టణ జనాభాకు అనుగుణంగా వసతులు

- సిగ్నల్ ఫ్రీ సిటీగా హైదరాబాద్ అభివృద్ధి
- రోడ్ల విస్తరణతో పాటు మల్టీ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్
- పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో సిఎం రేవంత్



**హైదరాబాద్,మే9నేషనలిస్ట్ వాయిస్**

ఆధునీకరణ, పట్టణీకరణతో భవిష్యత్తులో మరిన్ని కొత్త సవాళ్లను ఎదుర్కోవాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. హైదరాబాద్ నగరాన్ని ట్రాఫిక్ ఫ్రీ నగరంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. సిగ్నల్ ఫ్రీ సిటీగా హైదరాబాద్ నగరాన్ని తీర్చిదిద్దే ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామన్నారు. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో సీఎం మాట్లాడుతూ.. అండర్ పాస్, సర్ఫేస్, ఎలివేటెడ్ అనే త్రీ లెవెల్ విధానాన్ని తీసుకురావాలని నిర్ణయించు కున్నామని చెప్పారు. మిగతా 2లో

## ఎట్టకేలకు తమిళనాడు ఉత్కంఠకు తెర

- తమిళనాడు కొత్త సిఎంగా విజయ్
- విజయ్‌ను నియమిస్తూ గవర్నర్ ఉత్తర్వులు
- నేడు పది గంటలకు సిఎంగా విజయ్ ప్రమాణం
- మద్దతు లేఖలు సమర్పణ..గంటన్నరకు పైగా చర్చలు
- గవరనర్ లేఖతో బయటకు వచ్చిన టివికె అధినేత
- 13లోగా మెజార్టీ నిరూపించుకోవాలని గవర్నర్ సూచన
- ప్రభుత్వానికి బయటనుంచి మద్దతుకు చిన్న పార్టీల నిర్ణయం



2 లో

## తమిళనాట కొనసాగుతున్న సందిగ్ధత

### విజయ్ తీరుపై డిఎంకె ఆగ్రహం



**చెన్నై,మే9నేషనలిస్ట్ వాయిస్**

తమిళనాడులో కొత్త ప్రభుత్వం ఏర్పాటుపై ఇంకా సందిగ్ధత కొనసాగుతూనే ఉంది. ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమంటూ టీవీకే అధినేత విజయ్ వరుసగా గవర్నర్‌ను కలుస్తుండటంపై డీఎంకే విమర్శలు గుప్పించింది. గవర్నర్‌ను సంప్రదించడానికి ముందే ఇతర పార్టీల మద్దతును కూడగట్టుకోవాలని సూచించింది. ఎమ్మెల్యేల మద్దతు లేకుండా గవర్నర్‌కు లేఖ ఎందుకు ఇవ్వడమని ప్రశ్నించింది.

## ఎక్స్ బయోను అప్‌డేట్ చేసిన మమత మాజీ సిఎంగా పేరు మర్చుకున్న దీదీ

**కోల్‌కతా,మే9నేషనలిస్ట్ వాయిస్**

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలైన మమతా బెనర్జీ.. ఎట్టకేలకు తన పరాజయాన్ని అంగీకరించారు. రాష్ట్రంలో భాజపా సర్కారు కొలువుదీరిన నేపథ్యంలో.. ఆమె తన ఎక్స్ బయోను అప్‌డేట్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలైన మమత ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ సీఎం పదవికి రాజీనామా చేసేందుకు నిరాకరించారు. ఆ తర్వాత మే 7వ తేదీతో అసెంబ్లీ గడువు పూర్తైన నేపథ్యంలో గవర్నర్ ఆర్.ఎన్.రవి దానిని రద్దు చేస్తూ ఓ ప్రకటన విడుదల చేశారు. నేడు రాష్ట్ర సీఎంగా భాజపా (నేత సువేందు అధికారి ప్రమాణం చేశారు. దీంతో దీదీ తన ఎక్స్ బయోను అప్‌డేట్ చేశారు. 'అఖిల భారత తృణమూల్ కాంగ్రెస్ వ్యవస్థాపక ఛైర్‌పర్సన్, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి (15, 16, 17వ విధానసభ)' అని మార్చుకున్నారు.

## బెంగాల్ ప్రజలకు మోడీ సాష్టాంగ ప్రణామం

### అశేషంగా హాజరైన ప్రజలకు అభివాదం

**కోల్‌కతా,మే9నేషనలిస్ట్ వాయిస్**

పశ్చిమ బెంగాల్ నూతన ముఖ్యమంత్రి సువేందు అధికారి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరైన ప్రధాని మోదీ ప్రజలకు సాష్టాంగ వందనం చేశారు. ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన ప్రమాణ స్వీకారోత్సవానికి రాష్ట్రం నలుమూలల నుంచి భారీగా ప్రజలు తరలివచ్చారు. భారీ సంఖ్యలో హాజరైన ప్రజలను చూసిన ప్రధాని మోదీ ముందుగా చేతులు ఊపుతూ అభివాదం చేశారు. అనంతరం మోకాళ్లపై కూర్చుని, చేతులు జోడించి ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. పశ్చిమ బెంగాల్ చరిత్రలో బీజేపీ తొలిసారిగా అధికారంలోకి వచ్చింది. తమకు మద్దతుగా నిలిచిన ఆ రాష్ట్ర ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ విధంగా తన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా సహా పలువురు బీజేపీ అగ్రనేతలు హాజరయ్యారు. దాదాపు పదిహేనేళ్లు పశ్చిమ బెంగాల్‌ను పాలించిన మమతా బెనర్జీ తాజా ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. గతంలో తృణమూల్ కాంగ్రెస్‌లో ఉన్న సువేందు అధికారి, ఆ తర్వాత బీజేపీలో చేరి కీలక నేతగా ఎదిగారు. బెంగాల్‌లో బీజేపీ విజయంలో కీలక పాత్ర పోషించి ఏకంగా ముఖ్యమంత్రి అయిపోయారు.



# బెంగాల్ సిఎంగా సువేందు అధికారి

- ఆయనతోపాటు ఐదుగురు మంత్రుల ప్రమాణం
- ప్రమాణం చేయించి గవర్నర్ఆర్ఎన్ రవి
- హాజరైన ప్రధాని మోడీ, కేంద్రమంత్రులు
- చంద్రబాబు సహా పలు రాష్ట్రాల సిఎంలు హాజరు





**కోల్‌కతా,మే9నేషనలిస్ట్ వాయిస్**

పశ్చిమ బెంగాల్‌లో మొట్టమొదటిసారి కమలదళ సర్కారు కొలువుదీరింది. రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా భాజపా నేత సువేందు అధికారి శనివారం ప్రమాణస్వీకారం చేశారు. కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్‌లో అట్టహాసంగా జరిగిన కార్యక్రమంలో సువేందు చేత బెంగాల్ గవర్నర్ ఆర్.ఎన్.రవి ప్రమాణం చేయించారు. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ ప్రభుత్వం కొలువుదీరింది. రాష్ట్ర 9వ ముఖ్యమంత్రిగా సువేందు అధికారి ప్రమాణ స్వీకారం చేశారు. అగ్నిమిత్ర పాల్, దిలీప్ ఘోష్, అశోక్ కిర్టానియా, నిశిత్ ప్రామాణిక్, క్షుదిరామ్ టుడు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్‌లో శనివారం జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్రమంత్రులు జేపీ నడ్డా, రాజ్‌నాథ్ సింగ్, రామ్మోహన్ నాయుడు, ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, యోగి ఆదిత్యనాథ్, రేఖా గుప్తా, భాజపా జాతీయాధ్యక్షుడు నితిన్ నబిన్ తదితరులు హాజరయ్యారు.

## తెలంగాణలో పర్యటన.. ప్రధాని మోదీకి కవిత బహిరంగ లేఖ

- తెలంగాణ ప్రయోజనాల కోసం నాలుగు అంశాలను పరిగణలోకి తీసుకోవాలని విజ్ఞప్తి
- పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు జాతీయ హోదా ఇవ్వాలని విజ్ఞప్తి
- ఓబీసీ ఉపకోటాతో మహిళా రిజర్వేషన్ బిల్లు తిరిగి ప్రవేశపెట్టాలన్న కవిత

**హైదరాబాద్,మే9నేషనలిస్ట్ వాయిస్**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ రేపు (మే 10) తెలంగాణలో పర్యటించ నున్నారు. సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో భారీ బహిరంగ సభలో పాల్గొంటారు. మోదీ పర్యటన నేపథ్యంలో తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల



కవిత బహిరంగ లేఖ రాశారు.తెలంగాణ రాష్ట్రం, ప్రజల ప్రయోజనాలు, దేశంలో సామాజిక న్యాయ సాధనకు సంబంధించిన నాలుగు కీలక అంశాలను తక్షణమే పరిగణలోకి తీసుకోవాలని కోరారు. మిగతా 2లో

## భూముల ధరల సవరణ, రిజిస్ట్రేషన్ కార్యాలయాల పనివేళలపై మంత్రి పొంగులేటి ఆదేశం

- భారీగా హెచ్చుతగ్గులున్న ధరలను క్రమబద్ధీకరించాలని సూచన
- పని వేళలను సవరించాలన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచన



**హైదరాబాద్,మే9నేషనలిస్ట్ వాయిస్**

తెలంగాణలో భూముల ధరలను సవరించాలని నిర్ణయించినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో వాస్తవ ధరలతో పోలిస్తే భారీగా హెచ్చుతగ్గులున్న భూముల ధరలను క్రమబద్ధీకరించాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. అలాగే పనివేళలు సవరించాలని కూడా నిర్ణయించారు. రిజిస్ట్రేషన్లకు డిమాండ్ పెరిగిన నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రిజిస్ట్రేషన్ కోసం కార్యాలయాలకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. మిగతా 2లో

## రైతులంటే పట్టింపులేని సిఎం రేవంత్

### అకాల వర్షాలతో నష్టపోయినా చర్యలు లేవు

### మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు



**సిద్దిపేట,మే9నేషనలిస్ట్ వాయిస్**

అకాల వర్షాల వల్ల రైతులు చాలా నష్టపోతున్నారని.. కానీ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను నిర్లక్ష్యం చేస్తోందని మాజీ మంత్రి హరీశ్ మండిపడ్డారు. మిగతా 2లో

# తమిళనాట భేతాళ ప్రశ్నలు ?

తమిళనాట ప్రతిష్ఠంభనకు చిన్న పార్టీలు ఆడుతున్న పెద్ద డ్రామాలు కలుషిత రాజకీయాలకు పరాకాష్టగా చూడాలి. లెఫ్ట్ పార్టీలు, ముస్లిం పార్టీ సహా ఇతర చిన్న పార్టీలు ఒకటి అరా సీటు సంపాదించినా బేరాలాడుతున్న తీరు వల్ల తమిళనాడులో ప్రభుత్వం ఏర్పాటుకు ఆటంకాలు వస్తున్నాయి. ఈ క్రమంలో తమిళనాడులో కొత్త ప్రభుత్వం ఏర్పాటుపై ఇంకా సందిగ్ధత కొనసాగుతూనే ఉంది. టీవీకేకు ఏఎంఎంకే మద్దతు ఇచ్చినట్లు వస్తున్న వార్తలను ఆ పార్టీ అధినేత దినకరన్ తోసిపుచ్చారు. తమ ఎమ్మెల్యే మద్దతిస్తున్నారని పేర్కొంటూ గవర్నర్‌కు టీవీకే నేతలు జిరాక్స్ కాపీ ఇచ్చినట్లు తెలుస్తోందన్నారు. అయితే, అసలైన లేఖ ఎక్కడుందో బయటపెట్టాలని డిమాండ్ చేశారు. అది లభిస్తేనే వాస్తవాలు బయటపడతా యన్నారు. లేఖపై తాను సంతకం చేస్తున్నట్లు టీవీకే విడుదల చేసిన వీడియోపై ఏఎంఎంకే ఎమ్మెల్యే కామరాజ్ స్పందిస్తూ.. అది కృత్రిమ మేధ ఆధారిత వీడియో అని ఆరోపించారు. ఇప్పటికే ఈ వ్యవహారంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశామన్నారు. ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమంటూ టీవీకే అధినేత విజయ్ వరుసగా గవర్నర్‌ను కలుస్తుండటంపై డీఎంకే విమర్శలు గుప్పించింది. గవర్నర్‌ను సంప్రదించడానికి ముందే ఇతర పార్టీల మద్దతును కూడగట్టుకోవాలని సూచించింది. ఎమ్మెల్యేల మద్దతు లేకుండా గవర్నర్‌కు లేఖ ఎందుకు ఇవ్వడమని ప్రశ్నించింది. రాష్ట్రంలో నెలకొన్న అసాధారణ రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో.. అతిపెద్ద పార్టీగా అవతరించిన విజయ్ నేతృత్వంలోని టీవీకేను ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ ఆహ్వానించా లని పీఎంకే వ్యవస్థాపకుడు రామదాస్ పేర్కొన్నారు. ప్రజాతీర్పును ప్రతిఒక్కరూ గౌరవించాల్సిందే నన్నారు. ప్రభుత్వ ఏర్పాటు పక్రియలో జాప్యం చేయొద్దని.. వెంటనే దీనిని పూర్తిచేయాలంటూ ఓ ప్రకటన విడుదల చేశారు. అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ మెజార్టీ లేక ప్రభుత్వ ఏర్పాటులో ఇబ్బందులు పడుతున్న విజయ్.. త్వరలో వీసీకే చీఫ్‌ను కలవనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈసందర్భంగా తమకు మద్దతు ఇవ్వాలని కోరనున్నట్లు తెలిసింది. ప్రజా తీర్పును వమ్ము చేసేలా చిన్న పార్టీలు దోబూచులాడు తున్నాయి. మద్దతుకు ఓకే చెప్పి గవర్నర్‌కు లేఖలు అందించడంలో వెనక్కి తగ్గాయి. దీంతో మెజార్టీ విషయంలో గవర్నర్ సంతృప్తి చెందక పోవడంతో ప్రభుత్వ ఏర్పాటు ప్రక్రియలో ప్రతిష్ఠంభన కొనసాగుతోంది. 234 స్థానాలున్న అసెంబ్లీలో 108 స్థానాల్లో విజయ దుందుభి మోగించింది. అధికారం పొందడానికి అవసరమైన మేజిక్ ఫిగర్ కు కేవలం పదకొండు స్థానాలు తక్కువ. ఇటువంటి పరిస్థితిలో అసెంబ్లీలో అతి పెద్ద పార్టీగా అవతరించిన పార్టీ నేతను ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయించడం అన్నది కేవలం ఆనవాయితీ మాత్రమే. గతంలో అటల్ బిహారి వాజ్‌పేయి నాయకత్వంలోని బిజెపికి నాటి రాష్ట్రపతి అటువంటి అవకాశం ఇవ్వడం 13 రోజుల్లో మెజారిటీ రుజువు చేసుకోలేక వాజ్‌పేయి రాజీనామా చేసిన విషయం అందరికీ తెలిసిందే! దేశంలోనూ వివిధ రాష్ట్రాల్లోనూ ఇటువంటి దృష్టాంతాలెన్నో జరిగాయి. అయితే ప్రమాణానాఇకి ముందు మద్దతు లేఖలతో సం÷-యా బలం తెలుసుకోవడం గవర్నర్ విధి. దీనిని ఎవ్వరూ తప్పు పట్టాల్సిన పనిలేదు. తమిళనాడు ప్రజలు విజయ్ నాయకత్వంలోని టివికె పార్టీకి మె.ఆర్టీ సీట్లు కట్టబెట్టారు. ఫలితాలు వచ్చిన మరునాడే అతి పెద్ద పార్టీగా వచ్చిన తమను ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని విజయ్ చేసిన విజ్ఞప్తిని గవర్నర్ ఆహ్వానిస్తూనే మద్దతు లేఖలు కోరారు. అయితే విజయ్ కూడా ఈ విషయంలో కొంత డ్రామాలు ఆడుతున్నట్లుగా ఉంది. అయిదు సీట్లున్న కాంగ్రెస్ పార్టీ మద్దతు ఉన్నప్పటికీ మెజారిటీకి అవసరమైన మద్దతు మాత్రం చూపడం లేదు. తమిళ ప్రజా తీర్పును అమలు చేయడానికి తమిళనాట గందరగోళం సృష్టించాలని తమిళ పార్టీలే యత్నిస్తున్నాయి. వామపక్షాలు బేషరతు నిర్ణయం తీసుకొని టివికె ప్రభుత్వ ఏర్పాటుకు మద్దతు ప్రకటించాయి. విసికె మద్దతు లేఖ ఇస్తే మేజిక్ ఫిగర్ చేరుకోవడం సులువవుతుంది. ఈ క్రమంలో తమిళనాడులో నూతన ప్రభుత్వం ఏర్పాటుపై ఇంకా ప్రతిష్టంభన వీడలేదు. విజయ్ నేతృత్వంలోని టీవీకే అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ.. ప్రభుత్వ ఏర్పాటుకు సతమతమవుతోంది. చిన్న పార్టీల మద్దతు ఉందని చెబుతూ మూడు రోజుల్లో మూడుసార్లు గవర్నర్‌ను కలిసినా.. ప్రభుత్వ ఏర్పాటుకు ఆ రాష్ట్ర లోక్‌భవన్ నుంచి పిలుపు రాకపోవడం తమిళ రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠగా మారింది. ఇదంతా కేవలం మద్దతు ఇస్తున్న పార్టీల లేఖలు సమకూర్చడంలో చేస్తున్న జాప్యంగానే చయెడాలి.

మొదటిపేజీ తరువాయి

# ఎట్టకేలకు తమిళనాడు ఉత్కంఠకు తెర

**చెన్నై,మే9నేషనలిస్ట్ వాయిస్**

తమిళనాడు రాజకీయాల్లో అనిశ్చితి వీడింది. సిఎంగా జోసెఫ్ విజయ్ నియమితులయ్యారు. దీంతో ఆయన నేడు ఉదయం పదిగంటలకు తమిళనాడు సిఎంగా ప్రమాణం చేయనున్నారు. నెహ్రూ స్టేడియంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. గత నాలుగు రోజుల ఉత్కంఠకు తెరదించుతూ శనివారం గవర్నర్ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ ప్రకటన చేశారు. అంతకుముందు విజయ్ తన అనుచరులతో కసలి గవర్నర్ను కలిసి చర్చించారు. తనకు మద్దతు ఇస్తున్న పార్టీల లేఖలను అందించారు. దీంతో సంతృప్తి చెందిన గవర్నర్ జోసెఫ్ విజయ్‌ను సిఎంగా నియమిస్తూ లేఖలను అందించారు. దాదాపు గంటా నలభై నిముషాలు వీరి భేటీ జరిగింది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత కీలక మలుపులు తిరిగిన అత్యధిక స్థానాలు గెలిచిన విజయ్ నేతృత్వంలోని టీవీకేకు కాంగ్రెస్, వామపక్షాలు, వీసీకే, ఐయూఎంఎల్ మద్దతు తెలపడంతో ప్రభుత్వం ఏర్పాటుకు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ లైన్ క్లియర్ చేశారు. ఈ మేరకు తమిళనాడు ముఖ్యమంత్రిగా విజయ్‌ను నియమిస్తూ లోక్‌భవన్ ఓ ప్రకటన విడుదల చేసింది. శనివారం గవర్నర్‌ను కలిసి తమకు మద్దతిచ్చిన పార్టీల లేఖలను అందజేసి ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని విజయ్ కోరారు. మెజార్టీ మార్క్ (118)కు చేరుకోవడంతో గవర్నర్ సమ్మతించారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఉదయం 10 గంటలకు చెన్నైలోని నెహ్రూ స్టేడియం వేదికగా టీవీకే చీఫ్ విజయ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. మే 13వ తేదీలోగా బల నిరూపణ చేసుకోవాలని సూచించారు. దీంతో ఇక తమిళనాడులో విజయ్ సారథ్యంలోని టీవీకే ప్రభుత్వం ఈనెల 10న కొలువు తీరనుంది. గవర్నర్ అపాయిమెంట్ ఇవ్వడంతో శనివారం సాయంత్ర లోక్‌భవన్‌లో ఆయనను విజయ్ కలుసుకున్నారు. టీవీకేకు మద్దతిస్తున్న కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ, వీసీకే, ఐయూఎంఎల్ నేతలు కూడా విజయ్ వెంట గవర్నర్‌ను కలిశారు. ఎమ్మెల్యేల మద్దతు లేఖలను విజయ్ గవర్నర్‌కు అందజేశారు. ప్రభుత్వం ఏర్పాటుకు అనుమతించాలని కోరారు. ఇందుకు గవర్నర్ సమ్మతించారు. చెన్నైలోని నెహ్రూ స్టేడియంలో ప్రమాణస్వీకార కార్యక్రమం ఏర్పాటు చేశారు. విజయ్‌తో పాటు 9 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. తదుపరి మంత్రి వర్గ విస్తరణలో భాగస్వామ్య పార్టీలకు అవకాశం కల్పిస్తారని తెలుస్తోంది. ఈనెల 4న వెలువడిన ఫలితాల్లో విజయ్ టీవీకే 108 సీట్లతో ఏకైక పెద్దపార్టీగా నిలిచింది. అయితే ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన 118 మంది ఎమ్మెల్యేల సంఖ్యా బలం లేకపోవడంతో ప్రభుత్వం ఏర్పాటుకు సంబంధించిన గవర్నర్ మూడుసార్లు విజయ్‌కు అనుమతి నిరాకరించారు. ఈనెల 10వ తేదీతో గవర్నర్ ఇచ్చిన గడువు ముగియనుండటంతో ఉత్కంఠ కొనసాగుతూ వచ్చింది. రెండు చోట్ల నెగ్గిన విజయ్ ఒకచోట వదులుకోవాల్సి ఉండటంతో టీవీకే బలం 107కు చేరింది. కాంగ్రెస్ పార్టీ నుంచి ఐదుగురు ఎమ్మెల్యేలు, వామపక్షాల నుంచి నలుగురు ఎమ్మెల్యేలు మద్దతు ఇవ్వడంతో అది 116కు చేరింది. అయితే మరో ఇద్దరు ఎమ్మెల్యేల మద్దతుపై సస్పెన్స్ కొనసాగుతూ వచ్చింది. ఎట్టకేలకు ఇద్దరు ఎమ్మెల్యేలున్న వీసీకే బేషరుతుగా టీవీకేకు మద్దతు తెలిపింది. దీంతో పూర్తి సంఖ్యాబలం చేకూరిన విజయ్ నాలుగోసారి గవర్నర్ అపాయింట్‌మెంట్ కోరారు.

మొదటిపేజీ తరువాయి

# బెంగాల్ సిఎంగా సువేందు అధికారి

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ప్రభంజనం సృష్టించిన సంగతి తెలిసిందే. బీజేపీ 207 స్థానాల్లో ఘన విజయం సాధించింది. అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీ 80 సీట్లకే పరిమితం అయింది. సువేందు అధికారి రెండు చోట్ల పోటీ చేశారు. నందిగ్రామ్, భవానీపూర్ నుంచి ఆయన బరిలో నిలిచారు. భవానీపూర్ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గం కావటం విశేషం. సువేందు భవానీపూర్‌లో మమతాపై 15 వేల ఓట్ల మెజార్టీతో గెలుపు సాధించారు. అవివాహుతుడైన 55 ఏళ్ల సువేందు.. బెంగాల్ కు 9వ సీఎంగా ప్రమాణం చేశారు. ఈ పదవి చేపట్టిన తొలి భాజపా నేతగా అరుదైన చరిత్ర సృష్టించారు. 1970 డిసెంబరు 15న బెంగాల్ తూర్పు మేదినీపూర్ జిల్లాలో సువేందు జన్మించారు. 1998లో మమతా బెనర్జీ స్థాపించిన తృణమూల్ కాంగ్రెస్‌లో చేరారు. అప్పటినుంచి దీదీకి నమ్మినబంటులా మారారు. 2004లో తమలుక్ నుంచి ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. 2006లో తొలిసారి కాంథీ దక్షిణ్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ తర్వాత రెండుసార్లు ఎంపీగా గెలిచి లోక్‌సభకు వెళ్లారు.గతంలో మమతా బెనర్జీ క్యాబినెట్‌లో మంత్రిగా పని చేశారు. మమత మేనల్లుడి కారణంగా ఆమెతో విభేదించి.. 2020లో టీఎంసీని వీడి కాషాయ తీర్థం పుచ్చుకున్నారు. అప్పటినుంచి రాష్ట్రంలో భాజపాను ముందుండి నడిపించారు. ఈ ఏడాది అసెంబ్లీ ఎన్నికల్లో కమలం పార్టీ విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో నందిగ్రామ్‌లో, తాజా ఎన్నికల్లో భవానీపూర్‌లో మమతా బెనర్జీని రెండుసార్లు ఓడించి సంచలనం సృష్టించారు.

మొదటిపేజీ తరువాయి

## తెలంగాణలో పర్యటన..

## ప్రధాని మోదీకి కవిత బహిరంగ లేఖ

తెలంగాణ ప్రజలకు, భారతదేశంలో విస్తృత సామాజిక న్యాయ సాధనకు అత్యంత కీలకమైన నాలుగు విషయాలను ఒక బాధ్యత కలిగిన పౌరురాలిగా మీ దృష్టికి తీసుకువస్తున్నానని ఆ లేఖలో పేర్కొన్నారు.- పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల నీటి పారుదల పథకానికి జాతీయహోదా కల్పించాలని కోరారు.- 2027 జనాభా లెక్కలలో ప్రత్యేక ఓబీసీ కాలమ్‌ను చేర్చాలని విజ్ఞప్తి చేశారు.- ఓబీసీ ఉప కోటాతో మహిళా రిజర్వేషన్ బిల్లును తిరిగి ప్రవేశపెట్టాలని కోరారు.- తెలంగాణలో వెనుకబడిన తరగతుల బిల్లులకు రాష్ట్రపతి ఆమోద ప్రక్రియను వేగవంతం చేయాలని ఆ లేఖలో కోరారు.జలభద్రత, డేటా ఆధారిత న్యాయం, లింగ సమానత్వం, రాజ్యాంగ రక్షణలు అనే నాలుగు మూలస్తంభాలను పరిష్కరించడం మన దేశ సమాఖ్య స్ఫూర్తిని బలోపేతం చేయడంలో ఎంతగానో దోహదపడుతుందని విశ్వసిస్తున్నానని పేర్కొన్నారు. తాను సూచించిన అభ్యర్థనలపై సానుకూలంగా పరిశీలిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

మొదటిపేజీ తరువాయి

## భూముల ధరల సవరణ, రిజిస్ట్రేషన్ కార్యాలయాల పనివేళలపై మంత్రి పొంగులేటి ఆదేశం

అధిక రద్దీ ఉన్న చంపాపేట, సరూర్ నగర్, వనస్థలిపురం, గండిపేట్, మహేశ్వరం, షాద్ నగర్, రంగారెడ్డి రూరల్, ఎల్బీనగర్, శేరిలింగంపల్లి, సంగారెడ్డి, ఘట్‌కేసర్, నల్గొండ, పటాన్‌చెరు, కుత్బుల్లాపూర్, ఫరూఖ్ నగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఉదయం తొమ్మిదిన్నర గంటల నుంచి సాయంత్రం ఆరున్నర గంటల వరకు పని వేళలను 12వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు చెప్పారు. ఈ 15 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అవసరమైతే మరింత సమయాన్ని పెంచుతామని తెలిపారు.ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని స్లాట్ బుకింగ్‌ల సంఖ్యను కూడా పెంచాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇతర ప్రాంతాల్లో కూడా రిజిస్ట్రేషన్ల రద్దీ పెరిగిన సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలను గుర్తించి, అవసరానికి అనుగుణంగా అదనపు సమయాన్ని పెంచాలని సూచించారు. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ జరిగే తహసీల్దార్ కార్యాలయాలను సమన్వయం చేసుకోవాలని మంత్రి అన్నారు.

మొదటిపేజీ తరువాయి

# అక్రమ కేసులు పెట్టినా ప్రశ్నిస్తూనే ఉంటా

## సంగారెడ్డి జైలునుంచి క్రిశాంక్ విడుదల

**సంగారెడ్డి,మే9నేషనలిస్ట్ వాయిస్**

కాంగ్రెస్ పార్టీని ప్రశ్నిస్తున్నందుకే తనపై అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేస్తున్నారని బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ వ్యాఖ్యానించారు. శనివారం ఉదయం సంగారెడ్డి సెంట్రల్ జైల్ నుంచి క్రిశాంక్ విడుదలయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎన్ని కేసులు పెట్టినా ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. గతంలో హైదరాబాద్ ఏటీఎం కాద్ద కాల్పులు జరిపి దొంగలు పారిపోయారని, కరీంనగర్ జ్యువెలరీ షాపులో దొంగలు కాల్పులు జరిపి నగలు ఎత్తుకెళ్లారని అన్నారు. సీపీ సుమతికి అర్ధరాత్రి రక్షణ లేకుండా పోయిందని క్రిశాంక్ అన్నారు. ఐఏఎస్, ఐపీఎస్ క్వార్టర్స్‌లోనే రక్షణ లేదని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపక్షాలపై కాకుండా శాంతి భద్రతలపై దృష్టి సారించాలని హితవుపలికారు. మీడియా వాళ్లతో కూడా మాట్లాడితే ఎందుకు మాట్లాడావని అడుగుతున్నారన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తమ ఫోన్లు ట్యాపింగ్, వ్ణై÷ హ్యాకింగ్ చేస్తుందన్న అనుమానం కలుగుతోందని క్రిశాంక్ పేర్కొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# పట్టణ జనాభాకు అనుగుణంగా వసతులు

ట్రాఫిక్ నియంత్రణకు కేవలం రోడ్ల విస్తరణ మాత్రమే సరిపోదని.. మల్టీ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్‌ను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని సీఎం వెల్లడించారు. పార్కింగ్ ఇబ్బందులను అధిగమించేందుకు నగరంలో మల్టీ లెవెల్ పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్రాన్ని మూడు భాగాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. ప్యూర్,క్యూర్, రేర్ అభివృద్ధిని మూడు భాగాలుగా విభజించుకున్నామన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు ఏరియాను సర్వీస్ సెక్టార్‌గా గుర్తించా మన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు బయట, రీజనల్ రింగ్ రోడ్డు లోపల ఉన్న ఏరియాను మాన్యూఫ్యాక్చర్ సెక్టార్‌గా గుర్తించామని తెలిపారు. రీజనల్ రింగ్ రోడ్డు బయట ఉన్న ఏరియాను అగ్రికల్చర్ సెక్టార్‌గా గుర్తించామని అన్నారు. తెలంగాణ సమగ్ర అభివృద్ధికి సంబంధించి తెలంగాణ రైజింగ్-2047 మాస్టర్ ప్లాన్‌ను ఆవిష్కరించుకున్నామని ముఖ్యమంత్రి అన్నారు. మూసీ రివర్ ఫ్రంట్‌ను అభివృద్ధి చేయడంతో పాటు మన సంస్కృతికి అనుసంధానం చేయబోతున్నట్లు తెలిపారు. నగరంలో కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగా హైదరాబాద్‌లో ఆర్టీసీలో ఈవీ బస్సులను తీసుకొస్తున్నామని అన్నారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో ఆటోలకు ఉచితంగా రెట్రో ఫిట్టింగ్ చేయించి ఈవీ వాహనాలుగా మార్చబోతున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.ఆధునికీకరణ, పట్టణీకరణతో భవిష్యత్‌లో మరిన్ని కొత్త సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులను అభివృద్ధి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. సచివాలయంలో నిర్వహించిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కమిటీ ఛైర్మన్ మాగుంట శ్రీనివాసులురెడ్డి, సీఎస్ రామకృష్ణారావు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు హాజరయ్యారు. గృహనిర్మాణం, పట్టణ వ్యవహారాలపై సమావేశంలో చర్చించారు.

మొదటిపేజీ తరువాయి

# రైతులంటేే పట్టింపులేని సిఎం రేవంత్

రేవంత్ రెడ్డికి రైతులపై పట్టింపు లేదని.. మూడు పంటలకు రైతుబంధు కూడా ఇవ్వలేదని హరీశ్ విమర్శించారు. ఢిల్లీకి లేఖలు రాయడం మాని, వెంటనే పండిన పంటను కొనుగోలు చేయాలని సూచించారు. శనివారం సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం అల్లిపూర్ సొసైటీ వద్ద పొద్దు తిరుగుడు, వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మాజీ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతులు బాధపడుతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్క రివ్యూ మీటింగ్ కూడా పెట్టలేదని విమర్శించారు. ఆనాడు కేసీఆర్ ప్రభుత్వం కోతల సీజన్ వచ్చినప్పుడల్లా రివ్యూ మీటింగ్‌లు పెట్టి రైతుల అవసరాలన్నీ తీర్చేవారని గుర్తుచేశారు. ప్రస్తుతం సీఎంతో పాటు మంత్రులు కూడా రివ్యూ చేసిన పాపాన పోలేదని మండిపడ్డారు. వడ్లు, పొద్దు తిరుగుడు, మక్కలు ఎలా కొనుగోలు చేస్తున్నారో చూడడానికి ఒక్క మంత్రి కూడా రైతుల దగ్గరికి రాలేదని మాజీ మంత్రి మండిపడ్డారు. ప్రభుత్వానికి రైతుల కంటే ముఖ్యమైన పని మరేముంటుందని ప్రశ్నించారు. సిద్దిపేట, చిన్నకోడూరు మండలాల్లో సన్‌ఫ్లవర్ రైతులు ఎక్కువ సంఖ్యలో ఉన్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం అని తేడా లేకుండా రైతులు పండించిన పంటను వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి పంట మార్పిడి చేయాలని చెబుతున్నారని.. పంట మార్పిడి చేస్తే కొనుగోలు చేయడం లేదని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా సూర్యాపేట, సిద్దిపేట, జాలి తదితర ప్రాంతాల్లో వడ్లను బి గ్రేడ్ పేరుతో, తరుగు పేరుతో రైతులకు నష్టం కలిగిస్తున్నారని ఆరోపించారు. 'రేవంత్ రెడ్డి.. మాటలు బంద్ చేసి ఐకేపీ సెంటర్ దగ్గరికి వెళ్లి రైతులతో నేరుగా మాట్లాడాలి. 40 రోజులుగా సన్‌ఫ్లవర్ కొనుగోలు చేయకపోవడంతో పంటకు చెదలు పడుతున్నాయి' అని హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

మొదటిపేజీ తరువాయి

# తమిళనాట కొనసాగుతున్న సందిగ్ధత విజయ్ తీరుపై డిఎంకె ఆగ్రహం

**చెన్నై,మే9నేషనలిస్ట్ వాయిస్**

తమిళనాడులో కొత్త ప్రభుత్వం ఏర్పాటుపై ఇంకా సందిగ్ధత కొనసాగుతూనే ఉంది. ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమంటూ టీవీకే అధినేత విజయ్ వరుసగా గవర్నర్‌ను కలుస్తుండటంపై డీఎంకే విమర్శలు గుప్పించింది. గవర్నర్‌ను సంప్రదించడానికి ముందే ఇతర పార్టీల మద్దతును కూడగట్టుకోవాలని సూచించింది. ఎమ్మెల్యేల మద్దతు లేకుండా గవర్నర్‌కు లేఖ ఎందుకు ఇవ్వడమని ప్రశ్నించింది.రాష్ట్రంలో నెలకొన్న అసాధారణ రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో.. అతిపెద్ద పార్టీగా అవతరించిన విజయ్ నేతృత్వంలోని టీవీకేను ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ ఆహ్వానించాలని పీఎంకే వ్యవస్థాపకుడు రామదాస్ పేర్కొన్నారు. ప్రజాతీర్పును ప్రతిఒక్కరూ గౌరవించాల్సిందేనన్నారు. ప్రభుత్వ ఏర్పాటు పక్రియలో జాప్యం చేయొద్దని.. వెంటనే దీనిని పూర్తిచేయాలంటూ ఓ ప్రకటన విడుదల చేశారు. అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ మెజార్టీ లేక ప్రభుత్వ ఏర్పాటులో ఇబ్బందులుపడుతున్న విజయ్.. త్వరలో వీసీకే చీఫ్‌ను కలవనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈసందర్భంగా తమకు మద్దతు ఇవ్వాలని కోరనున్నట్లు తెలిసింది. టీవీకేకు ఏఎంఎంకే మద్దతు ఇచ్చినట్లు వస్తున్న వార్తలను ఆ పార్టీ అధినేత దినకరన్ తోసిపుచ్చారు. తమ ఎమ్మెల్యే మద్దతిస్తున్నారని పేర్కొంటూ గవర్నర్‌కు టీవీకే నేతలు జిరాక్స్ కాపీ ఇచ్చినట్లు తెలుస్తోంద న్నారు. అయితే, అసలైన లేఖ ఎక్కడుందో బయటపెట్టాలని డిమాండ్ చేశారు. అది లభిస్తేనే వాస్తవాలు బయటపడతాయన్నారు. లేఖపై తాను సంతకం చేస్తున్నట్లు టీవీకే విడుదల చేసిన వీడియోపై ఏఎంఎంకే ఎమ్మెల్యే కామరాజ్ స్పందిస్తూ.. అది కృత్రిమ మేధ ఆధారిత వీడియో అని ఆరోపించారు. ఇప్పటికే ఈ వ్యవహారంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశామన్నారు.

# కాంగ్రెస్ తో నెరవేరిన సొంతింటి కల స్వప్నం

-పూరిగుడిసె నుండి ఇందిరమ్మ ఇంటిలోకి నిరుపేద కూలి రైతు కుటుంబం

-10 నెలల క్రితం మాట ఇచ్చాడు.. ఇప్పుడు నెరవేర్చిన హుజురాబాద్ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు

-కాంగ్రెస్ ప్రభుత్వం, పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారుడు

**హుజురాబాద్, మే 09, నేషనలిస్ట్ వాయిస్ :**



పది నెలల క్రితం ఓ నిరుపేద కుటుంబానికి చెందిన కూలిరైతు అయ్యా సారు నేను పూరి గుడిసెలో నివాసం ఉంటున్న వానొస్తే తడుస్తున్న ఎండకు ఎండుతున్న అని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు దృష్టికి విన్నవించగా... స్పందించిన ప్రణవ్.. వివరాల్లోకి వెళితే కమలాపూర్ మండలం శనిగరం గ్రామ నాయకులతో ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేయమని ఆదేశించగా.. ఆ రోజు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇల్లు తను కట్టుకోవాలనుకున్న స్వప్నం శనివారం రోజున హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ఇంట్లోకి వచ్చి తన కలను నెరవేర్చుకున్నాడు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. ప్రణవ్ రాకతో ఆ కుటుంబంలో ఒక్కసారిగా సంతోషం వెల్లివిరిసింది. అనంతరం లబ్ధిదారుడు మాట్లాడుతూ, తనకు ఇంటిని మంజూరు చేపించిన కాంగ్రెస్ ప్రభుత్వం, హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ కు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రణవ్ మాట్లాడుతూ, ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని, కమలాపూర్ మండలానికి రెండవ విడతలో మరిన్ని ఇళ్లను కేటాయించి అర్హులైన లబ్ధిదారులను ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ మండల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వడ్డెర కాలనీలో పోలీసుల కార్డన్ అండ్ సెర్చ్

### -20 లీటర్ల గుడుంబా స్వాధీనం

**కాల్వశ్రీరాంపూర్, మే 09, నేషనలిస్ట్ వాయిస్ :**

శాంతి భద్రతల పరిరక్షణతో పాటు అక్రమ కార్యకలాపాల నియంత్రణ లక్ష్యంగా కాల్వశ్రీరాంపూర్ పోలీసులు శనివారం ఉదయం ప్రత్యేక కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 7 గంటలకు కాల్వశ్రీరాంపూర్ గ్రామంలోని వడ్డెర కాలనీలో నిర్వహించిన ఈ తనిఖీలలో సుల్తానాబాద్ సీఐ ఎ. రంజిత్ రావు, కాల్వశ్రీరాంపూర్ ఎస్ఐ ఎస్. వెంకటేష్, పోత్కాపల్లి ఎస్ఐ డి. రమేష్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీలో ఇంటింటి తనిఖీలు చేపట్టడంతో పాటు అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై ప్రత్యేక నిఘా ఉంచారు. మొత్తం 60 వాహనాల పత్రాలను పరిశీలించి, సరైన పత్రాలు లేని వాహనదారులకు హెచ్చరికలు జారీ చేశారు. అలాగే అక్రమంగా నిల్వ ఉంచిన 20 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. అక్రమ మద్యం తయారీ, విక్రయాలు మరియు ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. గ్రామాలలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఇలాంటి కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.
స్వాధీనం చేసుకున్న గుడుంబాపై కేసు నమోదు చేసి, సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు పోలీసులు వెల్లడించారు.




# ఆర్ ఎఫ్ సి ల్ కాంట్రాక్టు కార్మికులకు పని భద్రత కల్పించి స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కలిపించాలి

## కార్మికులకు నిరసనలకు మద్దతు తెలిపిన ఏఐటీయూసీ

**ద్వారక నగర్ మే 09నేషనలిస్ట్ వాయిస్**

అల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏఐటీయూసీ రామగుండం నగర సమితి ఆధ్వర్యంలో శనివారం రామగుండంశ్ ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటేడ్ ఆర్ ఎఫ్ సి ఎల్ ప్రధాన గేటు ముందు గత రెండు రోజులుగా కాంట్రాక్ట్ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని నిరసన కార్యక్రమాలు చేస్తున్నా కార్మికులకు శనివారం ఎఏఐటీయూసీ ఆధ్వర్యంలో కలిసి మద్దతు ప్రకటించి సంఘీభావం తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రామగుండం నగర సమితి అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ కరీం, శనిగరపు చంద్ర శేఖర్ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్ర ఉపాధ్యక్షులు సిపిఐ కమాన్ పూర్ మండల కార్యదర్శి కందుకూరి రాజారత్నం లు మాట్లాడుతూ కార్మికులకు పని భద్రత కల్పించాలి వలస కార్మికులను తొలగించి స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. స్థానికంగా ఫ్యాక్టరీ ప్రారంభానికి అనేక ఆందోళనలు చేసి ప్రారంభించు కుంటే నాన్ లోకల్ అధికారులు కాంట్రాక్టర్లు వలస కార్మికులతో ఫ్యాక్టరీని నడిపిస్తామంటే ఖబర్దార్ యజమానుల్లారా చూస్తూ ఊరుకోమని వారు హెచ్చరించారు. వెంటనే వలస కార్మికుల ను తొలగించాలి, స్థానిక యువతకి ఉద్యోగ అవకాశం కల్పించాలని వారు డిమాండ్ చేశారు.తొలగించిన 7 మంది కార్మికుల ను వెంటనే ఉద్యోగ అవకాశం కలిపించాలి. కార్మికులకు ఆసుపత్రి సదుపాయం, "ఇఎస్ఐ-ఇపిఎఫ్", బోనస్, హైట్ అలావెన్స్,డస్ట్ అలావెన్స్ సెఫ్టి పరికరాలు,మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలి,పిల్లలు చదువు కోవడానికి ఉచిత విద్య సదుపాయం కలిపించాలి,పని ప్రదేశానికి కార్మికులను తీసుకొని పోవడానికి కన్వినేన్స్ వేకిల్



ఏర్పాటు చేయాలి. పని ప్రదేశం కార్మికులకు రక్షణ సదు పాయాలు, మంచినీటి సదుపాయం కలిపించాలని వారు డిమాండ్ చేసారు. ఆర్ ఎఫ్ సి ల్ లో కాంట్రాక్టు కార్మికులు చేస్తున్నా ఆందోళనకు ఏఐటీయూసీ ఎప్పుడు మద్దూతూ ఉంటుందని కార్మికులకు ఎర్ర జెండా అండగా ఉంటుందని సమస్యలు పరిష్కరించాలశీటే ఆడుకుంటే రావు పోరాడి సాదించు కోవాలని అబ్దుల్ కరీం, శనిగరపు చంద్ర శేఖర్, కందుకూరి రాజారత్నం, లు కార్మికులకు పిలుపు నీశీచారు. ఈ కార్యక్రమం లో ఎఐటియుసి నగర సమితి నాయకులు కలికోట సతీష్ కుమార్, మామిడిపల్లి శ్రీనివాస్ షేక్ మసూద్, గౌరీ శ్రీ, బొగే వందన, పిట్టల అమూల్య, సకటం రమ్యశ్రీ లు కార్మికులకు పిలుపునిచ్చారు.

## అక్రమంగా ఎద్దులు, ఆవులను తరలిస్తున్న కంటైనర్,వ్యాన్ పట్టివేత

### నలుగురిపై కేసు నమోదు

**గోదావరిఖని మే 09 నేషనలిస్ట్ వాయిస్**


రామగుండం సిపి కార్యాలయం నుండి వెలువడిన వివరణ ప్రకారం శనివారంతెల్లవారుజామున సుల్తానాబాద్ సీఐ రంజిత్ రావు ఆధ్వర్యంలో ఎస్ఐలు చంద్రకుమార్,అశోక్ రెడ్డిలు తమ సిబ్బందితో కలిసి దుబ్బపల్లి చెక్‌పోస్ట్ వద్ద వాహనతనిఖీలు నిర్వహిస్తుండగా,ఒక కంటైనర్‌లో 33 ఎద్దులను అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించి పట్టుకున్నారు. ప్రాథమిక విచారణలో ఆ ఎద్దులను కాగజ్‌నగర్ నుంచి హైదరాబాద్‌కు తరలిస్తున్నట్లు తేలింది. ఈ ఘటనకు సంబంధించి 33 ఎద్దులు,కంటైనర్‌ను స్వాధీనం చేసుకుని ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలానికి చెందిన అబ్దుల్ ఖాన్, హైదరాబాద్‌కు చెందిన సయ్యద్ అలీపై కేసు నమోదు చేశారు. అదేవిధంగా ఉదయం 10:30 గంటల సమయంలో ఛత్తీస్‌గఢ్ నుంచి కర్ణాటకకు ఐచర్ వ్యాన్‌లో అక్రమంగా తరలిస్తున్న 9 ఆవులను కూడా స్వాధీనం చేసుకుని, కర్ణాటకకు చెందిన సయ్యద్ షాబాద్, సయ్యద్ మొయినుద్దీన్‌లపై కేసులు నమోదు చేశారు.స్వాధీనం చేసుకున్న ఆవులు, ఎద్దులను సమీప గోశాలలకు తరలించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, ఎవరైనా పశువులను అక్రమంగా లేదా పరిమితికి మించి తరలిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# వెంకటాపూర్ చెరువు భూమి అక్రమ కబ్జా

## ప్రభుత్వ భూమిని రక్షించాలని గ్రామస్తుల డిమాండ్





**తూప్రాన్, మే 9. నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**

తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని 10వ వార్డు వెంకటాపూర్ పిటి గ్రామంలో ప్రభుత్వ చెరువు కబ్జాలకు గురవుతోందని స్థానిక గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే వెంకటాపూర్ గ్రామ పరిధిలో ఉన్న సర్వే నంబర్లు 75 మరియు 144కు చెందిన ప్రభుత్వ చెరువు భూమిని కొంతమంది అనధికారికంగా ఆక్రమించి ప్లాట్ల రూపంలో క్రయ, విక్రయాలు కొనుగోలు, అమ్మకాలు జరుపుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వానికి చెందిన చెరువు భూమిపై అక్రమ నిర్మాణాలు, భూ లావాదేవీలు జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. చెరువు ఆక్రమణల వల్ల భవిష్యత్తులో వర్షపు నీటి నిల్వలు తగ్గిపోవడంతో పాటు పరిసర ప్రాంతాల్లో పర్యావరణ సమస్యలు తలెత్తే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్ అధికారులు సంయుక్తంగా స్థలాన్ని పరిశీలించి పూర్తి స్థాయిలో సర్వే నిర్వహించాలని, ప్రభుత్వ భూమిని ఆక్రమణదారుల నుంచి కాపాడాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే అక్రమ కొనుగోలు, అమ్మకాలపై విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## మోడీ బహిరంగ సభను విజయవంతం చేయండి

### బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు

**జమ్మికుంట, మే 09, నేషనలిస్ట్ వాయిస్ :**



రేపు హైదరాబాద్ లో సాయంత్రం జరిగే మోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సంపత్ రావు మాట్లాడుతూ, కోట్లాది రూపాయలతో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పరుస్తున్న నరేంద్ర మోడీ నాయకత్వాన్ని ప్రతి ఒక్కరు బలపరచాల్సిన అవసరం ఉందని అన్నారు. నరేంద్ర మోడీ రాక భారతీయ జనతా పార్టీ శ్రేనులకు కొత్త ఉత్సాహం ఇస్తుందని. ఈ బహిరంగ సభ తో తెలంగాణ రాజకీయాల్లో పెను మార్పులు జరుగుతాయని జోష్యం చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలో పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని పూర్తిగా అప్పుల పాలు చేసిందని, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని, ఈ రెండు పార్టీల పైన తెలంగాణ ప్రజలకు పూర్తిగా విశ్వాసం పోయిందని తెలిపారు. తెలంగాణ ప్రజలు నరేంద్ర మోడీ పరిపాలన పట్ల విశ్వాసం వ్యక్తం చేస్తూ రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపికి అండగా నిలబడతారని సంపత్ రావు ఆశాభావం వ్యక్తం చేశారు. బీజేపీ శ్రేణులు, మోడీ అభిమానులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని అన్నారు.

# చెరువుల మరమ్మత్తులను వేగవంతం చేయాలి

## మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్

**(కుల్కచర్ల : నేషనలిస్ట్ వాయిస్ : మే 9)**

తెలంగాణ ప్రజా ప్రభుత్వం పరిగి నియోజకవర్గంలోని చెరువుల తూముల లీకేజీలను శిథిలావస్థలో ఉన్న తూములను గుర్తించి వాటిని మరమ్మతు చేయడంపై పరిగి శాసనసభ్యులు డాక్టర్ రాంమోహన్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపించడం జరిగిందని కుల్కచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్ అన్నారు. కుల్కచర్ల మండల పరిధిలో గల ముజాహిద్పూర్ గ్రామంలో ని అక్కమ్మ చెరువు, నడిమిచెరువు, దామర్ల కుంట, బసిరెడ్డి కుంటలకు సంబంధించిన తూములు, కట్టల మరమ్మతుల కోసం నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని చెరువుల, కుంటల, తూముల మరమ్మతు పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ కేశవులు, అనంతయ్య ఇరిగేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రతి చెరువును గుంటలను సంరక్షించుకోవాలి -

### ఇరిగేషన్ ఏఈ వాసుదేవ్

**చిన్న శంకరంపేట్ ఫిబ్రవరి 9,నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి**

చెరువులను సంరక్షించుకోవాలని, వర్షాలు కురిసే వరకు చెరువులు కుంటల్లో పూడికతీతలు చేపట్టాలని ఇరిగేషన్ ఏఈ వాసుదేవ్, అన్నారు. శనివారం చిన్న శంకరం పేట మండల పరిధి అంబాజీపేట పెద్ద చెరువు కట్టపై రైతులకు సాగునీటి పై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన వ్యవసాయ అధికారి లక్ష్మి ప్రవీణ్, మాట్లాడుతూ, కూడుక పోయిన చెరువుల్లో మట్టి పూడిక తీతలు చేపట్టాలన్నారు. కూడుకు పోయిన కాలువలు తవ్వాలన్నారు. చెక్ డ్యాములు మర్మతులు చేపట్టాలన్నారు. ఇరిగేషన్ ఏఈ వాసుదేవ్ మాట్లాడుతూ,సాగునీటి వినియోగంపై రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ మహేందర్ గౌడ్, ఆర్ఐ రాజు,వ్యవసాయ అధికారి లక్ష్మీ ప్రవీణ్ చిన్న శంకరంపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాన సత్యనారాయణ సర్పంచుల ఫోరం అధ్యక్షులు హలవత్ మోహన్ నాయక్ అంబాజీపేట సర్పంచ్ సుంకరి సబిత రవి గౌడ్,సర్పంచ్ లు కంజర్ల చంద్రశేఖర్, కృష్ణ గౌడ్ ,నరేష్ , భూమయ్య, వివిధ గ్రామాల సర్పంచులు మండల రెవెన్యూ అధికారులు గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ ప్రసాద్ రైతులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా కల్వచర్ల ఎం.పి.డబ్ల్యూ సిబ్బంది కుమార్తె వివాహం వధూవరులను ఆశీర్వదించిన సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో,మే 09,నేషనలిస్ట్ వాయిస్**




మంచిర్యాల జిల్లా,చెన్నూరు మండలం ఎర్రగుంటపల్లి గ్రామం ఆదివారం ఒక శుభకార్యానికి వేదికైంది. కల్వచర్ల గ్రామ పంచాయతీలో మల్టీ పర్పస్ వర్కర్ (ఎం.పి.డబ్ల్యూ)గా విధులు నిర్వహిస్తున్న మంద సమ్మక్క రాజారం దంపతుల కుమార్తె వివాహ వేడుకలు ఎర్రగుంటపల్లిలో అత్యంత వైభవంగా జరిగాయి.

**ముఖ్య అతిథిగా సర్పంచ్ హాజరు**

ఈ వివాహ వేడుకకు కల్వచర్ల గ్రామ సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పెళ్లి పీటలపై ఉన్న నూతన వధూవరులను దీవించి,వారికి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ. సమ్మక్క కుటుంబంతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ, నూతన దంపతులు నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కల్వచర్ల గ్రామ పంచాయతీ కారోబార్ దొట్టిపాటి కనకయ్య పాల్గొని వధూవరులకు తన ఆశీస్సులు అందజేశారు. తోటి సిబ్బంది,పంచాయతీ సిబ్బంది కూడా పెద్ద సంఖ్యలో హాజరై సందడి చేశారు.

# పీఎస్ కో-పరేటివ్ స్టోర్స్ మాజీ అధ్యక్షుడు దుగ్గినేని సత్యనారాయణ మృతి

**భద్రాద్రి కొత్తగూడెం,మే9(నేషనలిస్ట్ వాయిస్):**



పాల్వంచ కేటీపీఎస్ "ఏ" స్టేషన్ లో 1969 నుంచి 2004 వరకు వివిధ హోదాల్లో పనిచేస్తూ ఏడీఈ హోదాలో పదవీ విరమణ చేసిన దుగ్గినేని సత్యనారాయణ(80) శనివారం హైదరాబాద్ లో మృతి చెందారు. ఆయన గత కాలం నుంచి అనారోగ్యంతో బాధపడుతున్నారు. సత్యనారాయణ 1990 నుంచి 2002 వరకు కేటీపీఎస్ కో-ఆపరేటివ్ స్టోర్స్ అధ్యక్షుడిగా పని చేశారు. దీంతో ఆయన్ను స్టోర్స్ ప్రెసిడెంట్ సత్యనారాయణగా పిలుస్తారు. ఆయనకి ఓ కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుమారుడు దుగ్గినేని గణేష్ ప్రస్తుతం గ్రామీణ నీటి సరఫరా విభాగం (మిషన్ భగీరథ) హైదరాబాద్ ప్రధాన కార్యాలయంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ గా పని చేస్తున్నారు. సత్యనారాయణ అంత్యక్రియలు ఆదివారం హైదరాబాద్ లోని నిజాంపేట హిందూ స్మశాన వాటికలో నిర్వహించనున్నట్లు గణేష్ తెలిపారు. దుగ్గినేని సత్యనారాయణ మృతికి పలువురు కేటీపీఎస్ ఉద్యోగ, కార్మిక సంఘాల నాయకులు సంతాపం తెలియజేశారు.

# తమిళనాడులో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయకుండా గవర్నర్ అడ్డుకోవడం సహించరానిది

## ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్

**భద్రాద్రి కొత్తగూడెం,మే9(నేషనలిస్ట్ వాయిస్):**

తమిళ దళపతి టీవీకే పార్టీ అధినేత విజయ్ ను ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయకుండా గవర్నర్ అడ్డుకోవడం అప్రజా స్వామీకం రాజ్యాంగ విరుద్ధమని కేంద్ర ప్రభుత్వానికి రబ్బర్ స్టాంపుగా పనిచేసే గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలని భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో విమర్శించారు. రెండు కరుడుగట్టిన సుదీర్ఘ పరిపాలన కలిగిన సీనియర్ పార్టీలతో విసిగిపోయి వాటిని మట్టి కరిపించి అభ్యుదయ వాది సేవా తత్పరుడు టివికే అధినేత విజయ్ స్థాపించిన టీవీకే పార్టీకి పట్టంగట్టి అత్యధిక సీట్లను అత్యధిక మెజారిటీని ఇచ్చిన ప్రజా తీర్పును కాదని విజయ్ ను ప్రభుత్వం ఏర్పాటు చేయ కుండా గవర్నర్ అడ్డుకోవడం, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ఆదేశాల మేరకు తొత్తుగా వ్యవహరిస్తూ రబ్బర్ స్టాంపుగా వ్యవహరిస్తున్న గవర్నర్ తీరు అప్రజా స్వామీకం రాజ్యాంగ విరుద్ధమని మండిపడ్డారు. ఇటువంటి అప్రజా స్వామిక గవర్నర్ వ్యవస్థను రద్దుచేసి రాష్ట్రపతి చొరవ తీసుకొని విజయ్ ను నూతన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే దిశగా ఆహ్వానించాలని ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా విజయ్ పట్ల గవర్నర్ వ్యవహ రిస్తున్న తీరు ఆచార్య డాక్టర్ మద్దెలతో పాటు సంఘ రాష్ట్ర గౌరవాధ్యక్షులు సబ్బారపు మధుసూదన్ చిన్ని, సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అపరబాలు అల్లి శంకర్, ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు డి.సుధాకర్, సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు టిఎంఆర్పిఎస్ రాష్ట్ర నాయకులు గుండా రమేష్, సంఘ రాష్ట్ర కార్యదర్శులు



బొమ్మెర అశోక్, పృధ్వీరాజ్, రాజేశ్వం రావు, సందీప్ తదితరులు సరైంది

# లాడ్జిలను నడిపించే యాజమాన్యాలు నిబంధనలు పాటించాలి

## జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచన






**భద్రాద్రి కొత్తగూడెం,మే9(నేషనలిస్ట్ వాయిస్):**

జిల్లాలో లాడ్జిలను నడిపించే యాజమాన్యాలు నిబంధనలను కచ్చితంగా పాటించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. కొత్తగూడెం ఐఎంఏ ఫంక్షన్ హాలులో శనివారం ఎస్పీ జిల్లాలోని లాడ్జిల యజమానులకు అవగాహనా సదస్సును ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు. జిల్లాలో లాడ్జిలను నడిపించే యజమానులు నేరచేదనలో నేరాలను నియంత్రించడంలో పోలీసు వారికి సహకరించాలని సూచించారు. లాడ్జిలలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా ఖచ్చితమైన నియమ నిబంధనలను పాటిస్తూ సామాజిక బాధ్యతను కలిగి ఉండి పోలీసు వారికి సహకరించాలని కోరారు. ప్రతి అతిధి నుండి ఖచ్చితంగా ప్రభుత్వం జారీ చేసిన ఏదో ఒక గుర్తింపు కార్డు(ఆధార్, ఓటర్ ఐడి, పాస్పోర్ట్ లేదా డ్రైవింగ్ లైసెన్స్) తీసుకోవాలన్నారు. లాడ్జీలో చేరే వారి పేరు పూర్తి చిరునామా ఫోన్ నంబర్ వచ్చిన సమయం వెళ్ళే సమయాన్ని రిజిస్టర్లో స్పష్టంగా నమోదు చేయాలని పేర్కొన్నారు. గదుల్లో ఉన్న వారిని కలపడానికి వచ్చే విజిటర్లను నేరుగా లోపలికి పంపకూడదు. రిసెప్షన్ వద్ద వారి వివరములు ఫోన్ నంబర్ నమోదు చేసుకున్న తర్వాత వంపాలి. విదేశీయులు ఎవరైనా లాడ్జిలో స్టే చేస్తే వారి వివరములు 24 గంటల లోపు ఆన్లైన్ ద్వారా రూపంలో పోలీసులకు సమర్పించాలి. ప్రతిరోజు ఉదయం 6.00 గంటలకు రిజిస్టర్లోని సమాచారము గుర్తింపు కార్డుల జిరాక్స్ కాపీలను సంబందిత పోలీస్ స్టేషన్లో సమర్పించాలి. అనుమానాస్పదంగా అనిపించే లగేజిని తనిఖీ చేయాలి. అధిక మొత్తంలో బ్యాగులు లేదా అనుమానిత వస్తువులు ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# పరంజ్యోతి సేవలు మరువలేనివి

## మాజీ శాసనమండలి సభ్యులు జూపూడి ప్రభాకర్

**భద్రాద్రి కొత్తగూడెం, మే9(నేషనలిస్ట్ వాయిస్):**

బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనలో దళితుల ఐక్యత అభివృద్ధి సంక్షేమం కోసం రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం తపించి పోరాటం చేసిన కొత్తగూడెం మాజీ జడ్పిటిసి మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి దివంగత గిడ్ల పరంజ్యోతి రావు సేవలు మరువలేమని మాజీ శాసనమండలి సభ్యులు జూపూడి ప్రభాకర్ రావు అన్నారు. శనివారం గిడ్ల పరంజ్యోతి రావు సంతాప సభ కొత్తగూడెంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాలనీలో జరిగింది. ముందుగా పరంజ్యోతి రావు చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సంతాప సభలో జూపూడి ప్రభాకర్ రావు పాల్గొని మాట్లాడారు. పరంజ్యోతిరావు తనతో కలిసి మెలిసి ఉండేవాడని పేర్కొన్నారు. పరంజ్యోతి రావు ఆశయ సాధనలో మాలలందరూ ఐక్యమై హక్కుల పరిరక్షణ కోసం కొనసాగాలని కోరారు. ఈ సంతాప సభలో మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు తల్లమల్ల హసేన్, మాల మహానాడు ఆంధ్రప్రదేశ్ శాఖ అధ్యక్షులు జగడం సత్యనారాయణ, మాల మహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ముండ్లగిరి కాంతయ్య, జాతీయ ఉపాధ్యక్షులు మన్నే బాబురావు, జాతీయ ప్రధాన కార్యదర్శి మేకతోటి కాంతయ్య, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోనేరు సత్యనారాయణ, జేబీ శౌరి, మాల మహానాడు జాతీయ కార్యదర్శి కూరపాటి రవీందర్, మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు అధ్యక్షులు దాసరి శేఖర్, మహిళా అధ్యక్షురాలు మేదిని లక్ష్మి, మాల ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు మద్దెల శివకుమార్, మెరుగు అనసూయ, సునీత రాణి, అంకేశ్వరం రామచందర్ తదితరులు పాల్గొన్నారు.





# రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

**( కుల్కచర్ల : నేషనలిస్ట్ వాయిస్ : మే 9)**

రైతులు పండించిన పంటను కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించుకోవాలని తద్వారా మద్దతు ద్వారా పొందాలని కుల్కచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ కనకం మొగులయ్య అన్నారు. కుల్కచర్ల మండల పరిధిలోని తిరుమలాపూర్ గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం స్థానిక సర్పంచ్ వార్ల మాధవి, ఉప సర్పంచ్ గౌరని శివకుమార్ మరియు స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మొగులయ్య మాట్లాడుతూ రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ఇస్తుందన్నారు. రైతులకు మద్దతు కోసం వరి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ధాన్యం అమ్మిన వారం రోజుల్లోనే డబ్బులను రైతుల బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చెర్ల నరసింహులు, పి ఎస్ సి ఎస్ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.



# కామారంలో ఉచిత పశు వైద్య శిబిరం

**చిన్న శంకరంపేట్ ఫిబ్రవరి 8,( నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి)**

తీవ్ర ఎండ వేడికి పశువులకు కలిగే ఇబ్బందులను గుర్తించి రైతులు తగు జాగ్రత్తలు పాటించాలని మండల పశు వైద్యాధికారి గీతా మాలిక అన్నారు. శుక్రవారం నాడు 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని కామారం గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం, అవగాహన సదస్సును సర్పంచ్ గడ్డం సుజాత, మండల పశువైద్యాధికారి గీతా మాలిక నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పశువుల కృత్తిమ గర్భధారణ వలన పుట్టిన మేలు జాతి దూడలను ప్రదర్శించారు, వేసవి కాలంలో పశువులు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. పశువులకు చెడి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐ ఎస్ ఏ విజయ్, వి ఏ రాజు, గోపాలమిత్ర సిబ్బంది పాల్గొన్నారు.





# రేడియల్ రింగ్ రోడ్‌కు రైతుల వ్యతిరేక స్వరం

## సాగుభూములుకోల్పోతామంటూ ఎమ్మార్వోకు పాలేపల్లి రైతుల వినతి

**దోమ నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి మే 9**

దోమ మండలంలోని పాలేపల్లి గ్రామంలో ప్రతిపాదిత రేడియల్ రింగ్ రోడ్ విస్తరణపై రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఎమ్మార్వో గోవిందమ్మ ఆధ్వర్యంలో గ్రామ రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశంలో రైతులు తమ అభ్యంతరాలను వెల్లడిస్తూ ఎమ్మార్వోకు వినతిపత్రం సమర్పించారు. శంషాబాద్ ఔటర్ రింగ్ రోడ్ (ఓ ఆర్ ఆర్) నుంచి షాబాద్ మీదుగా లగచర్ల రీజినల్ రింగ్ రోడ్ (ఆర్ ఆర్ ఆర్)వరకు నిర్మించనున్న రేడియల్ రోడ్ కారణంగా వందల ఎకరాల సాగుభూములు కోల్పోయే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా పాలేపల్లి గ్రామ పరిధిలోని పంట భూములు, బోర్లు, చెట్లు, వ్యవసాయ ఆధారిత జీవనోపాధులు తీవ్రంగా ప్రభావితమవుతాయని తెలిపారు. తరతరాలుగా సాగు చేస్తున్న భూములను రహదారి పేరిట స్వాధీనం చేసుకోవడం అన్యాయమని రైతులు పేర్కొన్నారు. రైతుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించాలని అధికారులను కోరారు. సరైన నష్టపరిహారం, పునరావాసం కల్పించకుండా భూసేకరణ చేపట్టవద్దని స్పష్టం చేశారు. రైతుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని ఎమ్మార్వో గోవిందమ్మ హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో గ్రామ రైతులు, ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.




# ఈ చిన్నారి మట్టిలో మాణిక్యం ఆటలలో ఆణిముత్యం

## రాష్ట్రస్థాయి క్రీడా పాఠశాలకు విద్యార్థిని ఎంపిక

**( కుల్కచర్ల : నేషనలిస్ట్ వాయిస్ : మే 9)**




కుల్కచర్ల మండల పరిధిలోని చెల్లాపూర్ ప్రాథమిక పాఠశాలలో మూడవ తరగతి ఎవిద్యనభ్యసిస్తున్న విద్యార్థిని పుట్టా పహాడ్ అక్షర మండల స్థాయిలో నిర్వహించిన క్రీడా పోటీలలో పాల్గొని తన ప్రతిభను కనబరిచి జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపికై అందులోను తన క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి రాష్ట్రస్థాయి క్రీడా పాఠశాలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుప్పలు ఆనంద్ కుమార్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కోస్గి సంతోష పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, దస్తయ్యలు ఎంపికైన విద్యార్థిని అక్షరను అభినందించారు. ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల జీవితంలో చదువు ఎంత ప్రాముఖ్యతను సంతరించుకుంటుందో క్రీడలు కూడా అంతే ప్రాముఖ్యతను సంతరించుకుంటాయని తెలిపారు. మే 1 శుక్రవారం హకీంపేటలో జరిగిన రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో పాల్గొన్న అక్షర తన అత్యుత్తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి రాష్ట్రస్థాయి క్రీడా పాఠశాలకు ఎంపిక కావడం పట్ల ఎంతో సంతోషంగా ఉందని, అదేవిధంగా తన జీవితంలో ఉన్నత స్థాయిలో స్థిరపడాలని భగవంతుని కోరుకుంటున్నానని తెలిపారు.

# మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు కొరకై వినతి

**(కుల్కచర్ల : నేషనలిస్ట్ వాయిస్ : మే 9)**

కుల్కచర్ల మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయం నందు మినరల్ వాటర్ ప్లాంట్ (ఖనిజలాల శుద్ధికార్మాగారం ) ఏర్పాటు కొరకై సర్పంచ్ వార్వాల అంజిలయ్య, ఉప సర్పంచ్ విజయ్ కుమార్, వార్డ్ మెంబర్ మోత్కూరు వెంకటేష్ మరియు వార్డు సభ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం పంచాయితీ కార్యదర్శి భాస్కర్ గౌడ్ కు వినతి పత్రాన్ని అందజేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు అతి తక్కువ ధరకే స్వచ్ఛమైన త్రాగునీరు అందించి, వారి దాహార్తిని తీర్చడానికి మినిరల్ వాటర్ ప్లాంట్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. అంతేకాకుండా గ్రామపంచాయతీకి ఎంతో కొంత ఆదాయాన్ని సమకూర్చుకోవచ్చునని, వచ్చిన ఆదాయాన్ని గ్రామపంచాయతీ అభివృద్ధి పనుల కొరకు ఉపయోగించుకోవచ్చునని తెలిపారు. దీనికిగాను కార్యదర్శి భాస్కర్ గౌడ్ సానుకూలంగా స్పందించి మినిరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు విషయంపై మరొకసారి అందరితో చర్చించి త్వరలో నిర్ణయం తీసుకుందామని హామీనిచ్చారు.



# గులాబీ తీర్థం పుచ్చుకున్న మండల కాంగ్రెస్ నేతలు ...

**ఏర్గట్ల, మే 9 నేషనలిస్ట్ వాయిస్**

ఏర్గట్ల : బాల్కొండ నియోజకవర్గ పరిధిలోని ఏర్గట్ల మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు శనివారం గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో మండల నాయకులు సున్నపు అంజయ్య, జిట్టబోయిన రాజు, నాయుడు పోశెట్టి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ?అనంతరం పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ.. అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు పరచడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజా పూర్ణానందం, ఏర్గట్ల సర్పంచ్ కొలిప్యాక ఉపేందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ గుళ్ళే రాజేశ్వర్, మాజీ ఎంపీటీసీ మధు, గ్రామ పార్టీ అధ్యక్షుడు దేవుని నర్సయ్య, సొసైటీ చైర్మన్ బర్మా నర్సయ్య, ప్రభాకర్, కుశ లింబాద్రి తదితరులు పాల్గొన్నారు.




## హనుమాన్ మందిరం 7వ వార్షికోత్సవం

**సదాశివపేట టౌన్ రిపోర్టర్ నేషనలిస్ట్ వాయిస్ దినపత్రిక మే 9)**

సదాశివపేట మండలంలోని ఆరూరు గ్రామంలో హనుమాన్ మందిరం 7వ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఉదయాన్నే ఆంజనేయ స్వామికి అభిషేకం నిర్వహించి, చంద్రం దిద్ది స్వామి వారిని అలంకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆరూర్ సర్పంచ్ నాయి కోటి లావణ్య మధు దంపతులు ఆలయంలో యజ్ఞం నిర్వహించారు. గ్రామంలోని ప్రజలందరూ, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు స్వామి వారిని దర్శించుకుని ఆశీర్వాదం పొందారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పాల్గొన్న భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించడం జరిగింది.



## వడ్డెర కాలనీలో పోలీసుల కార్డన్ అండ్ సెర్చ్ -20 లీటర్ల గుడుంబా స్వాధీనం

**కాల్వశ్రీరాంపూర్, మే 09, నేషనలిస్ట్ వాయిస్ :**

శాంతి భద్రతల పరిరక్షణతో పాటు అక్రమ కార్యకలాపాల నియంత్రణ లక్ష్యంగా కాల్వశ్రీరాంపూర్ పోలీసులు శనివారం ఉదయం ప్రత్యేక కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 7 గంటలకు కాల్వశ్రీరాంపూర్ గ్రామంలోని వడ్డెర కాలనీలో నిర్వహించిన ఈ తనిఖీలలో సుల్తానాబాద్ సీఐ ఎ. రంజిత్ రావు, కాల్వశ్రీరాంపూర్ ఎస్ఐ ఎస్. వెంకటేష్, పోత్కాపల్లి ఎస్ఐ డి. రమేష్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీలో ఇంటింటి తనిఖీలు చేపట్టడంతో పాటు అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై ప్రత్యేక నిఘా ఉంచారు. మొత్తం 60 వాహనాల పత్రాలను పరిశీలించి, సరైన పత్రాలు లేని వాహనదారులకు హెచ్చరికలు జారీ చేశారు. అలాగే అక్రమంగా నిల్వ ఉంచిన 20 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు.దఅక్రమ మద్యం తయారీ, విక్రయాలు మరియు ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. గ్రామాలలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఇలాంటి కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. స్వాధీనం చేసుకున్న గుడుంబాపై కేసు నమోదు చేసి, సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు పోలీసులు వెల్లడించారు.




## ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహ ప్రవేశాలకు హాజరైన వొడితల ప్రణవ్

**జమ్మికుంట, మే 09, నేషనలిస్ట్ వాయిస్ :**

జమ్మికుంట పట్టణ, మండల పరిధిలో పలు ఇందిరమ్మ నూతన గృహ ప్రవేశాలకు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడతల ప్రణవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మంగళ హారతీతో ఘన స్వాగతం పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నియోజకవర్గానికి 3500 ఇళ్లను మంజూరు చేశామని, అందరూ సంతోషంగా ఇళ్లు కట్టుకొని గృహ ప్రవేశాలకు వెళ్తున్నారని. ఇళ్ళకు వెళ్ళే సమయంలో లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం వెలకట్టలేనిదని, అలాగే రెండవ విడతలో మరికొన్ని ఇళ్లను ఈ నెలాఖరులోగా మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ధాన్యం తరలింపులో అధికారుల నిర్లక్ష్యం

## తరుగు పేరుతో రైతుల శ్రమ దోపిడీ

## రైతు సంఘాల జేఏసీ నేత పోలాడి రామారావు

**జమ్మికుంట, మే 09, నేషనలిస్ట్ వాయిస్**

దాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వ తీవ్ర నిర్లక్ష్యం తో రైతులు తీవ్ర ఇక్కట్లకు గురై వడ దెబ్బకు మృత్యువాత పడుతున్నారని రైతు ప్రజా సంఘాల జేఏసీ జాతీయ అధ్యక్షులు పోలాడి రామారావు ఆందోళన వ్యక్తం చేశారు.శనివారం కరీంనగర్ లో ప్రజా సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు పెండ్యాల రాంరెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి సంది తిరుపతి రెడ్డి , సలహాదారు పెండ్యాల కేశవ రెడ్డి, ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు, నాయకులతో కలిసి ఈనెల 30న కరీంనగర్ లో లక్షలాది మంది తో ప్రజా సంఘాల తో నిర్వహించే రైతు మహాగర్జన సభ ఏర్పాట్లపై నిర్వహించిన సన్నాహక ఏర్పాట్ల సమావేశంలో పోలాడి రామారావు మాట్లాడుతూ, కొనుగోళ్లు ప్రారంభమై 3 వారాలు గడుస్తున్నా నేటికీ సక్రమంగా కొనుగోళ్లు జరగడం లేదని రామారావు మండిపడ్డారు. కొనుగోలు చేసిన దాన్యం సైతం మిల్లులకు తరలించలేని అచేతన స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహారిస్తోందని మండి పడ్డారు. క్వింటాల్ కు 6 నుంచి 7 కిలోల తరుగు పేరుతో రైతుల శ్రమను దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.మద్దతు ధరతో పాటు 500 రూ. బోనస్ ఎగొట్టేందుకే కొనుగోళ్లలో పాలకులు నిర్లక్ష్యం గా వ్యవహరిస్తూ కమీషన్లకు కక్కుర్తి పడి ప్రైవేట్ వ్యక్తులకు మేలు చేస్తున్నారన్నారు. కొనుగోళ్లలో నిర్లక్ష్యం పై మెదక్ జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు సైతం రోడ్లు ఎక్కుతుండటం పరిస్థితికి అద్దం పడుతుందన్నారు.దాన్యాన్ని ఆరబెడుతూ జనగామ జిల్లాకు చెందిన గాండ్ల రవి అనే స్టేషన్ ఘనపూర్ ప్రాంత రైతు వడ దెబ్బకు మృత్యువాత పడటం దిగ్భ్రాంతికి గురించేసిందని పోలాడి రామారావు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక పక్క అన్నదాతలు కష్టాలలో కడలిలో ఉంటే ప్రతి పక్షాలు ఒకరి పై ఒకరు వ్యక్తి గత దూషణల పర్వంతో అన్నదాతల ఆక్రందనలు, ప్రజా సమస్యలు గాలికొదిలి దిగజారుడు రాజకీయాలకు పాల్పడటం దారుణమన్నారు. ప్రజా సమస్యలు పక్క దారి పట్టి ప్రజలకు నష్టం జరుగుతుందన్నారు. ప్రతి పక్షాలు పాలక పక్ష వలలో కొట్టు మిట్టడుతున్నా యన్నారు. ప్రతి పక్ష పాత్రను తమ ప్రజా సంఘాలే సమర్ధవంతమైన పాత్ర పోషిస్తాయని అందుకే రాష్ట్ర వ్యాప్తంగా అన్నదాతలకు అండగా ప్రశ్నించే ప్రజా గొంతుక లా అండగా ఉంటూ వారి సమస్యలు ప్రస్తావిస్తున్నామన్నారు. తక్షణమే ఎలాంటి తరుగు తీయకుండా మద్దతు ధరతో కొనుగోళ్లు జరిపి 500రూ. బోనస్ డబ్బులు సైతం దాన్యపు డబ్బులతో పాటు ప్రభుత్వం చెల్లించాలని పోలాడి డిమాండ్ చేశారు. అన్న దాతలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ రైతు ప్రజా సంఘాల ఐకాస ఆధ్వర్యంలో రాజకీయాలకతీతంగా ఈ నెల 30 న కరీంనగర్ లో రెండు లక్షల మంది తో రాష్ట్ర స్థాయి రైతుల మహాగర్జన సమర భేరి సభను నిర్వహిస్తున్నామని పోలాడి రామారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల రాష్ట్ర కన్వీనర్ పెండ్యాల రాంరెడ్డి, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు జున్నుతుల రాజి రెడ్డి, కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, సిరిసిల్ల జిల్లాల ఐకాస అధ్యక్షులు ఏనుగు చొక్కా రెడ్డీ, మహంకాళి రాజన్న, నలుమాసు ప్రభాకర్, పురుషోత్తం రావులతో పాటు నాయకులు పాల్గొన్నారు.



# ధాన్యం అన్ లోడింగ్‌ను రెట్టింపు వేగంతో పూర్తి చేయాలి





**-రైస్ మిల్లుల్లో హమాలీల సంఖ్యను వెంటనే పెంచాలని ఆదేశం**

**-ట్యాబ్ ఎంట్రీలు 100 శాతం పూర్తి చేసి రైతులకు త్వరితగతిన చెల్లింపులు చేయాలి**

**-వర్షాల నేపథ్యంలో ధాన్యం రక్షణకు అన్ని ముందస్తు ఏర్పాట్లు చేయాలి**

**-జిల్లాలోని రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేసిన**

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో,మే 09,నేషనలిస్ట్ వాయిస్**

పెద్దపల్లి జిల్లాలో ధాన్యం అన్ లోడింగ్‌ను రెట్టింపు వేగంతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు.శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత కలెక్టరేట్ సమీపంలోని అన్నపూర్ణ రైస్ మిల్,పెద్ద కాల్వల వద్ద ఉన్న రాధాకృష్ణ రైస్ మిల్,సుల్తానాబాద్ మండలంలోని కదంబా పూర్ గ్రామ సాయి తేజ రైస్ మిల్,పూసాల గ్రామంలోని కళ్యాణి రైస్ మిల్, కాట్నపల్లి గ్రామంలోని గౌరీనాథ్ రైస్ మిల్, మమతా రైస్ మిల్, సదాలక్ష్మి రైస్ మిల్, లక్ష్మీ గణపతి రైస్ మిల్, అలాగే పూసాల గ్రామంలోని పరమేశ్వర రైస్ మిల్లులను సందర్శించి ధాన్యం అన్‌లోడింగ్, నిల్వలు, ట్యాబ్ ఎంట్రీలు, ట్రక్ షీట్ల జనరేషన్ తదితర అంశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రైస్ మిల్లుల వద్ద హమాలీల సంఖ్యను వెంటనే పెంచి అన్‌లోడింగ్ ప్రక్రియను రెట్టింపు వేగంతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నుండి నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే రైస్ మిల్లులకు తరలిస్తున్న నేపథ్యంలో మిల్లుల వద్ద ఎటువంటి ధాన్యం కోతలు విధించరాదని స్పష్టం చేశారు.ట్రక్ షీట్లు వెంటనే జనరేట్ చేయాలని, ట్యాబ్ ఎంట్రీలు 100 శాతం పూర్తి చేయాలని అధికారులను ఆదేశిం చారు. రైతులకు సంబంధించిన చెల్లిం పులు త్వరితగతిన వారి బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యేలా చర్యలు తీసు కోవాలని సూచించారు. రాబోయే ఏడు రోజులలో వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున ధాన్యం తడవ కుండా అన్ని రైస్ మిల్లులు, కొనుగోలు కేంద్రాల్లో ముందస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు.గన్నీ బ్యాగులు, టార్పాలిన్ కవర్లు సమృద్ధిగా నిల్వ ఉంచాలని, అవసరమైన రవాణా వాహనాలు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు.ఈ తనిఖీలలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్ నిర్వాహకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తు వదిలి మైదానానికి రావాలి

### -క్రీడల్లో గెలుపోటములు సహజం-యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు అభినందనీయం

### -ప్రభుత్వ విప్,పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో,మే 09,నేషనలిస్ట్ వాయిస్**

పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గత 25 రోజుల నుండి నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలు శనివారం రోజున ఫైనల్ కు చేరుకున్న సందర్భంగా కాసేపు ఇరుజట్టులు ఆడిన క్రీడను వీక్షించి ఆటలో గెలుపొందిన సుల్తానాబాద్ మండలం గట్టేపల్లి గ్రామ జట్టుకు మొదటి బహుమతి కింద రూ. 50 వేల నగదు బహుమతి మరియు ట్రోఫీలను ప్రదానం చేసి అనంతరం ఫైనల్ క్రికెట్ పోటీల్లో ఓటమి చెందిన పెద్దపల్లి పట్టణం 9 వ వార్డు జట్టుకు రన్నర్ అప్ క్రింద రూ. 25 వేల నగదు బహుమతి మరియు ట్రోఫీలను యూత్ కాంగ్రెస్ నాయకులతో మరియు స్థానిక నాయకులతో కలిసి అందించిన ప్రభుత్వ విప్,పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.అనంతరం యూత్ కాంగ్రెస్ క్రికెట్ పోటీలలో తమ తమ గొప్ప క్రీడా కళలను కనబరిచిన ఉత్తమ క్రీడాకారులకు పలు ట్రోఫీలను అందించిన ఎమ్మెల్యే విజయరమణ రావు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ విజయరమణ రావు మాట్లాడుతూ యువత మత్తును వదిలి మైదానానికి రావాలనే సదుద్దేశంతో యూత్ కాంగ్రెస్ నాయకులు క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయం అని అన్నారు.క్రీడల్లో గెలుపొందిన వారు పొంగిపోకుండా ఓటమి చెందిన వారి కుంగి పోకుండా ఉండాలని సూచించారు. పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో గత 25 రోజుల నుండి యూత్ కాంగ్రెస్ నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలకు సహక రిస్తున్న ప్రతి ఒక్కరికి అభి నందనలు తెలిపారు.ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ సర్కార్ క్రీడలకు ప్రాధాన్యం ఇస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా క్రీడాకారుడని తాను క్రీడల పట్ల ఎక్కువ మక్కువ చూపుతారని గుర్తు చేశారు. రానున్న రోజుల్లో క్రీడలను మరింత ప్రోత్సహించేలా చర్యలు తీసుకుం టామని ఎమ్మెల్యే విజయరమణ రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యకులు బొంకూరి అవినాష్,అసెంబ్లీ అధ్యక్షులు ముత్యాల నరేష్,మండల అధ్యక్షులు,పట్టణ అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్ నూగిళ్ళ మల్లయ్య, కౌన్సిలర్లు,పలు గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,యూత్ కాంగ్రెస్ నాయకులు, క్రీడాకారులు మరియు తదితరులు పాల్గొన్నారు.




# పెద్దపల్లి రూరల్ ఎస్సై శ్వేతకు ఘన సన్మానం

### -శాంతిభద్రతల పరిరక్షణలో మహిళా అధికారుల పాత్ర కీలకం-రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షుడు మంథని రఘు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో,మే 09,నేషనలిస్ట్ వాయిస్**

పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ సబ్ఇన్‌స్పెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన శ్వేతను రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షుడు మంథని రఘు ఘనంగా సన్మానించారు.శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షుడు మంథని రఘు మాట్లాడుతూశాంతిభద్రతల పరిరక్షణలో మహిళా అధికారులు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు.పెద్దపల్లి రూరల్ పరిధిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ,చట్టవ్యతిరేక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ముఖ్యంగా సామాన్య ప్రజలు,బహుజన వర్గాలకు న్యాయం జరిగేలా పనిచేయాలని కోరారు.అనంతరం ఎస్సై శ్వేతకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్వేత మాట్లాడుతూ ప్రజల సహకారంతో శాంతియుత వాతావరణాన్ని కొనసాగించేందుకు కృషి చేస్తానని తెలిపారు.చట్టవిరుద్ధ కార్యకలాపాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ తావు ఇవ్వబోమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గుల్లం రవీందర్ గౌడ్, వెంకట్ రెడ్డి, కట్కూరి సందీప్, బీసీ సంఘం సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# తమిళనాట కొనసాగుతున్న సందిగ్ధత

## - విజయ్ తీరుపై డీఎంకె ఆగ్రహం

చెన్నై,మే9 (నేషనలిస్ట్ వాయిస్)

తమిళనాడులో కొత్త ప్రభుత్వం ఏర్పాటుపై ఇంకా సందిగ్ధత కొనసాగుతూనే ఉంది. ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమంటూ టీవీకే అధినేత విజయ్ వరుసగా గవర్నర్‌ను కలుస్తుండటంపై డీఎంకే విమర్శలు గుప్పించింది. గవర్నర్‌ను సంప్రదించడానికి ముందే ఇతర పార్టీల మద్దతును కూడగట్టుకోవాలని సూచించింది. ఎమ్మెల్యేల మద్దతు లేకుండా గవర్నర్‌కు లేఖ ఎందుకు ఇవ్వడమని ప్రశ్నించింది. రాష్ట్రంలో నెలకొన్న అసాధారణ రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో.. అతిపెద్ద పార్టీగా అవతరించిన విజయ్ నేతృత్వంలోని టీవీకేను ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ ఆహ్వానించాలని పీఎంకే వ్యవస్థాపకుడు రామదాస్ పేర్కొన్నారు. ప్రజాతీర్పును ప్రతిఒక్కరూ గౌరవించాల్సిందేనన్నారు. ప్రభుత్వ ఏర్పాటు పక్రియలో జాప్యం చేయొద్దని.. వెంటనే దీనిని పూర్తిచేయాలంటూ ఓ ప్రకటన విడుదల చేశారు. అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ మెజార్టీ లేక ప్రభుత్వ ఏర్పాటులో ఇబ్బందులుపడుతున్న విజయ్.. త్వరలో వీసీకే చీఫ్‌ను కలవనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈసందర్భంగా తమకు మద్దతు ఇవ్వాలని కోరనున్నట్లు తెలిసింది. టీవీకేకు ఏఎంఎంకే మద్దతు ఇచ్చినట్లు వస్తున్న వార్తలను ఆ పార్టీ అధినేత దినకరన్ తోసిపుచ్చారు. తమ ఎమ్మెల్యే మద్దతిస్తున్నారని పేర్కొంటూ గవర్నర్‌కు టీవీకే నేతలు జిరాక్స్ కాపీ ఇచ్చినట్లు తెలుస్తోంద న్నారు. అయితే, అసలైన లేఖ ఎక్కడుందో బయటపెట్టాలని డిమాండ్ చేశారు. అది లభిస్తేనే వాస్తవాలు బయటపడతాయన్నారు. లేఖపై తాను సంతకం చేస్తున్నట్లు టీవీకే విడుదల చేసిన వీడియోపై ఏఎంఎంకే ఎమ్మెల్యే కామరాజ్ స్పందిస్తూ.. అది కృత్రిమ మేధ ఆధారిత వీడియో అని ఆరోపించారు. ఇప్పటికే ఈ వ్యవహారంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశామన్నారు.

# నేడు ప్రధాని మోడీ రాక

## - నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు విధింపు

హైదరాబాద్,మే9 (నేషనలిస్ట్ వాయిస్)

భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆదివారం భాగ్యనగర పర్యటనకు రానున్నారు. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభలో మోదీ పాల్గొని ప్రసంగించ నున్నారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో అటు పోలీసులు, ఇటు ప్రభుత్వం పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేశాయి. ప్రధాని మోదీ ఆదివారం మధ్యాహ్నం 2:50 నిమిషాలకు ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి నేరుగా సభ జరిగే పరేడ్ గ్రౌండ్స్‌కు బయలుదేరుతారు.ప్రధాని పర్యటనను దృష్టిలో ఉంచుకుని పోలీసులు అత్యంత కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. పరేడ్ గ్రౌండ్స్ పరిసరాల్లో మూడంచెల భద్రతా వలయాన్ని నిర్మించారు. సుమారు 2,000 మందికి పైగా పోలీసులతో పాటు, ప్రత్యేక రక్షణ బృందాలు, స్నైపర్లు, ముఫ్తీ పోలీసులు, క్విక్ రెస్పాన్స్ టీమ్స్ రంగంలోకి దిగాయి. ప్రధాని పర్యటన, బహిరంగ సభ కారణంగా సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకూ ఈ ఆంక్షలు అమల్లో ఉండనున్నాయి. ముఖ్యంగా బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి పరేడ్ గ్రౌండ్స్ వరకు వెళ్లే ప్రధాన రహదారులతో పాటూ సికింద్రాబాద్ పరిసరాల్లో వాహనాల రాకపోకలను నియంత్రించనున్నారు. వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు.

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడితే చర్యలు

## - ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన కోరుట్ల కమిషనర్

జగిత్యాల,మే9 (నేషనలిస్ట్ వాయిస్)

నిషేధిత సింగిల్ యూజ్ ఎ÷–లాస్టిక్ కవర్లు వాడితే కఠిన చర్యలు తీసుకుంటామని కోరుట్ల మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రావు హెచ్చరించారు. పట్టణంలోని పలు కిరాణాషాపులు, ప్లాస్టిక్ దుకాణాలు, కూరగాయల షాపులు, టిఫిన్ సెంటర్లలో శనివారం మున్సిపల్ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా వ్యాపారులు వినియోగిస్తున్న సింగిల్ యూజ్ ఎ÷–లాస్టిక్ కవర్లు, గ్లాసులను స్వాధీనం చేసుకున్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వ్యాపారులకు రూ. 10,200 జరిమానా విధించారు. ఈమేరకు వ్యాపారులకు బట్ట సంచులు, పేపర్ సందుల వినియోగంపై అవగాహన కల్పించారు.ట్రేడ్ లైసెన్స్ రెన్యూవల్ చేసుకోవాలని సూచించారు. ఈసందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నిషేధించేందుకు కఠిన నిబంధనలు అమలు చేస్తామన్నారు. పర్యావరణానికి హాని కలిగించే ఎ÷–లాస్టిక్ నిర్మూలనకు ప్రజలు సహకరించాలన్నారు. ఎ÷–లాస్టిక్ కవర్లు విక్రయించిన, కొనుగోలు చేసిన దుకాణదారులకు భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. వ్యాపార కార్యకలాపాలతో వెలువడిన చెత్తను తడి, పొడి, హానికరక చెత్తగా వేరు చేసి షాప్ వద్దకు వచ్చే మున్సిపల్ వాహన సిబ్బందికి అందించాలని తెలిపారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, ఇంచార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, రికార్డు అసిస్టెంట్ జగదీష్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, జవాన్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.


# తాగుబోతు చేతిలో కుమారుడు హతం

భీమవరం,మే9 (నేషనలిస్ట్ వాయిస్)

అత్తిలి మండలం ఈడూరు గ్రామంలో తండ్రి చేతిలో కుమారుడు దారుణ హత్యకు గురయ్యాడు. మద్యం మత్తులో తండ్రి ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. గ్రామానికి చెందిన గణెళిశ్ ట్రాక్టర్ మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. గణెళిశ్ తరచూ మద్యం సేవించడంతో ఇంట్లో గొడవలు జరిగేవి. ఈ క్రమంలో అతిగా మద్యం సేవించిన గణెళిశ్ తన కొడుకు శామ్యూల్ రాజు(19)పై దాడి చేశాడు. కత్తెరతో శామ్యూల్‌పై విచక్షణారహితంగా దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతడిని ఆస్పత్రికి తరలించగా మార్గమధ్యలోనే మృతిచెందాడు. సమాచారం అందిన వెంటనే అత్తిలి పోలీసులు అక్కడకు చేరుకుని నిందితుడు గణెళిశ్‌ను అదుపులోకి తీసుకున్నారు. హత్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కన్న కొడుకును తండ్రి అతికిరాతకంగా చంపడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

# కాళేశ్వరంను తక్కువ చేసే యత్నం

## - అధికారంలో ఉండగా ప్రాణహిత కోసం చేసిందేమీ లేదు
## - కెసిఆర్ ముందుచూపుతోనే కాళేశ్వరం నిర్మాణం
## - బిఆర్ఎస్ నేత హరీష్ రావు విమర్శలు



సిద్దిపేట,మే9 (నేషనలిస్ట్ వాయిస్)

కటిక చీకట్లోనూ కారుదీపం లాంటిది కాళేశ్వరం అని హరీశ్‌రావు తెలిపారు. ఎంత కరవు వచ్చినా నదిలో నీళ్లు ప్రవహించే సత్తా మేడిగడ్డకు ఉందని పేర్కొన్నారు. కేసీఆర్ ముందుచూపుతో ఆలోచించి కాళేశ్వరం నిర్మాణం చేపట్టారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును తక్కువ చేసి మాట్లాడితే తెలంగాణకు ద్రోహం చేసినట్లే అవుతుందని అన్నారు. సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. తెలంగాణ నీటి సౌలభ్యతను తక్కువ చేసి మాట్లాడకండి అని హితవు పలికారు. జలహారతి అంటూ డ్రామాలు తప్ప కాంగ్రెస్‌లో నిజాయితీ లేదని విమర్శించారు. ఆనాడు ఏడున్నరేళ్లు.. ఈనాడు రెండున్నరేళ్లు కాంగ్రెస్ డ్రామాలు చేసిందని మండిపడ్డారు. మేడిగడ్డ మరమ్మతు చేసి సాగు, తాగు నీళ్లు ఇచ్చేందుకు కృషి చేయాలని సూచించారు. నాలుగేళ్లలో ప్రాణహితను పూర్తి చేస్తామని చెప్పి.. ఇప్పటివరకు తట్టెడు మట్టి తీయలేదని హరీశ్‌రావు మండిపడ్డారు. 2024–25 బ్జడెట్‌లో ప్రాణహితకు రూ. 2కోట్లు కేటాయించారని హరీశ్‌రావు తెలిపారు. 2025–26 బడ్జెట్‌లో ప్రాణహితకు రూ. 30కోట్లు కేటాయించారని పేర్కొన్నారు. ఈ ఏడాది బడ్జెట్‌లో ప్రాణహిత చేవెళ్లకు పెట్టింది రూ. 50కోట్లు అని అన్నారు. తిప్పి తిప్పి రూ. 84 కోట్లే కేటాయించారని.. వీటితో ప్రాణహిత పూర్తవుతందా అని ప్రశ్నించారు. నిజంగానే కట్టే ఆలోచన ఉంటే బ్జడెట్‌లో నిధులు పెంచాలి కదా అని నిలదీశారు. ప్రాణహితకు సంబంధించి రూ. 11వేల కోట్ల పనులు పూర్తయ్యాయని నిన్న రేవంత్ రెడ్డి అబద్ధాలు చెప్పాడని మండిపడ్డారు. అసలు కాంగ్రెస్ హయాంలో భూసేకరణ, పనునలకు అయిన ఖర్చు రూ. 3708 కోట్లు అని తెలిపారు. రేవంత్ రెడ్డి చెబుతున్న అబద్ధాలకూ హద్దూ పద్దూ ఉండాలని అన్నారు. ఆనాడు జలయజ్ఞం కాదు.. ధన యజ్ఞం అన్న రేవంత్ ఇవాళ గొప్పలు మాట్లాడుతున్నాడని విమర్శించారు. ఊసరవెల్లిలా రేవంత్ రెడ్డి రంగులు మారుస్తున్నాడని మండిపడ్డారు. 30 నెలలుగా కుంగిన మేడిగడ్డ పిల్లర్లను మరమ్మతు చేయలేకపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మండుటెండల్లోనూ 6400 క్యూసెక్కుల నీరు పోతుందని అన్నారు. మేడిగడ్డ మరమ్మతు చేస్తే కేసీఆర్‌కు పేరొస్తదని తమ్మడిహట్టి అంశం తీసుకొస్తున్నారని తెలిపారు. రాష్ట్రం గురించి రేవంత్ రెడ్డి ఏ మాత్రం ఆలోచించడం లేదని విమర్శించారు.

# అతిపెద్ద పార్టీ అయినా ప్రతిపక్షంలో ఉన్నాం

## - పార్లమెంటులో ప్రమోద్ మహాజన్ ఛతురోక్తులు

న్యూఢిల్లీ,మే9 (నేషనలిస్ట్ వాయిస్)

భారత రాజకీయాలపై దివంగత భాజపా నేత ప్రమోద్ మహాజన్ గతంలో ఓసారి పార్లమెంటులో చేసిన ప్రసంగం ప్రస్తుతం వైరల్‌గా మారింది. వాజ్‌పేయ్ 13 రోజుల పాలన అనంతరం మెజార్టీ నిరూపిచుకోవడంలో విఫలం కావడంతో విపక్షంలో కూర్చుకున్నారు. 1997 ఏప్రిల్ 11న లోక్‌సభలో విశ్వాస తీర్మానంపై చర్చ సందర్భంగా నాటి భాజపా నేత ప్రమోద్ మహాజన్ ప్రసంగిస్తూ సంకీర్ణ రాజకీయాల్లో వైరుధ్యాల గురించి తనదైన శైలిలో వివరించారు. ఈ క్రమంలో గతంలో పార్లమెంటరీ బృందం చైనా పర్యటన విషయాలను ఉదహరించారు. భారత ప్రజాస్వామ్యం ఎలా పనిచేస్తుందనే విషయాన్ని తెలుసుకునేందుకు చైనా ప్రతినిధులు ఆసక్తి చూపించారని.. వారికి ఆ విషయాలను ప్రమోద్ వివరించిన తీరు సభలో హాస్యం పండించింది. నేను ప్రమోద్ మహాజన్. లోక్‌సభ సభ్యుడిని. అతిపెద్ద రాజకీయ పార్టీకి చెందిన నేతను. ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉన్నాను. కాంగ్రెస్ ఎంపీ శ్రీబల్లవ్ పాణిగ్రహీని చూపిస్తూ.. ఆయన రెండో అతిపెద్ద పార్టీకి చెందినవారు. ప్రభుత్వం బయట ఉన్నప్పటికీ.. ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నారు. సీపీఎం నేత ఎంఏ బేబీని పరిచయం చేస్తూ.. ఆయన మూడో అతిపెద్ద పార్టీకి చెందినవారు. కూటమిలో ఉన్నారు కానీ ప్రభుత్వంలో లేరు. చివరగా.. రమాకాంత్ ఖలాప్ (నాడు మహారాష్ట్రవాదీ గోమంతక్ పార్టీ నేత). ఆ పార్టీకి చెందిన ఒకే ఒక సభ్యుడు. కానీ, ప్రభుత్వంలో ఉన్నారు‘ అని ప్రమోద్ మహాజన్ వివరించడంతో సభలో నవ్వులు విరిశాయి. 1996 లోక్‌సభ ఎన్నికల్లో అతిపెద్ద రాజకీయ పార్టీగా భాజపా అవతరించినప్పటికీ ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మెజార్టీ రాలేదు. ప్రభుత్వ ఏర్పాటుకు నాటి రాష్ట్రపతి శంకర్ దయాళ్ శర్మ ఆహ్వానించడంతో వాజ్‌పేయీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. అయితే, ప్రాంతీయ పార్టీల మద్దతు లభిస్తుందని ఆయన భావించినప్పటికీ.. వారు తోడుగా నిలవకపోవడంతో ప్రభుత్వం కూలిపోయింది. దీంతో 13 రోజులకే వాజ్‌పేయీ రాజీనామా చేయాల్సి వచ్చింది. ఆ తర్వాత భాజపా, కాంగ్రెస్ మినహా మిగతా పార్టీలు యునైటెడ్ ఫ్రంట్‌గా ఏర్పాటవగా దేవెగౌడ ప్రధాని అయ్యారు. ఆ సమయంలో కాంగ్రెస్ ఈ ప్రభుత్వానికి వెలుపలి నుంచి మద్దతు ప్రకటించింది.

# మనీలాండరింగ్ కేసులో ఇడి దూకుడు

## - పంజాబ్ పరిశ్రమల శాఖ మంత్రి సంజీవ్ అరోరా అరెస్ట్

చండీఘడ్,మే9 (నేషనలిస్ట్ వాయిస్)

మనీ లాండరింగ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న పంజాబ్ పరిశ్రమల శాఖా మంత్రి సంజీవ్ అరోరాను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ శనివారం అరెస్టు చేసింది. మోసపూరిత జీఎస్టీ లావాదేవీలతో రూ. 100 కోట్ల నగదు అక్రమ రవాణా జరిగినట్లు ఆరోపణలు రావడంతో దర్యాప్తు ప్రారంభించిన ఈడీ తాజాగా మంత్రిని పీఎంఎల్‌ఏ చట్టం కింద అరెస్టు చేసింది. ఢిల్లీ, గురుగ్రామ్, చండీగఢ్‌లోని మంత్రి సంజీవ్ అధికారిక నివాసం సహా మొత్తం ఐదు చోట్ల ఈడీ అంతకుముందు సోదాలు నిర్వహించింది. మంత్రికి సంబంధించిన వ్యక్తులు, కంపెనీల భవనాల్లో కూడా రెయిడ్స్ నిర్వహించిన అనంతరం మంత్రి సంజీవ్‌ను ఈడీ అరెస్టు చేసింది. ఈడీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, మంత్రికి సంబంధించిన వారు ఫేక్ కంపెనీల సాయంతో మొబైల్ ఫోన్ కొనుగోళ్ల పేరిట నకిలీ బిల్లులను సృష్టించారు. ఈ బిల్లుల సాయంతో అక్రమంగా ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్, జీఎస్టీ రీఫండ్స్, ఇతర ఎగుమతి ఆధారిత ప్రయోజనాలను ÷–లకెయిమ్ చేసుకున్నారు. ఇలా అక్రమంగా వచ్చిన డబ్బును అక్రమంగా దుబాయ్‌కు పంపించి తిరిగి భారత్‌కు తీసుకొచ్చి మనీ లాండరింగ్‌కు పాల్పడినట్లు అధికారులు ఆరోపిస్తున్నారు. వచ్చే ఏడాదిలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మంత్రి అరెస్టు ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే, ఆప్ నేతలు మాత్రం మంత్రి సంజీవ్ అరెస్టును ఖండిస్తున్నారు. బీజేపీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు సంస్థల సాయంతో రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని అన్నారు. ఈ ఈడీ రెయిడ్స్ ఉద్దేశం నల్ల ధనాన్ని వెలికి తీయడమో లేక ఇతర డాక్యుమెంట్స్‌ను వెలుగులోకి తేవడమో కాదు. బీజేపీలో చేరితే ఇవన్నీ పోతాయని రెయిడ్స్ ఎదుర్కొంటున్న వారికి ఒక సంకేతం పంపించడమే అసలు లక్ష్యం’ అని పంజాబ్ ముఖ్యమంత్రి భగ్‌వంత్ మాన్ మీడియాతో అన్నారు.

# బండి తనయుడు భగీరథ్‌పై ఫోక్సో కేసు

## - మైనార్ బాలికపై అత్యాచరం జరిపినట్లు ఫిర్యాదు

హైదరాబాద్,మే9 (నేషనలిస్ట్ వాయిస్)

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, తెలంగాణ భారతీయ జనతా పార్టీ కీలక నేత బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు అయినట్లు సమాచారం. ఒక 17 ఏళ్ల బాలికకు బలవంతంగా మద్యం తాగించి, హైదరాబాద్‌లోని మొయినాబాద్ ఫామ్‌హౌస్‌తో పాటు మరికొన్ని ప్రాంతాల్లో ఆమెపై అత్యాచారానికి పాల్పడినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ వేధింపుల కారణంగా బాధితురాలు రెండుసార్లు ఆత్మహత్యకు ప్రయత్నించినట్లు సమాచారం. చివరికి గత అర్ధరాత్రి ఆమె పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. అయితే, మొదట్లో బండి భగీరథ్‌పై కేసు నమోదు చేసేందుకు పోలీసులు వెనుకాడటంతో పోలీస్ స్టేషన్ వద్ద సుమారు ఆరు గంటల పాటు హైడ్రామా చోటుచేసుకుంది. ఆ తర్వాత బాధితురాలి నుంచి ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. అయితే ఈ కేసు అనంతరం బండి సంజయ్ కొడుకు భగీరాథ్ మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాడు. ఇంతకుముందు కూడా కాలేజీలో ఒక విద్యార్థిపై దాడి చేసి భగీరథ్ వార్తల్లో నిలిచిన సంగతి తెలిసిందే. అయితే భగీరథ్‌పై పాత వివాదాల నేపథ్యంలో దర్శకుడు రామ్ గోపాల్ వర్మ గతంలో చేసిన ట్వీట్ ఇప్పుడు మళ్ళీ వైరల్‌గా మారింది. భగీరథ్‌ను ఇరాక్ మాజీ నియంత సద్దాం హుస్సేన్ కుమారుడు ఉదయ్ హుస్సేన్‌తో పోలుస్తూ ఆర్జీవీ అప్పట్లో చేసిన పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా నిలిచింది.

# మొక్కజొన్న దగ్ధంతో రైతుకు భారీ నష్టం

## - కౌలు రైతును ఆదుకోవాలని బిఆర్ఎస్ డిమాండ్

పెద్దపల్లి,మే9 (నేషనలిస్ట్ వాయిస్)


ప్రమాదవశాత్తు నిప్పంటుకొని మొక్కజొన్న పంట పూర్తిగా దగ్ధమైన కౌలు రైతు గోపు శ్రీనివాస్‌ను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని మాజీ జెడ్పీటీసీ వంగల తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్ డిమాండ్ చేశారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామంలో అగ్ని ప్రమాదంలో దగ్ధమైన మొక్కజొన్న చేను వారు శనివారం పరిశీలించారు. బాధిత రైతు శ్రీనివాస్ ఎకరంన్నర భూమిని కౌలుకు తీసుకొని మొక్కజొన్న పంట సాగు చేయగా, పంట చేతికొచ్చే సమయంలో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి పంట పూర్తిగా కాలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో సుమారు రూ. 1.50 లక్షల మేర పంట నష్టం జరిగినట్లు తెలిపారు. రైతుబంధు సాయం అందక, కౌలు భారంతో ఉన్న రైతుకు ఈ నష్టం కోలుకోలేని దెబ్బ అని, కలెక్టర్, ఎమ్మెల్యే వెంటనే స్పందించి పరిహారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జంగా శ్రీనివాస్ రెడ్డి, సుముఖం రవీందర్ రెడ్డి, నక్కల రాయమల్లు, అల్లం సదయ్య, జంగా సుఖేందర్ రెడ్డి, శ్రీనివాస్, పెంట రవి,జంగ రాజిరెడ్డి మూల సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనతో మెలగాలి

## - తెదేపా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గొర్రెల శ్రీధర్





తాడేపల్లిగూడెం ప్రతినిధి మే 9 (నేషనలిస్ట్ వాయిస్)

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనతో మెలగాలని తెదేపా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గొర్రెల శ్రీధర్ సూచించారు. తాడేపల్లిగూడెం మండలం పట్టింపాలెం గ్రామంలో శ్రీ కృష్ణ దేవాలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గొర్రెల శ్రీధర్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ముందుగా ఆలయ కమిటీ సభ్యులు శ్రీధర్ కు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. వేద పండితుల ఆశీర్వచనాలను అందజేశారు. ఈ సందర్భంగా గొర్రెల శ్రీధర్ మాట్లాడుతూ స్వామివారి నూతన ఆలయాన్ని అద్భుతంగా నిర్మించారని ప్రశంసించారు. స్వామివారి నూతన ఆలయ నిర్మాణానికి కృషి చేసిన కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకుల సేవలను కొనియాడారు. ఆలయ నిర్మాణానికి తనవంతు విరాళాన్ని కమిటీ సభ్యులకు అందజేశారు. గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి స్వామివారి దర్శనానికి భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని, తీర్థ ప్రసాదాలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు , నూతన ఆలయ కమిటీ సభ్యులు, యువకులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# కడియద్ద లో అంగరంగ వైభవంగా

# అమ్మవార్ల బలిచేట కార్యక్రమం





తాడేపల్లిగూడెం ప్రతినిధి మే 9 (నేషనలిస్ట్ వాయిస్)

తాడేపల్లిగూడెం మండలంలోని కడియద్ద గ్రామదేవతలు మార్లమ్మ, మహంకాళమ్మ, పెద్దింట్లమ్మ, పోతురాజు జాతర మహోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. జాతర మహోత్సవంలో భాగంగా చివరి ఘట్టమైన బలిచేట కార్యక్రమాన్ని గరగ నృత్యాలతో, బాజా భజంత్రీలతో, మేళ తాళాలతో బాణాసంచా కాల్పులతో ఎంతో కోలాహలంగా నిర్వహించారు. బలిచేటతో గ్రామ వీధుల్లో తిరిగారు. గ్రామ ప్రధాన కూడల్లో గరగ నృత్యాలు, డప్పు వాయిద్యాలు, కోయి నృత్యాలు గ్రామస్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ముందుగా జాతర కమిటీ సభ్యులు ఉదయం అమ్మవార్లకు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి, భక్తులకు అమ్మవార్ల తీర్థప్రసాదాలను అందజేశారు.

పుష్కరకాలం...పండుగ వాతావరణం

గ్రామంలో కొలువైన గ్రామ దేవతలు మార్లమ్మ, మహంకాళమ్మ, పెద్దింట్లమ్మ, పోతురాజు జాతర మహోత్స వాన్ని 12 సంవత్సరాలకొకసారి నిర్వహించటం ఆనవాయితీగా వస్తోంది. దీనిలోభాగంగా గతనెల 29న ప్రారంభమైన ఈ అమ్మవార్ల జాతర మహోత్సవం 12 రోజులపాటు గ్రామస్తులను ఎంతగానో అలరించింది. అమ్మవార్ల జాతర మహోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ రాష్ట్రాలు, ప్రాంతాల్లో స్థిరపడిన ఇంటి ఆడపడుచులు, బంధుమిత్రులు భారీగా తరలిరావడంతో ఏ ఇంట చూసినా కుటుంబ సభ్యులతో కళకళలాడుతూ పండగ వాతావరణాన్ని తలపించింది. ఈ 12 రోజులు అమ్మవార్లను దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా జాతర కమిటీ సభ్యులు జాతర కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లును సమకూర్చారు. అమ్మవార్ల జాతర మహోత్సవాన్ని పురస్కరించుకుని నియోజక వర్గానికి చెందిన పలు పార్టీల నాయకులు అమ్మవార్లను దర్శించుకోవటం విశేషం. నేడు నైవేద్యాలు జాతర మహోత్సవంలో భాగంగా ఆఖరి రోజైన ఆదివారం అమ్మవార్లకు నైవేద్యాలను సమర్పించనున్నారు. ఈ సందర్భంగా జాతర కమిటీ సభ్యులు మాట్లాడుతూ అమ్మవార్ల దయ, కరుణాకటాక్షం, చల్లని దీవెనలతో జాతర మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ జాతర మహోత్సవానికి సహకరించిన గ్రామ ప్రజలందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయటం విశేషం.

# రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయి

## - సీఎం చేతిలో హోం ఉన్నా సమీక్షలు లేవు

## - చట్టం ఎవరికైనా ఒక్కటిగానే ఉండాలి

## - బండి భగీరథ్ కేసు నేపథ్యంలో సబిత వ్యాఖ్యలు

హైదరాబాద్,మే9 (నేషనలిస్ట్ వాయిస్)

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడిపై పోక్సో కేసు నమోదైనట్లు వార్తలు వచ్చిన విషయంపై మాజీహోంమంత్రి సబితా ఇంద్రారెడ్డి స్పందించారు. 17 సంవత్సరాల బాలికకు బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ ఆల్కహాల్ తాగించి అత్యాచారం చేయించడంతో పేట్‌బషీరాబాద్‌లో కేసు నమోదైనట్లు సమాచారం. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి సబితారెడ్డి మాట్లాడుతూ.. ఒకప్పుడు తెలంగాణ పోలీస్ అంటే దేశంలో మొదటి స్థానంలో దక్షిణాది రాష్ట్రాల్లో కూడా మొదటి స్థానంలో నిలిచిందన్నారు. అలాంటి పోలీసులు ఈ రోజు దేశంలోనే వెనకడుగు వేస్తున్న రాష్ట్రంలో తెలంగాన ఉందంటే బాధ అనిపిస్తుంది. ఆందోళన కూడా కనిపిస్తుంది.. ప్రభుత్వాలు మారుతుంటాయి. దాంతోపాటు ప్రాధాన్యాతలు కూడా మారుతాయి. కానీ ప్రాథమిక బాధ్యత అయిన శాంతిభద్రతలు విస్మరిస్తే రాష్ట్రమే అధోగతి పాలవుతుందని అనడానికి ఈ రెండున్నర సంవత్సరాలు ఉదాహరణన్నారు.. మన రాష్ట్రంలో శాంతి భద్రతలు అనగానే రాజకీయ వేధింపులు, ప్రతిపక్షంలో ఉన్నవారిని ట్రాప్ చేయడం తప్పితే ఏం జరగుతుంది రాష్ట్రంలో అనేదానిపై రివ్యూ చేసుకునే పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉంది. తెలంగాణ సాధించుకున్నమంటే ఏదో భౌగోళికంగా సాధించుకున్నది కాదు. ప్రశాంతమైన వాతావరణం ఉండాలి.. పెట్టుబడులు వెల్లువలా రావాలి. ఈ రాష్ట్రంలో ఉన్న యువత అందరికీ ఉపాధి దొరకాలినే ఆలోచనతో ఈ రాష్ట్రాన్ని సాధించుకున్నం అని అన్నారు. ÷ాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడాల్సిన ప్రభుత్వానికి ఉందని విజ్ఞప్తి చేస్తున్నా. రాష్ట్రంలో శాంతి భద్రతల విషయంలో ఎక్కడ ఏ సమస్య ఉన్నా హోంమంత్రి దగ్గరకు పరిగెత్తేవాళ్లు. రాష్ట్రంలో హోంమంత్రి లేరు. ఎందుకంటే ముఖ్యమంత్రే హోం మంత్రి. కానీ ఒక్కోసారి ఆ బాధ్యతను విస్మరించాలరేమో అనిపిస్తుంటుంది. ఎప్పుడు వెళ్లినా ముఖ్యమంత్రి కమాండ్ కంట్రోల్ సెంట్రల్‌లో సమీక్ష చేస్తున్నారని ఎప్పుడూ వింటుంటాం. ఏం సమీక్ష చేస్తున్నారని.. అనుకుంటే ఒక హోంశాఖ తప్ప మిగితా అన్ని సమీక్షలు జరుగుతంటాయి. కానీ కమాండ్ కంట్రోల్‌లో కూర్చొని హోంశాఖను సమీక్షించాలన్న ఆలోచన ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి లేదని చెప్పుకోవాల్సి రావడం బాధాకరమైన విషయమన్నారు. కేంద్రమంత్రి కొడుకా.. వేరే వ్యక్తి కొడుకా అని కాదు.. తప్పు చేసినప్పుడు సామాన్యుడికి ఏ చట్టం ఉంటుందో ఆయనకు కూడా అదేచట్టం ఉండాలే. ఎవరైతే కంప్లైయింట్ ఇచ్చారో దాన్ని రిసీవ్ చేసుకోవాలె. కచ్చితంగా పోక్సో కేసు పెట్టాల్సిందే. ఎందుకంటే రిపోర్ట్ తీసుకుంటే ఆ అమ్మాయి 17 ఏండ్లు అని విన్నా. కాబట్టి పెట్టాల్సిందే. కేసు రిజిస్టర్ చేయాల్సిందే. చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సిందని సబిత అన్నారు.

# పిల్లల భవిష్యత్తుకు ప్రభుత్వ పాఠశాలలే బాట

## - ప్రభుత్వ బడుల అభివృద్ధి కి

## అందరి సహకారం అవసరం

ఉమ్మడి వరంగల్ మే 09 (నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)

హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం దేవన్నపేట గ్రామం నందు జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో మే 08 న శుక్రవారం నాడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. రమాదేవి అధ్యక్షతన సుమారు 700 మంది మహిళా సంఘ సభ్యులతో 'బడిబాట' కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. రమాదేవి మాట్లాడుతూ బడి పిల్లల సంఖ్యను పెంచడానికి అందరి సహకారం ఉండాల ని కోరారు. పిల్లలను ప్రైవేట్ పాఠశాలకు పంపించకుండా ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని, ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందిస్తున్నామని, విద్యార్థు ల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని అన్నారు. 2025 - 26 విద్యా సంవత్సరం ఎస్ ఎస్ సి లో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించారనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ సి లో మొదటి, రెండవ స్థానాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి సన్మానం చేశారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయ బృందం హాజరై ప్రభుత్వ బడికి, ప్రైవేట్ బడికి ఉన్న వ్యత్యాసం వివరణాత్మకంగా తెలియ జేశారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలకి పంపించి వారి భవిష్యత్తును రక్షించాలని కోరారు.



# మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కలిసిన వీరభద్ర సత్యనారాయణ దంపతులు

తాడేపల్లిగూడెం ప్రతినిధి మే 9 (నేషనలిస్ట్ వాయిస్)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డిని పెంటపాడు మండలంలోని ఆకుతీగపాడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు వీరాబత్తుల సత్యనారాయణ, ఆయన సతీమణి, గ్రామ రెండో వార్డు సభ్యురాలు వీరాబత్తుల వెంకటలక్ష్మి తాడేపల్లి వైఎస్ఆర్ పార్టీ కేంద్ర కార్యాలయంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డికి వారు కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని బహుకరించారు. పార్టీ అధినేత, తమ అభిమాన నాయకుడు జగన్మోహన్ రెడ్డిని కలవడం పట్ల వారు ఎనలేని సంతోషాన్ని వ్యక్తం చేశారు. మాజీ సీఎం జగన్ ను కలవడానికి సహకరించిన తాడేపల్లిగూడెం నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జ్ వడ్డీ రఘురాం నాయుడుకు సత్యనారాయణ దంపతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు నిర్వహించినా వైకాపా అధినేత జగన్మోహనరెడ్డి తప్పకుండా గెలుస్తారని వారు ఆశాభావం వ్యక్తం చేయటం విశేషం.



# అక్రమ కేసులు పెట్టినా ప్రశ్నిస్తూనే ఉంటా

## - సంగారెడ్డి జైలునుంచి క్రిశాంక్ విడుదల

సంగారెడ్డి,మే9 (నేషనలిస్ట్ వాయిస్)

కాంగ్రెస్ పార్టీని ప్రశ్నిస్తున్నందుకే తనపై అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేస్తున్నారని బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ వ్యాఖ్యానించారు. శనివారం ఉదయం సంగారెడ్డి సెంట్రల్ జైల్ నుంచి క్రిశాంక్ విడుదలయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎన్ని కేసులు పెట్టినా ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. గతంలో హైదరాబాద్ ఏటీఎం కాద్ద కాల్పులు జరిపి దొంగలు పారిపోయారని, కరీంనగర్ జ్యువెలరీ షాపులో దొంగలు కాల్పులు జరిపి నగలు ఎత్తుకెళ్లారని అన్నారు. సీపీ సుమతికి అర్ధరాత్రి రక్షణ లేకుండా పోయిందని క్రిశాంక్ అన్నారు. ఐఏఎస్, ఐపీఎస్ క్వార్టర్స్‌లోనే రక్షణ లేదని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపక్షాలపై కాకుండా శాంతి భద్రతలపై దృష్టి సారించాలని హితవుపలికారు. మీడియా వాళ్లతో కూడా మాట్లాడితే ఎందుకు మాట్లాడావని అడుగుతున్నారన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తమ ఫోన్లు ట్యాపింగ్, వ్లై÷ హ్యాకింగ్ చేస్తుందన్న అనుమానం కలుగుతోందని క్రిశాంక్ పేర్కొన్నారు.

# 50 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా విశాఖ అభివృద్ధి

## - రాంబిల్లి నుంచి భోగాపురం వరకు 102 కి.మీ మేర రింగు రోడ్డు

## - వీఎంఆర్డీఏ మాస్టర్‌ప్లాన్‌పై మంత్రి నారాయణ సమీక్ష

విశాఖపట్నం,మే9 (నేషనలిస్ట్ వాయిస్)

రానున్న 50 ఏళ్లలో విశాఖ నగర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని సెమీ రింగురోడ్డు నిర్మిస్తున్నామని ఏపీ మంత్రి నారాయణ అన్నారు. రాంబిల్లి నుంచి భోగాపురం వరకు 102 కి.మీ మేర రింగు రోడ్డు నిర్మాణం చేపడతామని చెప్పారు. వీఎంఆర్డీఏ మాస్టర్‌ప్లాన్‌పై మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌తో కలిసి అధికారులతో నారాయణ సమీక్ష నిర్వహించారు. అనంతరం








మీడియాతో ఆయన మాట్లాడారు. నగరం అభివృద్ధి చెందాలంటే మాస్టర్ ప్లాన్ అవసరం. దీనిపై ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమీక్ష నిర్వహించాం. మాస్టర్‌ప్లాన్ అంశంలో వచ్చిన వినతులపై ఈ సమావేశంలో చర్చించాం. ఎమ్మెల్యేల నుంచి అందిన వినతుల్లో 90 శాతం పరిష్కరించాం. 6,836 చదరపు కి.మీ పరిధిలో వీఎంఆర్డీఏ విస్తరించి ఉంది. ఈనెల చివరి నాటికి సెమీ రింగురోడ్డు డీపీఆర్ సిద్ధమవుతుంది. భోగాపురం ఎయిర్‌పోర్టుకు ఏడు కనెక్టింగ్ రోడ్లను వీఎంఆర్డీఏ నిర్మిస్తోంది. ఇప్పటికే మూడు పూర్తయ్యాయి. భోగాపురం ఎయిర్‌పోర్టుకు బీచ్ కారిడార్ ప్రతిపాదన ఉంది. రూ.14వేల కోట్లతో తాగునీటి ప్రాజెక్టు వస్తోంది. ఇది పూర్తయితే 95 శాతం ఇళ్లకు తాగునీరు అందుతుందని మంత్రి నారాయణ వివరించారు. మాస్టర్ ప్లాన్ మేరకు విశాఖ పట్టాణాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని పురపాలక శాఖ మంత్రి నారాయణ అన్నారు. ఈ సందర్భంగా మాస్టర్ ప్లాన్‌పై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. నగరం అభివృద్ధి చెందాలంటే మాస్టర్ ప్లాన్ అవసరమని ఆయన తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించామమని మంత్రి వెల్లడించారు. 'నగరం అభివృద్ధి చెందాలి అంటే మాస్టర్ ప్లాన్ అవసరం. 6,836 చదరపు కి.మీ పరిధిలో వీఎంఆర్డీఏ ఉంది. 4,387.36 చదరపు కిలోమీటర్ల పరిధిలో మాస్టర్ ప్లాన్ సిద్ధమైంది. మిగిలిన ప్రాంతంలో రానున్న అక్టోబర్ నెలకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తాం. వీఎంఆర్డీఏ మాస్టర్ ప్లాన్‌పై వచ్చిన వినతులపై సమీక్షలో చర్చ జరిపాం. ఎమ్మెల్యేలు తీసుకువచ్చిన వినతులు 90 శాతం పైగా పరిష్కారం చూపాం. 2021లో రూపొందించిన మాస్టర్ ఎ÷–లాన్‌ను రీవిజిట్ చేయాలని ప్రజా ప్రతినిధులు సీఎంను కోరారు. దీనిపై భారీ ఎత్తున అభ్యంతరాలు వచ్చాయి. తొలుత 3720 అభ్యంతరాలు రాగా రెండవసారి 1236 అభ్యంతరాలు వచ్చాయి. సమీక్షకు హాజరుకాని ఎమ్మెల్యేలతో చర్చించి మాస్టర్ ప్లాన్ ప్రకటిస్తాం' అని మంత్రి నారాయణ తెలిపారు. హైదరాబాద్ తరహాలో విశాఖలో సెమి రింగ్ రోడ్డు నిర్మించాలని సీఎం చంద్రబాబు ప్రతిపాదించారు. రాంబిల్లి నుంచి భోగాపురం వరకు 102 కి.మీ మేర సెమి రింగ్ రోడ్డు నిర్మాణం. ఈనెల చివరికి సెమి రింగ్ రోడ్డు డీపీఆర్ సిద్ధం అవుతుంది. అలానే భోగాపురం విమానాశ్రయంకు బీచ్ కారిడార్ ప్రతిపాదన ఉంది. రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల్లో ఎస్టీపీలు ఏర్పాటు చేస్తున్నాం. ప్రాపర్టీ టాక్స్ విషయంలో పాత విధానాన్ని కొనసాగిస్తున్నాం' అని మంత్రి నారాయణ వెల్లడించారు.మరో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ విశాఖ ఎకనామిక్ కారిడార్ ఆధారంగా సమీక్ష సమావేశం జరిగిందని చెప్పారు. ఉత్తరాంధ్ర ప్రత్యేక అభివృద్ధి జోన్‌గా మారుతోందన్నారు.

# వేముల సమక్షంలో బిఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ నేతలు

నిజామాబాద్,మే9 (నేషనలిస్ట్ వాయిస్)

మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లాలోని ఎర్గట్ల మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు సున్నపు అంజయ్య, జిట్టావోయినా రాజు, నాయుడు పోశెట్టికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అనేక హామీలు ఇచ్చిందని, అధికారంలోకి వచ్చి దాదాపు మూడు సంవత్సరాలు కావస్తున్నా వాటిని సక్రమంగా అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయకపోవడం, రైతుబంధు, బోనస్ వంటి హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహించడం, పంట కొనుగోళ్లలో జాప్యం కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొందని, అందుకే తిరిగి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాజా పూర్ణనందం, ఎర్గట్ల సర్పంచ్ ఉపేందర్, మాజీ జడ్పీటీసీ గుళ్ళే రాజేశ్వర్, మాజీ ఎంపీటీసీ మధు, పార్టీ అధ్యక్షులు దేవుని నర్సయ్య, సొసైటీ చైర్మన్ బర్మా నర్సయ్య, ప్రభాకర్,కుశ లింబాద్రి తదితరులు పాల్గొన్నారు.



# దుర్గమ్మను దర్శించుకున్న లోకేశ్

## - పూర్ణకుంభ స్వాగతం పలికిన అధికారులు

విజయవాడ,మే9 (నేషనలిస్ట్ వాయిస్)

ప్రముఖ పుణ్యక్షేత్రం విజయవాడ ఇంద్రకిలాద్రిపై కనకదుర్గమ్మను ఐటీ శాఖ మంత్రి, టీడీపీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ దర్శించుకున్నారు. శనివారం ఉదయం ఆలయానికి వచ్చిన మంత్రికి దేవాదాయ కమిషనర్ రాంచంద్ర మోహన్, ఆలయ ఈవో శీనా నాయక్, పాలక మండలి చైర్మన్ బొర్ర రాధా కృష్ణ.. పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అమ్మవారి ఆలయంలో లోకేశ్ ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి దర్శనం అనంతరం లోకేశ్‌కు వేద పండితులు ఆశీర్వాదం అందించగా... అమ్మవారి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని ఆలయ అధికారులు అందజేశారు. లోకేశ్ రాకతో టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా దుర్గమ్మ ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారి దర్శనం అనంతరం ఆలయ అభివృద్ధి గురించి అధికారులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అమ్మవారి దర్శనం కల్పించాలని అధికారులకు తెలిపారు. అనంతరం ఏపీ ప్రభుత్వ సలహాదారులు వేమూరి రవి కుమారు కుమారుడు కిరణ్ వివాహ వేడుకల్లో మంత్రి లోకేశ్ పాల్గొన్నారు.



# బోధన పట్టణ శివారలు ఈతవనాలు దగ్ధం

## - దుండగులపై చర్యలకు గీతకార్మికుల వినతి

బోధన్,మే9 (నేషనలిస్ట్ వాయిస్)

బోధన్ పట్టణంలోని పసుపువాగు శివారులోని సర్వే నంబర్ 594 లోని సుమారు 50 నుంచి 60 ఈత చెట్లను శనివారం తెల్లవారు జామున గుర్తు తెలియని వ్యక్తులు కూల్చి, కాల్చి ధ్వంసం చేశారు. గీత కార్మిక సంఘానికి చెందిన తమ భూమిలో ఈత చెట్లను ధ్వంసం చేసి కాల్చి వేసినట్లు సమాచారమందుకున్న బోధన్ గీత కార్మిక సంఘం నాయకులు, గీత కార్మికులు ఈత వనాన్ని పరిశీలించి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వనంలో ఈత చెట్ల ద్వారా జీవనోపాధి పొందుతున్న సమయంలో ఈ సంఘటన జరగడం బాధాకరమని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంఘటనకు పాల్పడిన వ్యక్తులపై చట్టపరంగా చర్యలు చేపట్టాలని కోరుతూ ఎక్సైజ్ సీఐ భాస్కర్ రావుకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సంఘటనపై పోలీసులకు కూడా ఫిర్యాదు చేయనున్నట్లు గీత కార్మిక సంఘం నాయకులు, గీత కార్మికులు తెలిపారు. బోధన్ ఎక్సైజ్ సీఐ భాస్కర్ రావు కు ఫిర్యాదు చేసిన వారిలో పీ గంగాధర్ గౌడ్, బీ లింగాగౌడ్, కందుకాల శ్రీకాంత్ గౌడ్, వై జీవన్ గౌడ్, వై రమేష్ గౌడ్, ఎం రాజేందర్ గౌడ్ తో పాటు కల్లు గీత అసాబబిజీ సంఘం నాయకులు, కల్లుగీత కార్మికులు ఉన్నారు.




# నేడు ప్రధాని బహిరంగ సభ

## డ్రోన్లు, కెమెరాలు, బ్యాగులపై నిషేధం

## 2వేలమంది పోలీసులతో భద్రతా ఏర్పాట్లు

## మల్కాజిగిరి డిసిపి సుమతి వెల్లడి

హైదరాబాద్,మే9 (నేషనలిస్ట్ వాయిస్)

హైదరాబాద్‌లో నిర్వహించనున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారీ బహిరంగ సభకు నగర యంత్రాంగం అన్ని ఏర్పాట్లూ పూర్తి చేసింది. ఈ సభకు సంబంధించి భద్రత, ట్రాఫిక్ నియంత్రణపై మల్కాజిగిరి డిసిపి సుమతి కీలక వివరాలను వెల్లడించారు. సభను ప్రశాంతంగా నిర్వహించేందుకు సుమారు 2,000 మంది పోలీసులతో భారీ బందోబస్తును ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. భద్రతా కారణాల దృష్ట్యా సభా ప్రాంగణంలోకి డ్రోన్లు, కెమెరాలు, బ్యాగులను తీసుకురావడంపై నిషేధం విధించారు. బహిరంగ సభ దృష్ట్యా.. ఆదివారం మధ్యాహ్నం ఒంటి గంట నుంచి రాత్రి 9 గంటల వరకూ పరేడ్ గ్రౌండ్ పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని సీపీ స్పష్టం చేశారు. ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు ఇబ్బందులు పడకుండా ముందుగానే ప్రత్యామ్నాయ మార్గాలను చూసుకోవాలని సూచించారు. ముఖ్యంగా రోడ్లపై ఎక్కడైనా వాహనాలను పార్క్ చేస్తే.. వాటిని వెంటనే సీజ్ చేస్తామని హెచ్చరించారు. సభకు వచ్చే వారి కోసం ప్రత్యేకంగా 12 పార్కింగ్ ప్రదేశాలను సిద్ధం చేశామని, వాహనదారులు పార్కింగ్ స్థలాలను సులభంగా గుర్తించేందుకు వీలుగా అక్కడ క్యూఆర్ (ఖీఖీ) కోడ్‌లను అందుబాటులో ఉంచినట్లు వివరించారు. రద్దీని దృష్టిలో ఉంచుకుని వాహనదారులు, ప్రజలు పోలీసులకు సహకరించాలని, ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని కోరారు.

# డిప్యూటీ సిఎం పవన్ చొరవ

## - మస్కట్ నుంచి సొంతూరుకు చేరిన మహిళ

అన్నమయ్య,మే9 (నేషనలిస్ట్ వాయిస్)

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవతో ఏపీకి చెందిన మహిళ మస్కట్ నుంచి క్షేమంగా స్వగ్రామానికి చేరుకుంది. అన్నమయ్య జిల్లా వాల్మీకిపురం మండలానికి చెందిన షెహనాజ్ కుటుంబ జీవనం కోసం ఏజెంట్ ద్వారా మస్కట్‌కు వెళ్లి చిత్ర హింసలకు గురైంది. తనకు జీతం ఇవ్వడం లేదని, వేధింపులకు గురిచేస్తున్నారంటూ భర్తకు వీడియో కాల్ చేసి చెప్పింది. తనను రక్షిచాలంటూ డిప్యూటీ సీఎం పవన్‌ను వేడుకుంది. షెహనాజ్ బాధలు విన్న వెంటనే డిప్యూటీ సీఎం పవన్ స్పందించారు. మహిళను స్వగ్రామానికి రప్పించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని తన కార్యాలయ అధికారులకు ఆదేశించారు. ఎట్టకేలకు ఉప ముఖ్యమంత్రి చొరవతో షెహనాజ్ స్వగ్రామానికి చేరుకుంది. కేవలం ఐదు రోజుల్లోనే మస్కట్ నుంచి మహిళను స్వగ్రామానికి డిప్యూటీ సీఎం పేషీ అధికారులు చేర్చారు. మస్కట్ నుంచి ముంబైకి అటు నుంచి విజయవాడకు వాల్మీకిపురం మహిళ షెహనాజ్ చేరుకుంది. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పేషీ అధికారులు.. మహిళకి రూ 30,000 నగదు, చీర బహూకరించి సురక్షితంగా స్వగ్రామానికి పంపించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, పీలేరు ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డికి షెహనాజ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది. తనను సమస్యల నుంచి రక్షించి స్వగ్రామం చేర్చడంతో పాటు ఆర్థిక సహాయం అందించినందుకు వారికి ధన్యవాదాలు తెలిపింది.

# బిజెపి నాయకత్వ పటిమ అమోఘం

## - బెంగాల్ సిఎం సువేందుకు పవన్ శుభాకాంక్షలు

అమరావతి,మే9 (నేషనలిస్ట్ వాయిస్)

పశ్చిమ బెంగాల్‌లో తొలిసారి బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు కావడంపై ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సువేందు అధికారికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. పశ్చిమ బెంగాల్‌లో ఈ చరిత్రాత్మక విజయాన్ని సాధించడానికి సంవత్సరాల తరబడి పోరాటం చేశారన్నారు. దీనికి దృఢంగా నిలిచిన బీజేపీ బెంగాల్ నాయకత్వానికి, పార్టీ కార్యకర్తలకు ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పోస్టు పెట్టారు. 'ప్రజాకేంద్రిత పాలనను అందించడంలో నూతన బీజేపీ ప్రభుత్వం విజయం సాధించాలని ఆకాంక్షిస్తున్నాను. దీనిని కేవలం బీజేపీ లేదా పశ్చిమ బెంగాల్ విజయంగానే కాకుండా, భారత ప్రజల గెలుపుగా భావిస్తున్నాను. సంవత్సరాలుగా హింస, అరాచకం, అక్రమ వలసలు, తీవ్రవాద చొరబాట్లపై పెరుగుతున్న ఆందోళనలకు పశ్చిమ బెంగాల్ సాక్ష్యంగా నిలిచింది. ఇవి సామాజిక సామరస్యం, జాతీయ భద్రతకు తీవ్రమైన సవాళ్లను విసిరాయి. ఇలాంటి కీలక సమయంలో జాతీయ భద్రతను బలోపేతం చేయడానికి, బలమైన పాలనతో ఈ సవాళ్లను పరిష్కరించడానికి ఇచ్చిన ఈ ప్రజా తీర్పు గొప్ప ప్రాముఖ్యతను సంతరించుకుంది. ఈ సందర్భంగా భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు, దేశంలో ప్రత్యామ్నాయ రాజకీయ ఉద్యమానికి సైద్ధాంతిక పునాది వేసిన దార్శనికుడు శ్యామా ప్రసాద్ ముఖర్జీకి నా నివాళులు. శ్యామా ప్రసాద్ జన్మస్థలమైన పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ సాధించిన విజయం.. ఆయన దార్శనికత, సిద్ధాంతానికి తగిన నివాళిగా నిలుస్తోంది. ఈ ప్రజా తీర్పు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని ప్రతిబింబిస్తోంది. ఈ అద్భుతమైన విజయానికి దోహదపడిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్, బీజేపీ పశ్చిమ బెంగాల్ అధ్యక్షుడు సమీక్ భట్టాచార్య, ప్రతి బీజేపీ కార్యకర్తకు నా హృదయపూర్వక అభినందనలు' అంటూ ఎక్స్ వేదికగా పోస్టు చేశారు.

# లేగదూడను రక్షించే క్రమంలో తెగింపు

## - బావిలో పడిప్రాణాలు కోల్పోయిన తండ్రీ కొడుకులు


ములుగు,మే9 (నేషనలిస్ట్ వాయిస్)

ప్రమాదవశాత్తు బావిలో పడ్డ లేగదూడను రక్షించే క్రమంలో తండ్రీ కొడుకులిద్దరూ ప్రాణాలు కోల్పోయారు. ఈ విషాదకర ఘటన ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం కర్లపల్లి గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. తండ్రీకొడుకులైన రస్పుత్ రాజు, పవన్‌లు కర్లపల్లి గ్రామంలోని సుమారు 35 అడుగుల లోతైన బావిలో లేగదూడ పడిపోవడంతో దానిని కాపాడేందుకు ఆ బావిలోకి దిగారు. అయితే ఇద్దరూ ఒకే తాడుతో బావిలోకి దిగే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో తాడు ఒక్కసారిగా తెగిపోవడంతో ఇద్దరు బావిలో పడిపోయి నీటిలో చిక్కుకున్నారు.

# ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన ఎమ్మెల్యే సతీమణి కవిత

దేవరకద్ర: మే 9 (నేషనలిస్ట్ వాయిస్)

నియోజకవర్గ పరిధిలో చిన్న చింతకుంట మండల పరిధిలోని పల్లమారి గ్రామంలో ఆదివారము బడుగుల లక్ష్మి నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి సతీమణి కవిత ప్రారంభించారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణంతో కల సాకారం అయిందని ఆమె అన్నారు. గృహప్రవేశం చేసిన వారికి కవిత నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.





# ప్రాణాలతో చెలగాటం-- జంగారెడ్డిగూడెం కేంద్రంగా విస్తరిస్తున్న 'మెడికల్ మాఫియా'

జంగారెడ్డిగూడెం మే 9 ( నేషనలిస్ట్ వాయిస్ )

అమాయక ప్రజల ప్రాణాలంటే అలుసా..? లేక అధికారుల కాసుల కక్కుర్తికి నిరుపేదలు బలి కావాల్సిందేనా..? ఏజెన్సీ ప్రాంతాల్లో వైద్యం పేరుతో జరుగుతున్న మారణకాండకు బుట్టాయిగూడెం మండలంలో జరిగిన బాలిక మృతే సజీవ సాక్ష్యం..!! జంగారెడ్డిగూడెం కేంద్రంగా సాగుతున్న ఈ అక్రమ వైద్య వ్యాపారానికి అడ్డు అదుపు లేకుండా పోతోంది.మత్తులో అధికారులు....? మృత్యువులో సామాన్యులు..!!!ఇటీవల కాలంలో జంగారెడ్డిగూడెంలో ఔషధ తనిఖీ అధికారులు (ఐతీబస్త్ర ×అంజూవక్షిశీతీం) దాడులు నిర్వహిస్తున్నట్లు కనిపిస్తున్నా, అవి కేవలం కంటితుడుపు చర్యలకే పరిమితమవుతున్నాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తూతూమంత్రంగా తనిఖీలు చేయడం, అందినకాడికి దండుకుని వెనుతిరగడం వల్లే నేడు ఆర్ఎంపీలు ఏకంగా ఆస్పత్రులనే నిర్మించే స్థాయికి వెళ్లారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వహించి ఉంటే, చిన్న జీడిపూడి వంటి గ్రామాల్లో అనుమతులు లేని ఆస్పత్రులు వెలిసేవి కావు..? ఒక పసి ప్రాణం గాలిలో కలిసేది కాదు...? వైద్యమా.. ? వ్యాపారమా..?కోరసావారిగూడెం గ్రామానికి చెందిన బాలిక మృతి చెందిన తీరు అత్యంత దారుణం. కేవలం జ్వరం వస్తే, కనీస అవగాహన లేకుండా అధిక మోతాదులో మందులు (రాజవతీఃశీంవ) ఇవ్వడం వల్లే ఆ బాలిక మృతి చెందిందని స్వయంగా వైద్యాధికారులే ధృవీకరించారు. ఆర్ఎంపీ రమేష్ నిర్వహిస్తున్న ఆస్పత్రికి ఎలాంటి అనుమతులు లేవు..? అక్కడ నిర్వహించే మెడికల్ షాపుకు లైసెన్సు లేదు...? రక్త పరీక్షా కేంద్రాలు కూడా యథేచ్ఛగా నిబంధనలు ఉల్లంఘిస్తున్నాయి...?ఒక ఆర్ఎంపీ స్థాయి వ్యక్తి ఏకంగా ఒక ఆస్పత్రినే నడుపుతున్నారంటే, అధికారుల అండదండలు లేకుండా ఇది సాధ్యమేనా..? ఔషధ నియంత్రణ అధికారులు మామూళ్ల మత్తులో ఉండబట్టే, ఏజెన్సీ గ్రామాల్లో ఇన్ని



అక్రమ కేంద్రాలు వెలుస్తున్నాయని జరిగిన సంఘటనకు సాక్ష్యం.తక్షణ చర్యలు అవసరంజిల్లా వైద్యాధికారి శోభారాణి, ఐటీడీఏ అధికారులు ఆలస్యంగానైనా స్పందించి ఆస్పత్రిని సీజ్ చేయడం ఆహ్వానించదగ్గ పరిణామమే. కానీ, ఒక్క సంఘటన జరిగినప్పుడు మాత్రమే హడావుడి చేయడం కాకుండా, మూలాల్లో ఉన్న 'మెడికల్ మాఫియా'ను తుదముట్టించాలి. జంగారెడ్డిగూడెం అడ్డాగా సాగుతున్న అక్రమ మందుల సరఫరాపై నిఘా పెట్టాలి...? అనుమతులు లేని ల్యాబ్‌లు, క్లినిక్ నిర్వాహకులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి...?విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఔషధ తనిఖీ అధికారులపై విచారణ జరపాలి...?వైద్యం అనేది ప్రాణం పోసేదిగా ఉండాలి కానీ, ప్రాణం తీసేదిగా మారకూడదు. అధికారులు ఇప్పటికైనా మామూళ్ల మత్తు వదిలి ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజనుల ప్రాణాలకు భరోసా కల్పించాలి...!! లేదంటే ఈ మెడికల్ మాఫియా మరెన్ని నిండు ప్రాణాలను బలిగొనే ప్రమాదం ఉంది.

# ప్రకృతి వ్యవసాయంతోనే ఆరోగ్యం నవధాన్యాల పంపిణీ

కొయ్యలగూడెం, మే 9 (నేషనలిస్ట్ వాయిస్):

రసాయన రహిత సాగుతోనే భూసారం పెరుగుతుందని, తద్వారా పండించే ఆహారం ఆరోగ్యానికి మేలు చేస్తుందని సాయికృష్ణ గోశాల నిర్వాహకులు ఎస్. సత్తిరాజు పేర్కొన్నారు. శనివారం ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలం బయ్యనగూడెంలోని సాయికృష్ణ గోశాలలో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తిరాజు మాట్లాడుతూ, ప్రస్తుత రోజుల్లో మితిమీరిన రసాయనాల వాడకం వల్ల భూమి నిస్సారమవడమే కాకుండా, ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి సేద్యం వైపు రైతులు అడుగులు వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం రైతులకు నవధాన్యాలను పంపిణీ చేశారు.అలాగే ప్రకృతి సిద్ధమైన ఎరువులతో సాగు చేస్తేనే నేల తల్లి ఆరోగ్యంగా ఉంటుందని అంతేకాకుండా విషరహిత ఆహారం తీసుకోవడం వల్ల భావి తరాలకు ఆరోగ్యాన్ని అందించవచ్చని, ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయాన్ని ఒక ఉద్యమంలా చేపట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు మండల పరిధిలోని రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రకృతి వ్యవసాయంపై సత్తిరాజు చేస్తున్న కృషిని పలువురు అభినందించారు.




# రైతులు వడ్ల కొనుగోలు కోసం ఎదురుచూస్తున్నారు

## - ప్రజాపాలనలో పంట కొనే దిక్కులేదు...
## - పంట పండించడానికి పడ్డ కష్టం కంటే.
## - అమ్ముకోవడానికి రైతు ఎక్కువ కష్టపడాల్సి వస్తుంది..

దేవరకద్ర :మే 9 (నేషనలిస్ట్ వాయిస్)

వడ్లు కొనే వరకు రైతుల పక్షాన బీఆర్ఎస్ పోరాడుతుంది.రైతులకు అండగా ఉంటుంది. అని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర రెడ్డి అన్నారు. శనివారము నియోజకవర్గ పరిధిలో కొత్తకోట మండలకేంద్రం శివాజీ చౌరస్తా వద్ద వరిధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ రైతులకు మద్దతుగా బి.ఆర్.ఎస్ నిరసన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పాల్గొని ప్రసంగించారు. రైతులు వడ్ల కొనుగోలు కోసం రోజుల తరబడి ఎదురుచూస్తున్న పట్టించుకునే వారు లేరని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా పాలనలో పంట పండిస్తే కొనే దిక్కులేదని మాజీ ఎమ్మెల్యే మండిపడ్డారు. ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా చివరికి పంటను కొనుగోలు చేయకుండా రైతులను



ఇబ్బంది పెడుతుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు అరిగోస పడుతున్నారనిఆయన తెలిపారు. సందర్భం వచ్చినపుడు తగినబుద్ధి చెప్తారన్నారు. గన్ని బ్యాగులు,లారీలు, మిల్లుల కేటాయింపు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. తరుగు పేరిట రైతులను



దోచుకుంటున్నారనిఆయన తెలిపారు. మరోవైపు కొనుగోలు ఆలస్యం చేస్తుండటంతో అకాల వర్షాలతో రైతు మరింత ఆందోళన చెందుతున్నాన్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో జాప్యం తో రైతులు ప్రైవేట్ వ్యాపారులకు నష్టానికి అమ్ముకుంటున్నారనిఆయన తెలిపారు.బోనస్ ఎగ్గొట్టేందుకు ప్రభుత్వం కొనుగోలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందనిఆయన విమర్శించారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం సమస్యను పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, డిమాండ్ చేశారు.లేకపోతే బీఆర్ఎస్ ఎక్కడికక్కడ ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. పండించిన ప్రతి గింజను కొనే వరకు రైతుల పక్షాన ఉండి పోరాడుతామని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు నాయకులు రైతులు పాల్గొన్నారు.

# మానవత్వానికి మరో రూపం రెడ్ క్రాస్

## - ప్రభుత్వ ఏరియా వైద్యశాల సూపరిటెండెంట్ డాక్టర్.సిద్దార్థ

బాపట్ల : మే 9 (నేషనలిస్ట్ వాయిస్)

సేవా కార్యక్రమాల ద్వారా మానవతను చాటుతూ,ప్రజలకు చేరువవుతున్న ఇండియన్ రెడ్ క్రాస్ మానవతకు మరో రూపం అని బాపట్ల ఏరియా వైద్యశాల సూపరిటెండెంట్ డాక్టర్.సిద్దార్థ అన్నారు.రెడ్ క్రాస్ వారోత్సవాలలో భాగంగా శనివారం బాపట్ల ఏరియా వైద్యశాలలో గర్భిణీ స్త్రీలకు,రోగులకు బిస్కెట్ లను పంపిణీ చేశారు.ఈ సందర్బంగా సూపరిటెండెంట్ డాక్టర్.సిద్దార్థ మాట్లాడుతూ.....ప్రకృతి వైపరీత్యాల సహాయక చర్యలతో పాటు,ప్రజలకు పౌష్టికాహార పదార్థాల పంపిణీ ఎంతో హర్షణీయమని,ఈ సేవలు పేద ప్రజలకు ఆత్మస్థైర్యాన్ని కలిగిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పిన్నిబోయిన శ్రీమన్నారాయణ,పవిత్ర,యశ్వంత్,డీ.సుభాషణరావు,ప్రసాద్ రెడ్డి,రెడ్ క్రాస్ సభ్యులు సీహెచ్.లక్ష్మీ,ఐ.లక్ష్మీ,జ్యోత్స్న,దివ్య,పార్వతి,అనూష,మణిమ్మ తదితరులు పాల్గొన్నారు.




# జనగణన తప్పనిసరి

## - ప్రతి కుటుంబం వివరాలు నమోదు చేయాలి
## - జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 09 (నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)



2027 జన గణనలో భాగంగా నిర్వహిస్తున్న ఆన్ లైన్ స్వీయ జనగణనకు ఈ నెల 10వ తేదీ రాత్రి 12 గంటల వరకు మాత్రమే అవకాశం ఉన్నందున, హన్మకొండ జిల్లా ప్రజలందరూ తప్పనిసరిగా తమ కుటుంబ వివరాలను నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి సూచించారు.ప్రజలు ఇంటి వద్ద నుంచే సులభంగా ష్ట్రజాం://ఎవ.ఎవఅంబం.ప్రశీజ.అఅ వెబ్‌సైట్ ద్వారా స్వీయ గణన పూర్తి చేసుకోవచ్చని తెలిపారు. మొబైల్ ఫోన్ ద్వారానే ఈ ప్రక్రియను సులభంగా పూర్తి చేయవచ్చని, తమకు నచ్చిన భాషను ఎంపిక చేసుకుని కుటుంబ వివరాలను నమోదు చేయవచ్చని పేర్కొన్నారు. గత నెల 26వ తేదీ నుండి ప్రారంభమైన ఈ స్వీయ జనగణన కార్యక్రమం ఈ నెల 10వ తేదీతో ముగియ నున్నందున, ఇంకా నమోదు చేయని వారు వెంటనే ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని కలెక్టర్ కోరారు. జనగణన ప్రక్రియలో భాగంగా ముందుగా స్వీయ గణన, అనంతరం గృహాల లెక్కింపు, తదుపరి పూర్తి స్థాయి జనగణన చేపడతారని వివరించారు. ఈ నెల 11వ తేదీ నుండి ఎన్యుమరేటర్లు ఇంటింటికీ వెళ్లి హౌస్ లిస్టింగ్ ప్రక్రియను ప్రారంభిస్తారని తెలిపారు.దేశ ప్రణాళికలు, సంక్షేమ పథకాల రూపకల్పన, భవిష్యత్ అభివృద్ధి కార్యక్రమాలు, వనరుల సమర్థవంతమైన పంపిణీకి జనగణన అత్యంత కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. అద్దె ఇళ్లలో నివసిస్తున్న వారు కూడా తమ ప్రస్తుత నివాసం నుంచే వివరాలను నమోదు చేసుకోవచ్చని తెలిపారు. జనగణన సందర్భంగా కుటుంబానికి సంబంధించిన సరైన వివరాలను అందించాలని కోరారు. ప్రజలు అందించే సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచ బడుతుందని, అది కేవలం జనాభా లెక్కల కోసం మాత్రమే వినియోగించ బడుతుందని స్పష్టం చేశారు. ఆన్‌లైన్ నమోదు పూర్తయ్యాక ఎన్యుమరేషన్ ఐడి లభిస్తుందని, ఆ ఐడీ ఆధారంగా ఎన్యుమరేటర్లు ఇంటికి వచ్చినప్పుడు ప్రక్రియ వేగంగా పూర్తవుతుందని తెలిపారు. స్వీయ జనగణనకు ఒక్కరోజే గడువు మిగిలి ఉన్నందున, హన్మకొండ జిల్లా ప్రజలందరూ బాధ్యతగా పాల్గొని ఈ జాతీయ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి పిలుపు నిచ్చారు.

# రోడ్డు పక్కన మృతిచెందిన ముసలి పిల్ల

## - అటవీశాఖ నిర్లక్ష్యానికి నిదర్శనమా

**(నేషనలిస్ట్ వాయిస్) మే 09, పినపాక ప్రతినిధి.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం, మొండికుంట గ్రామపంచాయతీ పరిధిలోని వలస గిరిజనుల కాలనీ సమీపంలో రోడ్డు పక్కన ముసలి పిల్ల మృతదేహం కనిపించడం స్థానికంగా తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. చుట్టుపక్కల ఎక్కడా నీటి వనరులు లేకపోయినా ఈ ముసలి పిల్ల అక్కడికి ఎలా వచ్చింది సహజ మరణమా లేక ఎవరైనా చంపి ఇక్కడ పడేశారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒక వైపు అటవీ భూములపై అక్రమ ఆక్రమణలు, మరో వైపు అడవి జంతువుల మృతదేహాలు కనిపించడం అధికార వ్యవస్థ పనితీరుపై తీవ్ర ప్రశ్నలు లేవనెత్తుతోంది. అడవులను, వన్యప్రాణులను కాపాడాల్సిన అధికారులు కేవలం కార్యాలయాలకే పరిమితమయ్యారా అనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ ముసలి పిల్ల ఎక్కడిది మరణానికి అసలు కారణం ఏమిటి బాధ్యులు ఎవరు అటవీశాఖ అధికారులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని పూర్తి స్థాయి విచారణ చేపట్టి నిజాలు బయటపెట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. జంతువులకు రక్షణ ఎక్కడ అడవుల భద్రత ఎవరి బాధ్యత?



# అగ్రిమెంట్ పూర్తయిన వారు కాంప్లెక్స్ లను ఖాళీ చేయాలని నోటీసుల జారీ

**తొర్రూరు మే 09(నేషనలిస్ట్ వాయిస్)**

మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణ కేంద్రంలోని స్థానిక జమా మసీద్ ఆవరణంలో ఉన్నటువంటి కాంప్లెక్స్ లలో 1,2,3,5 నెంబర్లు గల షాపుల అగ్రిమెంట్ 15 సంవత్సరాలు పూర్తి అయినందున అట్టి షాపులను ఖాళీ చేయమని గతంలో మజీద్ కమిటీ నుండి షాప్ యజమానులకు మూడుసార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ వారు నోటీసులకు ఎలాంటి వివరణ ఇవ్వకుండా కాలయాపన చేస్తూ మస్జిద్ అభివృద్ధికి ఆటంకం కలిగిస్తూ మసీదు కమిటీకి వ్యతిరేకంగా పనిచేస్తూ కమిటీ వద్ద షాపులు తీసుకుని షాప్ నెంబర్ 2, షాప్ నెంబర్ 5 యజమానులు సబ్ లీజ్ కు ఇచ్చి సొమ్ము చేసుకుంటున్నారు. ఇట్టి విషయంపై మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ అనిల్ కుమార్ రెవెన్యూ, కు కలిసి గతంలో కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందించడం జరిగింది. అడిషనల్ కలెక్టర్ ఆదేశాలనుసారం అగ్రిమెంట్ పూర్తి అయిన కాంప్లెక్స్ వారు ఈనెల 12న ఖాళీ చేయాలని ఆదేశాలు జారీ చేయడంతో వక్ఫ్ బోర్డు అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ షేక్. సలీం పాషా అగ్రిమెంట్ పూర్తయిన కిరాయిదారులకు నోటీసులను జారీ చేసి అందించిన తదనంతరం మజీద్ ఆవరణంలో నోటీస్ బోర్డు పైన అతికించడం జరిగింది. ఈ సందర్భంగా సలీం పాషా మాట్లాడుతూ తొర్రూరు పట్టణ కేంద్రంలోని స్థానిక జమా మసీద్ ముందు భాగంలో ఉన్నటువంటి కాంప్లెక్స్ లలో కిరాయికి ఉంటున్న వారి అగ్రిమెంట్ 15 సంవత్సరాలు పూర్తి అయిన కాంప్లెక్స్ యజమానులు ఖాళీ చేయకపోవడంతో కమిటీ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ ను కలిసి వినతి పత్రం ఇవ్వగా అదనపు కలెక్టర్ సానుకూలంగా స్పందించి త్రీ మెన్ కమిటీని ఏర్పాటు చేయగా అట్టి కమిటీ సర్వే చేసి ఇచ్చిన సర్వే రిపోర్టు ఆధారాల ప్రకారంగా అగ్రిమెంట్ పూర్తయిన వారి షాపులను ఈనెల 12 మంగళవారం నాడు ఖాళీ చేయమని ఆదేశాలు ఇవ్వడంతో అట్టి షాప్ యజమానులకు నోటీసులను అందజేయడం జరిగిందని,అదేవిధంగా మసీదులో మూడుసార్లు మైకు ద్వారా కాంప్లెక్స్ లలో ఉంటున్న వారికి సమాచారం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షుడు మమ్మద్ మూలాన పాషా, ప్రధాన కార్యదర్శి మమ్మద్ అమీర్, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.




# అక్రమంగా ఎద్దులను ఆవులను తరలిస్తున్న కంటైనర్, వ్యాన్ పట్టివేత!

## - నలుగురిపై కేసు నమోదు

**సుల్తానాబాద్ మే-09 నేషనలిస్ట్ వాయిస్**

శనివారం తెల్లవారుజామున సుల్తానాబాద్ సిఐ రంజిత్ రావు ఆధ్వర్యంలో ఎస్సై చంద్రకుమార్ ,అశోక్ రెడ్డిలు తన సిబ్బందితో దుబ్బపల్లి చెక్ పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీలు చేస్తుండగా ఒక కంటైనర్ నందు ముప్పై మూడు ఎద్దులు తరలిస్తుండగా పట్టుకోవడం జరిగింది. వీటిని కాగజ్ నగర్ నుండి హైదరాబాద్ కి తరలిస్తున్నట్టు ప్రాథమిక విచారణలో తేలింది. ఇట్టి విషయంలో ముప్పై మూడు ఎద్దుల కంటైనర్ ను స్వాధీనం చేసుకుని ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల చెందిన అబ్దుల్ ఖాన్ హైదరాబాద్ కి చెందిన సయ్యద్ అలీ లపై కేసు నమోదు చేయడం జరిగింది. అదేవిధంగా ఉదయం పది గంటల సమయంలో చత్తీస్ ఘడ్ నుంచి కర్ణాటకకి వ్యాన్ నందు అక్రమంగా తరలిస్తున్న తొమ్మిది ఆవులను కూడా స్వాధీనం చేసుకుని కర్ణాటక చెందిన సయ్యద్ షాబాద్ సయ్యద్ మొయినుద్దీన్ లపై కేసు నమోదు చేయడం జరిగింది. అట్టి ఆవులు ఎద్దులను సమీప గోషాలకు తరలించడం జరిగింది. ఈ విధంగా ఎవరైనా పశువులను అక్రమంగా తరలించిన లేదా పరిమితి మించి తరలించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని సిఐ రంజిత్ రావు హెచ్చరించారు...




# మానవీయ కోణాన్ని ఆవిష్కరించే పాటలు రావాలి

- ప్రజలజీవన విధానాలపై,పాలకుల ప్రజా వ్యతిరేక చర్యలపై పాటలు తూటాల్లాగా పాడాలి.
- తెలంగాణ ప్రజానాట్య మండలి కళాకారులకు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పిలుపు.
- రెండు రోజుల కళాకారుల శిక్షణా శిబిరం ప్రారంభించిన చాడ వెంకటరెడ్డి

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

సమాజంలో జరుగుతున్న పరిణామాలను దృష్టిలో పెట్టుకొని మానవీయ కోణంలో ఆలోచించే విధంగా పాటలు రావాలని, ప్రజల జీవన ప్రమాణ స్థితిగతులపై కళాకారులు పాటలు పాడాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి కళాకారులకు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక కరీంనగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో తెలంగాణ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో రెండు రోజులపాటు జరిగే ఉమ్మడి కరీంనగర్ జిల్లా కళాకారుల శిక్షణ శిబిరాన్ని ముఖ్య అతిథిగా హాజరైన చాడ వెంకటరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ కళాకారుల గళం,కలం నుండి ప్రజల ఇతిహాసాలు,వారి జీవన శైలి, కష్ట,సుఖాలు కళ్ళకు కట్టినట్లు ప్రతిబింబించే విధంగా రచనలు,పాటలు ఉండాలన్నారు. ఆనాడు నిజాం నవాబ్ రజాకార్ల ఆగడాలను ఎదిరించడానికి బండెనక బండి గట్టి పదహారు బండ్లు గట్టి ఏ బండ్లో పోతావ్ కొడుకో నైజాం సర్కారోడా అనే పాట ప్రజల గుండెల్లో ఆలోచనలు రేకెత్తించాయని,అదే తరహా లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన అనేక పోరాటాలకు ఊతమిచ్చింది, ఊపిరి పోసింది పాటేనని, కళాకారులేనని, ప్రజానాట్యమండలి కళాకారులు కూడా వారి ఆటా,పాటలతో ఉద్యమాలకు ఊపిరి పోసారని అన్నారు. సందర్భాన్ని బట్టి పాటలు పాడాలని,పాలకులు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తే వాటిపై




ప్రజలను చైతన్యవంతం చేయడానికి పాట తూటాలాగా మారాలని, కళ కల కోసం కాదు ప్రజల కోసం అనే నినాదాన్ని నిజం చేయడానికి అన్ని రంగాల కళాకారులు కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కళాకారుడిపై ఉందని వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. కళాకారులకు పుట్టి నిల్లులాంటి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కళారంగాన్ని ముందుకు తీసుకెళ్లాలని అందుకు ఈ శిక్షణా శిబిరం ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజానాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహ, సిపిఐ కరీంనగర్,పెద్దపల్లి, సిరిసిల్ల జిల్లాల కార్యదర్శులు పంజాల శ్రీనివాస్, తాండ్ర సదానందం,మంద సుదర్శన్, ఇష్టా జాతీయ కౌన్సిల్ సభ్యులు కవ్వంపల్లి స్వామి, ప్రజానాట్య మండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు కన్నం లక్ష్మీనారాయణ,జిల్లా కార్యదర్శి దుడ్డేల సమ్మయ్య,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె స్వామి, బోయిని అశోక్, కసిరెడ్డి సురేందర్ రెడ్డి, గూడెం లక్ష్మి,కళాకారులు వరకోలు సదయ్య,ఏ. రాజయ్య, కోమల, సరిత, రమ, విజయ్, ఎస్. రాములు, రాజం,తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక విద్యా వారోత్సవాలను విజయవంతం చేయాలి

## - రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు

## - జన గణన, రైతు నమోదు, ధాన్యం కొనుగోలుపై కలెక్టర్లతో సమీక్ష

**కరీంనగర్ బ్యూరో నేషనలిస్ట్ వాయిస్**

ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 11 మే నుండి 17 మే 2026 వరకు ప్రత్యేక విద్యా వారోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు శనివారం జిల్లా కలెక్టర్ల తో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో తెలిపారు. కరీంనగర్ కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి ఈ కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల్లో సృజనాత్మకత, పఠనాభిరుచి పెంపొందించడం, ప్రభుత్వ పాఠశాలలలో నమోదు శాతం పెంచడం లక్ష్యంగా వారం రోజుల పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పేర్కొన్నారు. విద్యా వారోత్సవాలలో భాగంగా ప్రతిరోజు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.

### రైతు నమోదు పూర్తి చేయాలి

ఈ నెల మే ఆఖరి వరకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి స్థాయిలో పూర్తిచేయాలని, ఇందుకోసం అన్ని గ్రామాల్లో ప్రత్యేక డ్రైవ్ చేపట్టేలా చూడాలని అలాగే ఏఈవోలు గ్రామస్థాయిలో రైతులతో సమన్వయం చేసుకొని పూర్తిస్థాయిలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ జరిగే విధంగా చూడాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశించారు.

### జన గణన పై దృష్టిపెట్టాలి

జన గణనలో భాగంగా ఈనెల 10వ తేదీలోగా వీలైనంత ఎక్కువ కుటుంబాలతో సెల్ఫ్ ఎన్యూమరేషన్ పూర్తి చేయించాలని సి ఎస్ ఆదేశించారు. ముఖ్యంగా అన్ని స్థాయిల ఉద్యోగులు పూర్తిస్థాయిలో సెల్ఫ్ ఎన్యూమరేషన్ లో పాల్గొనాలని అలాగే మహిళా సంఘాలను ఇందులో భాగస్వామ్యం చేయాలని సూచించారు.

### ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

రాష్ట్రంలో అకాల వర్షాలు ఉన్నందున వరి ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు, ట్యాబ్ ఎంట్రీ మరియు పేమెంట్ వేగవంతంగా జరిగే విధంగా అధికారులు సమన్వయం చేసుకుంటూ తగిన తీసుకోవాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి నర్సింగరావు, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### విద్యా వారోత్సవ కార్యక్రమాలు

1వ రోజు - 11.05.2026 ఫౌండేషన్ డే మరియు సమ్మర్ క్యాంప్ నిర్వహణ దీనిలో భాగంగా మెదటి రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హైదరాబాద్ లోని లాల్ బహదూర్ శాస్త్రి స్టేడియంలో ప్రత్యేక విద్య వారోత్సవాలను ప్రారంభిస్తారు. ఈ 7 రోజుల కార్యక్రమాల ఉద్దేశాలను వివరిస్తారు.

**2వ రోజు 12.05.2026**

ఎస్ఎస్సి రిమీడియల్ క్యాంపుల ప్రారంభం, ఇంటర్మీడియట్ రిమీడియల్ క్యాంపుల ముగింపు కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

**3వ రోజు 13.05.2026**

పాఠశాల విద్యా అభివృద్ధిపై సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, కార్పొరేటర్లు మరియు ప్రజాప్రతినిధులతో వర్క్‌షాప్‌లు నిర్వహించనున్నారు. జిల్లా వ్యాప్తంగా కార్యక్రమ వేదికలను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల నమోదు, మౌలిక సదుపాయాల మెరుగుదలపై చర్చించనున్నారు.






**4వ రోజు 14.05.2026**

"జయశంకర్ బడి బాట" కార్యక్రమంతో పాటు మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ (గ్రూవీ) నిర్వహించనున్నారు. ఇంటింటికీ వెళ్లి విద్యార్థుల నమోదు కార్యక్రమం చేపట్టడంతో పాటు ప్రభుత్వ పాఠశాలలలో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, విద్యా ప్రమాణాలు, సంక్షేమ పథకాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించనున్నారు.

**5వ రోజు 15.05.2026**

"లైబ్రరీ డే నాఅఎతీఖతీఅవం: ఎష్ట్రవ ఎముతీ శీట ఖఅశీఎశ్రీవఎస్త్రవ" కార్యక్రమాన్ని అన్ని పాఠశాలలు మరియు కమ్యూనిటీ లైబ్రరీల్లో నిర్వహించనున్నారు. పఠన కార్యక్రమాలు, కథల చెప్పడం, పుస్తక ప్రదర్శనలు, విద్యార్థుల భాగస్వామ్యంతో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నారు.

**6వ రోజు 16.05.2026**

ఆర్ట్, క్రాఫ్ట్ & కల్చరల్ డే "కళావిభవం" పేరుతో జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్నారు. చిత్రలేఖనం, హస్తకళలు, నృత్యం, సంగీతం, సాంస్కృతిక పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేయనున్నారు.

**7వ రోజు 17.05.2026**

"విద్య విజయోత్సవం" కార్యక్రమాన్ని కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్నారు. ఎస్ఎస్సి, ఇంటర్మీడియట్ మరియు క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పురస్కారాలు అందజేయనున్నారు. జిల్లా కేంద్రంలో నిర్వహించే కార్యక్రమంలో జిల్లా స్థాయి టాపర్లను సత్కరించనున్నారు.

# పెద్ద నాగారంలో సీసీ కెమెరాల ఏర్పాటు

## - ఎస్సై బానోత్ వెంకన్న

**నేషనలిస్ట్ వాయిస్ నర్సింహులపేట మే 9**




గ్రామ భద్రతకు టేకుల యాదగిరి రెడ్డి వెంటనే స్పందన నర్సింహులపేట మండలం పెద్ద నాగారం గ్రామంలో భద్రతా చర్యల భాగంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. గ్రామస్థుల విజ్ఞప్తికి స్పందించిన తొర్రూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ టేకుల యాదగిరి రెడ్డి పోలీసులకు సీసీ కెమెరాలను అందజేశారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, సీసీ కెమెరాల ద్వారా గ్రామంలో నేరాలను నియంత్రించడంతో పాటు అనుమానాస్పద కదలికలను గుర్తించడం సులభమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో పిఎస్ఎస్ వైస్ చైర్మన్ బొబ్బ సంజీవరెడ్డి, వార్డు సభ్యుడు మందుల పరుశురాములు, మాజీ సర్పంచ్ బొబ్బ సోమిరెడ్డి, కొమ్ము ఉపేందర్ సప్పిడి వెంకట్ రెడ్డి చిలమల వెంకన్న, అగ్రపల్లి శ్యామ్, గ్రామ పెద్దలు, యువకులు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# అక్షర్ పటేల్ బ్యాటింగ్ వైఫల్యం..



ఐపీఎల్ 2026లో ఢిల్లీ క్యాపిటల్స్ పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ముఖ్యంగా ఆ జట్టు సారథి అక్షర్ పటేల్ బ్యాటింగ్ ఫామ్ టీమ్ మేనేజ్‌మెంట్‌ను కలవరపెడుతోంది. శుక్రవారం అరుణ్ జైట్లీ స్టేడియంలో కోల్‌కతా నైట్ రైడర్స్ తో జరిగిన మ్యాచ్ అక్షర్ కు ఒక పీడకలలా మిగిలిపోయింది. ఈ సీజన్ లో అతను బ్యాట్ తో అస్సలు ప్రభావం చూపలేకపోతున్నాడు. తాజా మ్యాచ్ లో విఫలం అవ్వడం ద్వారా ఐపీఎల్ చరిత్రలోనే ఒక చెత్త రికార్డును మూటగట్టుకున్నాడు. ఒక ఐపీఎల్ సీజన్ లో కనీసం 7 ఇన్నింగ్స్ లు ఆడిన కెప్టెన్లను పరిగణనలోకి తీసుకుంటే, అక్షర్ పటేల్ యావరేజ్ (6.28) రెండో స్థానంలో ఉంది. ఈ లిస్ట్ లో అగ్రస్థానంలో రాజస్థాన్ రాయల్స్ మాజీ కెప్టెన్ షేన్ వార్న్ (2.00 యావరేజ్, 2010 సీజన్) ఉన్నాడు. అక్షర్ తర్వాత ఇయాన్ మోర్గాన్ (11.08), హర్భజన్ సింగ్ (12.00), రవిచంద్రన్ అశ్విన్ (12.75) వంటి వారు ఉన్నారు. భారీ హిట్టింగ్ తో మ్యాచ్ లు గెలిపించాల్సిన కెప్టెన్ ఇలా సింగిల్ డిజిట్ స్కోర్లకే పరిమితం అవ్వడం ఢిల్లీకి పెద్ద మైనస్ పాయింట్ అయింది. ప్రస్తుత ఐపీఎల్ లో బ్యాటర్లు 200 పైచిలుకు స్ట్రైక్ రేట్ తో విరుచుకుపడుతుంటే, అక్షర్ పటేల్ మాత్రం టెస్ట్ మ్యాచ్ ఇన్నింగ్స్ తరహాలో ఆడుతున్నాడు. ఈ సీజన్ లో కనీసం 50 బంతులు ఎదుర్కొన్న ఆటగాళ్లలో అక్షర్ స్ట్రైక్ రేట్ (74.57) అందరికంటే తక్కువ. టీ20 ఫార్మాట్ లో ఇలాంటి బ్యాటింగ్ టీమ్ విజయవకాశాలను దెబ్బతీస్తోంది. ముఖ్యంగా మిడిల్ ఓవర్లలో పరుగులు రాబట్టడంలో అతను పూర్తిగా తడబడుతున్నాడు. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ లో కేకేఆర్ స్పిన్నర్లు సునీల్ నరైన్, అనుకుల్ రాయ్, వరుణ్ చక్రవర్తి ఆతిథ్య జట్టును ఊపిరి తీసుకోనివ్వలేదు. ఓపెనర్లు పాతుమ్ నిసాంక (50), కేఎల్ రాహుల్ (23) మంచి ఆరంభాన్ని ఇచ్చినా, ఆ తర్వాత వచ్చిన మిడిల్ ఆర్డర్ బ్యాటర్లు కేకేఆర్ స్పిన్ ఉచ్చులో చిక్కుకున్నారు. సునీల్ నరైన్ ప్రమాదకరమైన సమీర్ రిజ్వీని అవుట్ చేయగా, అనుకుల్ రాయ్ ఒకే ఓవర్లో నిశ్శంక, ట్రిస్టన్ స్టబ్స్ లను పెవిలియన్ పంపి ఢిల్లీ వెన్ను విరిచాడు.ఒకానొక దశలో ఢిల్లీ కనీసం 100 పరుగులు కూడా చేయలేని స్థితిలో ఉంది. ఆ సమయంలో యంగ్ ప్లేయర్ అశుతోష్ శర్మ 28 బంతుల్లో 39 పరుగులు చేసి స్కోరును 142కు చేర్చాడు. అతని పోరాటం లేకపోతే ఢిల్లీ పరువు దక్కేది కాదు. అక్షర్ పటేల్ ఫామ్ పై ఢిల్లీ కోచ్ హేమాంగ్ బదానీ స్పందిస్తూ.. ప్రదర్శన చేయాలి లేదా తప్పుకోవాలి' అనే స్థితిలో జట్టు ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఢిల్లీ తన తర్వాతి మ్యాచ్ లలో పుంజుకోవాలంటే కెప్టెన్ అక్షర్ పటేల్ బ్యాట్ ఝుళిపించడం చాలా ముఖ్యం.

## వినేశ్? ఫొగాట్?కు డబ్ల్యూఎఫ్? షోకాజ్ నోటీసులు

స్టార్? రెజ్లర్? వినేశ్ ఫొగాట్?కు భారత రెజ్లింగ్? సమాఖ్య (డబ్ల్యూఎఫ్?ఐ) శనివారం షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఆమె క్రమశిక్షణారాహిత్యానికి, డోపింగ్ నిరోధక నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడినట్లు ఆరోపించింది. రిటైర్? అయిన అథ్లెట్లు, తిరిగి పోటీల్లో పాల్గొనాలంటే, యూడబ్ల్యూడబ్ల్యూ డోపింగ్ నిరోధక నిబంధనల ప్రకారం, ముందస్తుగా 6 నెలల నోటీసును తప్పనిసరిగా ఇవ్వాలి. కానీ వినేశ్? దీనిని పాటించలేదని, అందుకే ఆమెను 2026 జూన్? 26 వరకు దేశీయ ఈవెంట్లలో పోటీ చేయడానికి అనర్హురాలిగా ప్రకటిస్తున్నట్లు సమాఖ్య పేర్కొంది. డబ్ల్యూఎఫ్?ఐ తన 15 పేజీల నోటీసులో, వినేశ్ ప్రవర్తన దేశానికి అవమానం కలిగించిదని, భారత రెజ్లింగ్ ప్రతిష్టను దెబ్బతీసిందని పేర్కొంది. డబ్ల్యూఎఫ్?ఐ రాజ్యాంగం, యూడబ్ల్యూడబ్ల్యూ అంతర్జాతీయ రెజ్లింగ్ నిబంధనలు, డోపింగ్ నిరోధక నిబంధనలను ఉల్లంఘించిందని ఆరోపించింది. వినేశ్?పై ప్రధానంగా 4 ఆరోపణలు చేసిన భారత రెజ్లింగ్ సమాఖ్య, వాటికి ఆమె వివరణ ఇవ్వాలని కోరింది. అవి ఏమిటంటే? 2024 పారిస్ ఒలింపిక్స్?లో బరువు పెరగడం వల్ల అనర్హ తకు గురవ్వడం, డోపింగ్ నిరోధక నిబంధనల ప్రకారం, అథ్లెట్? ఎక్కడ ఉన్నారో తెలపాలి (వేర్ ఎబౌట్స్). కానీ ఆమె ఆ విషయాన్ని ఎందుకు చెప్పలేదు. 2024 మార్చిలో ఐఓఏ నియమించిన అడ్?-హాక్? ప్యానెల్? నిర్వహించిన సెలక్షన్ ట్రయల్స్?లో ఆమె రెండు వేర్వేరు బరువు విభాగాల్లో పోటీ చేయడం. ఇంకా క్రమశిక్షణ రాహిత్యానికి సంబంధించిన ఆరోపణలపై వినేశ్ వివరణ ఇవ్వాలని భారత రెజ్లింగ్ సమాఖ్య తేల్చిచెప్పింది. మరోవైపు మే 10 నుంచి మే 12 వరకు గోండాలో జరగనున్న నేషనల్ ఓపెన్ ర్యాంకింగ్ టోర్నమెంట్?తో సహా ఏ దేశీయ ఈవెంట్?లోనూ వినేశ్ ఫొగాట్ పాల్గొనడానికి అర్హురాలు కాదని భారత రెజ్లింగ్ సమాఖ్య స్పష్టం చేసింది. ఈ ఏడాది జూన్ 26 వరకు ఇది వర్తిస్తుందని పేర్కొంది. వాస్తవానికి ఈ టోర్నమెంట్?ను తన పునరాగమనం (కమ్?-బ్యాక్) ఈవెంట్?గా వాడుకోవాలని వినేశ్ ఫొగాట్ భావించారు. కానీ తాజా నిషేధంతో ఆమె అందులో పాల్గొనే అవకాశాన్ని కోల్పోయారు."ఇకపై ఏ రెజ్లింగ్? పోటీల్లోనైనా ఫెడరేషన్?కు ప్రాతినిధ్యం వహించాలంటే, వినేశ్ ఫొగాట్? మ్యాచ్?లో అధిక బరువు కారణంగా వినేశ్ ఫొగాట్?పై అనర్హత వేటు పడింది. నిర్ణయించుకున్నారు.



## యశస్వి జైస్వాల్‌పై రెండేళ్ల నిషేధం?

టీమిండియా భవిష్యత్తు స్టార్లుగా వెలుగొందుతున్న యశస్వి జైస్వాల్, షఫాలీ వర్మలు ఇప్పుడు అనూహ్యమైన చిక్కుల్లో పడ్డారు. జాతీయ డోపింగ్ నిరోధక సంస్థ వీరిద్దరికీ షోకాజ్ నోటీసులు జారీ చేయడం క్రీడా వర్గాల్లో పెను సంచలనంగా మారింది. డోపింగ్ పరీక్షల కోసం తమ ఆచూకీ (వేర్ అబౌట్స్- తెలపడంలో విఫలమవ్వడం, అలాగే అధికారులు పరీక్షల కోసం వెళ్లినప్పుడు అందుబాటులో లేకపోవడంతో నాడా ఈ చర్యలు తీసుకుంది. ప్రస్తుతం యశస్వి జైస్వాల్ ఐపీఎల్‌లో బిజీగా ఉండగా.. షఫాలీ వర్మ ప్రపంచకప్ విజయానంతరం విరామంలో ఉంది. అంతర్జాతీయ క్రీడా నిబంధనల ప్రకారం.. 'రిజిస్టర్డ్ టెస్టింగ్ పూల్'లో ఉన్న ప్రతి అథ్లెట్ తమ రోజువారీ షెడ్యూల్‌ను నాడా యాప్‌లో అప్‌డేట్ చేయాలి. దీనిని 'వేర్ అబౌట్స్' అంటారు. అంటే అధికారులు నోటీసు ఇవ్వకుండా ఏ సమయంలోనైనా వచ్చి డోపింగ్ శాంపిల్స్ సేకరించే అధికారం కలిగి ఉంటారు. యశస్వి జైస్వాల్, షఫాలీ వర్మలు తాము రిజిస్టర్ చేసిన ప్రదేశాల్లో అధికారులు తనిఖీకి వెళ్లినప్పుడు అక్కడ లేకపోవడంతో దీనిని నిబంధనల ఉల్లంఘనగా నాడా పరిగణించింది. క్రీడాకారులకు ఇది చాలా ప్రమాదకరమైన పరిస్థితి. 'వేర్ అబౌట్స్ ఫెయిల్యూర్' చట్టం ప్రకారం.. 12 నెలల వ్యవధిలో మూడుసార్లు ఇలా పరీక్షలకు గైర్హాజరైతే.. అది డోపింగ్ టెస్టులో ఫెయిల్ అయిన దానితో సమానంగా పరిగణించబడుతుంది. ఒకవేళ వీరు ఇచ్చిన వివరణ సంతృప్తికరంగా లేకపోతే.. విచారణ అనంతరం వీరిద్దరిపై గరిష్టంగా రెండేళ్ల వరకు నిషేధం విధించే అవకాశం ఉంది. అదే జరిగితే వీరి కెరీర్ తీవ్రమైన సంక్షోభంలో పడే ప్రమాదం ఉంది.ఈ నోటీసులు కేవలం ఆ ఇద్దరు ఆటగాళ్లకే కాదు, మొత్తం భారత క్రికెట్‌కే పెద్ద ఆందోళనగా మారాయి. యశస్వి జైస్వాల్ రాజస్థాన్ రాయల్స్ జట్టులో కీలక ఆటగాడు మాత్రమే కాదు.. టీమిండియా ఓపెనింగ్ విభాగంలో విశ్వసనీయమైన ప్లేయర్. అలాగే షఫాలీ వర్మ మహిళా క్రికెట్‌లో విధ్వంసకర బ్యాటర్. వీరిద్దరూ లేకపోవడం అంటే జట్టు బలహీనపడటమే. ముఖ్యంగా ఐపీఎల్ కీలక దశలో ఉండగా యశస్వి జైస్వాల్‌కు ఇటువంటి నోటీసులు రావడం రాజస్థాన్ యాజమాన్యానికి పెద్ద తలనొప్పిగా మారింది. ప్రస్తుతానికి నాడా వీరికి వివరణ ఇచ్చుకోవడానికి కొంత సమయం ఇచ్చింది.

## సీఎస్కే నుంచి వైదొలగిన ధోనీ!?

ప్రస్తుత ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ మాజీ కెప్టెన్ ధోనీ అసలు కనిపించడం లేదు. అదిగో వస్తున్నాడు..ఇదిగో వస్తున్నాడని చెప్పి..ఇప్పుడు లీగ్ చివరి దశకు చేరుకుంది. అయితే ధోనీ రాకపై ఇప్పుడు అతని ఫ్యాన్స్‌కు షాకింగ్ వార్త తెలుస్తోంది. ఎంఎస్ ధోనీ ఇకపై ఆటగాడిగా కొనసాగడం కష్టంగా పరిస్థితి కనిపిస్తోంది. కానీ, ధోనీ రిటైర్మెంట్‌పై ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ మైఖెల్ క్లార్క్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. సీఎస్కే నుండి రిటైర్ అయిన తర్వాత ధోనీకి క్రికెట్‌తో ఎలాంటి సంబంధం లేదని మైఖేల్ క్లార్క్ సంచలన ప్రకటన చేశారు. సీఎస్కే జట్టుకు ప్రతీక అయిన ధోనీ 2026 ఐపీఎల్ సిరీస్‌తో రిటైర్ అయినట్టే అని.. సీఎస్కే జట్టులో అతనికి కీలక పాత్ర ఇస్తానని చెబుతున్న తరుణంలో, రిటైర్మెంట్ తర్వాత తన ఆటతో ఎలాంటి సంబంధం ఉండదని ఆస్ట్రేలియా మాజీ ఆటగాడు మైఖేల్ క్లార్క్ సంచలన వ్యాఖ్యలు చేశాడు.చెన్నై సూపర్ కింగ్స్ జట్టు అనగానే మనకు గుర్తొచ్చే ముందుగా ధోనీదే. అయితే, అతను ఈ ఏడాది ఐపీఎల్‌తో రిటైర్ అవుతాడని అంటున్నారు. ఈ సీజన్ ప్రారంభంలో ధోనీ ఆడతాడని భావించినా.. గాయం కారణంగా 2026 ఐపీఎల్ ప్రారంభం నుంచే ఆటకు దూరమయ్యాడు. ఈ విషయం అభిమానులను తీవ్ర నిరాశకు గురిచేసింది. గత ఐపీఎల్ సీజన్‌లోనే నడుము నొప్పితో బాధపడిన అతను, ఈ సీజన్‌లో కూడా దానితో ఇబ్బంది పడుతున్నాడు. ఈ కారణంగా, అతను ఇంకా చెన్నై తుదిజట్టులో అవకాశం ఉండడం లేదు.ఎంఎస్ ధోనీ నెట్స్‌లో ప్రాక్టీస్ కొనసాగిస్తూ బ్యాటింగ్‌లో రాణిస్తున్నాడని సీఎస్‌కే జట్టు కోచ్‌లు చెబుతున్నారు. అయితే, అతను పరుగెత్తి పరుగులు చేయలేకపోతున్నాడని అంటున్నారు. ఈ కారణంగా, అతనికి ఇంకా జట్టులో చోటు దక్కలేదు.





## ఆ ఇద్దరి వల్లే సెంచరీ చేశా
## కేకేఆర్ విధ్వంసకర బ్యాటర్ ఫిన్ అలెన్

తమ హెడ్ కోచ్ అభిషేక్ నాయర్, అసిస్టెంట్ కోచ్ షేన్ వాట్సన్ సహకారంతోనే సెంచరీ సాధించానని కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్) విధ్వంసకర బ్యాటర్ ఫిన్ అలెన్ తెలిపాడు. తుది జట్టులో చోటు కోల్పోవడం కూడా తనకు కలిసొచ్చిందని చెప్పాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా శుక్రవారం ఢిల్లీ వేదికగా జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్) 8 వికెట్ల తేడాతో ఢిల్లీ క్యాపిటల్స్‌ను చిత్తు చేసింది. ఫిన్ అలెన్(47 బంతుల్లో 5 ఫోర్లు, 10 సిక్సర్లతో 100 నాటౌట్) అజేయ శతకంతో కేకేఆర్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. దాంతో అతనికి ప్లేయర్ ఆఫ్ ది అవార్డ్ దక్కింది. ఈ సందర్భంగా మాట్లాడిన ఫిన్ అలెన్.. 'నేను నా బ్యాటింగ్‌లో మరిన్ని కొత్త మెళకువలు నేర్చుకోవడానికి ప్రయత్నిస్తున్నాను. మేం ఆరంభంలోనే కొన్ని వికెట్లు కోల్పోయాం. అందుకే కొంచెం బాధ్యతగా ఆడి జట్టుకు విజయాన్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాను. క్రీజులో నిలదొక్కుకోవడానికి ప్రయత్నించి ఆ తర్వాత దూకుడుగా ఆడాలనుకున్నాను.ఆరంభంలో పిచ్ కొంచెం సవాలుగా ఉంది. అక్షర్ పటేల్ అద్భుతంగా బౌలింగ్ చేసి మమ్మల్ని కట్టడి చేశాడు. అందుకే క్రీజులో కుదురుకుని, ఇన్నింగ్స్‌ను చివరి వరకు తీసుకెళ్లాలని అనుకున్నాను. సిక్సర్ల బాదడం నా బ్యాటింగ్ శైలి.బ్యాటింగ్ చేయడం కష్టంగా ఉన్నప్పుడు క్రీజులో ఉండటం ముఖ్యం. దీని కోసం నేను వాట్సన్, అభిషేక్ నాయర్‌లతో కలిసి పని చేస్తున్నాను. నాకు కొన్ని మ్యాచ్‌ల్లో మంచి ఆరంభాలు లభించినా అవి పెద్ద స్కోర్లుగా మల్చలేకపోయాను. కానీ ఈ రోజు వ్యక్తిగతంగా విజయం సాధించడం సంతోషంగా ఉంది. పరిస్థితిని బట్టి వ్యక్తిగత ప్రదర్శనను పక్కనపెట్టి, జట్టు అవసరానికి తగ్గట్టుగా ఆడాలి. నేను గనుక ఎక్కువ సేపు క్రీజులో ఉంటే విజయం సాధించవచ్చని నాకు తెలుసు. నేను ఎప్పుడూ కనీసం 40 బంతులు ఆడాలని లక్ష్యంగా పెట్టుకుంటాను. అది తరచుగా జరగదు. కానీ ఈ రోజు అదే నన్ను ముందుకు నడిపించింది.

## ఐర్లాండ్ పర్యటనకు టీమిండియా..
## 15 మంది సభ్యులతో కూడిన జట్టు సిద్ధం

భారత్ వర్సెస్ ఐర్లాండ్ మధ్య రెండు మ్యాచ్‌ల టీ20 సిరీస్ జూన్ చివరలో ప్రారంభం కానుంది. మొదటి మ్యాచ్ జూన్ 26న, రెండో మ్యాచ్ జూన్ 28న జరగనున్నాయి. సమయాభావం కారణంగా కేవలం రెండు మ్యాచ్‌లకే ఈ సిరీస్‌ను పరిమితం చేశారు. ఐపీఎల్ ముగిసిన వెంటనే ఆటగాళ్ల పనిభారాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ పర్యటనలో అందరినీ ఆశ్చర్యపరిచే విషయం ఏమిటంటే, టీ20 స్పెషలిస్ట్ సూర్యకుమార్ యాదవ్ జట్టులో లేకపోవడం. ఐపీఎల్ ప్రస్తుత సీజన్‌లో సూర్య 10 ఇన్నింగ్స్‌ల్లో కేవలం 195 పరుగులు మాత్రమే చేసి ఫామ్ కోల్పోయాడు. దీంతో అతడిని జట్టు నుంచి తప్పించాలని సెలక్టర్లు భావిస్తున్నారు. మరోవైపు, మొహమ్మద్ సిరాజ్, రింకూ సింగ్‌లకు రాబోయే ఇంగ్లాండ్ పర్యటన దృష్ట్యా విశ్రాంతి కల్పించారు. వీరు ప్రస్తుతం ఐపీఎల్‌లో అద్భుతమైన ప్రదర్శన కనబరుస్తుండటంతో, వారిని తదుపరి పెద్ద సిరీస్‌ల కోసం తాజాగా ఉంచాలని బోర్డు యోచిస్తోంది. ఈ సిరీస్‌లో టీమ్ ఇండియాకు సంజూ శామ్సన్ నాయకత్వం వహించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్‌గా ఐపీఎల్‌లో తన మార్క్ చూపించిన సంజూపై సెలక్టర్లు నమ్మకం ఉంచారు. ముఖ్యంగా ఈ ఏడాది ఐపీఎల్‌లో రెండు సెంచరీలతో భీకర ఫామ్‌లో ఉండటం అతడికి కలిసొచ్చింది. భవిష్యత్తు టీ20 కెప్టెన్‌గా సంజూను తీర్చిదిద్దాలనే ఆలోచనలో బీసీసీఐ ఉన్నట్లు కనిపిస్తోంది. శ్రేయస్ అయ్యర్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు. ఈ సిరీస్‌లో యువ సంచలనం, 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీకి చోటు దక్కడం విశేషం. ఐపీఎల్‌లో మెరుపు సెంచరీతో ఆకట్టుకున్న అతడు జాతీయ జట్టులోకి రావడం హాట్ టాపిక్ అయింది. వీరితో పాటు లక్నో సూపర్ జెయింట్స్ వేగవత్తమైన బౌలర్లు ప్రిన్స్ యాదవ్, మోహ్సిన్ ఖాన్ కూడా మొదటిసారి నీలి రంగు జెర్సీని ధరించబోతున్నారు. నితీష్ కుమార్ రెడ్డి వంటి యువ ఆటగాళ్లకు కూడా ఈ సిరీస్ కీలకం కానుంది.







# శరవేగంగా ఇరుముడి చిత్ర నిర్మాణం

మాస్ మహారాజ రవితేజ హీరోగా తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం ఇరుముడి ప్రస్తుతం టాలీవుడ్‌లో మంచి హైప్‌ను క్రియేట్ చేస్తోంది. దర్శకుడు శివ నిర్వాణ తెరకెక్కిస్తున్న ఈ సినిమా మొదటి అనౌన్స్‌మెంట్ నుంచే ప్రేక్షకుల్లో ప్రత్యేక ఆసక్తిని రేకెత్తించింది. ముఖ్యంగా డివోషనల్ టచ్‌తో పాటు ఎమోషనల్ డ్రామాను కలగలిపిన కథాంశంతో ఈ సినిమా రాబోతుండటంతో అభిమానుల్లో అంచనాలు భారీగా పెరిగాయి. ఈ చిత్రంలో ప్రియా భవాని శంకర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, రవితేజ గత చిత్రాలకు భిన్నంగా ఓ పవర్‌ఫుల్ మరియు భావోద్వేగభరిత పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. మాస్ ఎలిమెంట్స్‌తో పాటు బలమైన భావోద్వేగాలు కూడా సినిమాలో ప్రధాన ఆకర్షణగా ఉండబోతున్నాయని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ శరవేగంగా కొనసాగుతుండగా, తాజాగా లభించిన సమాచారం ప్రకారం చిత్రీకరణ దాదాపు చివరి దశకు చేరుకుందని తెలుస్తోంది. ఇంకా సుమారు నెల రోజుల షూటింగ్ మాత్రమే మిగిలి ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది. దీంతో మేకర్స్ ప్రస్తుతం ఫుల్ స్వింగ్‌లో పనులు పూర్తి చేసే దిశగా ముందుకెళ్తున్నారని తెలుస్తోంది. ఈ చిత్రానికి సంగీతాన్ని జీవి ప్రకాష్ కుమార్ అందిస్తున్నారు. ఇప్పటికే పలువురు భిన్నమైన ప్రాజెక్టులతో తన మార్క్ చూపించిన జీవి ప్రకాష్.. 'ఇరుముడి' కోసం కూడా ప్రత్యేకమైన మ్యూజిక్ వర్క్ చేస్తున్నారని సమాచారం. ముఖ్యంగా ఈ సినిమా కాన్సెప్ట్ పట్ల ఆయనే ఎంతో ఎ÷–జగైటెడ్‌గా ఉన్నారని టాలీవుడ్ సర్కిల్స్‌లో చర్చ నడుస్తోంది.భారీ నిర్మాణ విలువలతో మైత్రి మూవీ మేకర్స్ ఈ సినిమాను నిర్మిస్తోంది. ఇటీవల వరుస విజయాలతో టాప్ ప్రొడక్షన్ హౌస్‌గా నిలిచిన మైత్రి సంస్థ.. 'ఇరుముడి'ని కూడా అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. రవితేజ కెరీర్‌లో ఈ సినిమా ఒక ప్రత్యేకమైన మైలురాయిగా నిలిచే అవకాశాలు ఉన్నాయని అభిమానులు భావిస్తున్నారు. యాక్షన్, భక్తి, ఎమోషన్‌ల మేళవింపుతో రూపొందుతున్న ఈ చిత్రం విడుదలకు ముందే మంచి బజ్ సంపాదించుకోవడం విశేషం. అన్ని పనులు పూర్తి చేసిన తర్వాత ఈ సినిమాను అతి త్వరలోనే ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు.

# విజయ్ బర్త్‌డే..రణబాలి నుంచి గ్లింప్స్ విడుదల

టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులకు 'రణబాలి' చిత్ర బృందం అదిరిపోయే కానుకను అందించింది. విజయ్‌కి బర్త్‌డే విషెస్ తెలుపుతూ.. తాజాగా ఈ సినిమా నుంచి కొత్త గ్లింప్స్‌ను పంచుకుంది చిత్రయూనిట్. టాక్సీవాలా వంటి ఘనవిజయం తర్వాత విజయ్ దేవరకొండ, దర్శకుడు రాహుల్ సంకృత్యాన్ కాంబినేషన్‌లో వస్తున్న ఈ భారీ చిత్రంపై ఇప్పటికే ఇండస్ట్రీలో భారీ అంచనాలు నెలకొన్నాయి. 19వ శతాబ్దపు రాయలసీమ నేపథ్యంలో జరిగిన యథార్థ సంఘటనల ఆధారంగా ఈ హిస్టారికల్ యాక్షన్ డ్రామాను తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాలో విజయ్ సరసన రష్మిక మందన్న 'జయమ్మ' అనే శక్తివంతమైన పాత్రలో నటిస్తుండగా, వీరిద్దరి కాంబినేషన్‌లో వస్తున్న హ్యాట్రిక్ చిత్రం కావడంతో ఫ్యాన్స్‌లో క్రేజ్ రెట్టింపు అయింది. ఈ చిత్రంలో మరో ప్రధాన ఆకర్షణ ఏమిటంటే, 'ది మమ్మీ' చిత్రంతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన హాలీవుడ్ నటుడు ఆర్నాల్డ్ వోస్లూ, సర్ థియోడర్ హెక్టర్ అనే బ్రిటిష్ అధికారిగా విలన్ పాత్రలో నటిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ మరియు టి–సిరీస్ సంస్థలు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ సినిమాకు అజయ్–అతుల్ సంగీతాన్ని అందిస్తుండగా, నీరవ్ షా సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ చిత్రం సెప్టెంబర్ 11న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కాబోతుంది.








# రావు బహద్దూర్ మూవీ విడుదల వాయిదా

వెర్సటైల్ నటుడు సత్యదేవ్, విలక్షణ దర్శకుడు వెంకటేష్ మహా కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవేటెడ్ సైకలాజికల్ డ్రామా 'రావు బహదూర్' విడుదల తేదీ మరోసారి మారింది. ఈ చిత్రాన్ని తొలుత జూన్ 5న విడుదల చేయాలని చిత్ర బృందం భావించినప్పటికీ, జూన్ 4న రామ్ చరణ్ నటిస్తున్న భారీ చిత్రం 'పెద్ది' విడుదల కానున్న నేపథ్యంలో బాక్సాఫీస్ వద్ద క్లాష్‌ను తప్పించడానికి మేకర్స్ వెనక్కి తగ్గారు. తాజా సమాచారం ప్రకారం, ఈ చిత్రం జూలై 3న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. సూపర్ స్టార్ మహేష్ బాబు తన సొంత బ్యానర్ 'జీఎంబీ ఎంటర్‌టైన్‌మెంట్' ద్వారా సమర్పిస్తున్న ఈ చిత్రాన్ని 'కేరాఫ్ కంచరపాలెం' ఫేమ్ వెంకటేష్ మహా దర్శకత్వంతో పాటు కథ, స్క్రీన్‌ప్లే మరియు ఎడిటింగ్ బాధ్యతలను కూడా స్వయంగా నిర్వహిస్తున్నారు. సత్యదేవ్ సరసన దీపా థామస్ కథానాయికగా నటిస్తుండగా, వికాస్ ముప్పాల, బాల పరాశర్, ఆనంద్ భారతి కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఒక పురాతన రాజవంశం, వారసత్వం మరియు రహస్యాల చుట్టూ తిరిగే గ్రిప్పింగ్ సైకలాజికల్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ చిత్రంలో సత్యదేవ్ పవర్ ఫుల్ ఎల్డర్లీ లుక్‌లో కనిపించబోతున్నారు. 'అనుమానం పెనుభూతం' అనే ట్యాగ్‌లైన్‌తో వస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే విడుదలైన పోస్టర్లు మరియు 'ఓ సుందరి' సాంగ్ ప్రేక్షకుల్లో భారీ అంచనాలను పెంచాయి.

# రౌడీ జనార్ధన్ నుంచి ప్రత్యేక పోస్టర్ విడుదల




టాలీవుడ్ అగ్ర కథానాయకుడు విజయ్ దేవరకొండ పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులకు చిత్ర యూనిట్ అదిరిపోయే కానుక అందించింది. యువ దర్శకుడు రవికిరణ్ కోల దర్శకత్వంలో విజయ్ నటిస్తున్న తాజా చిత్రం 'రౌడీ జనార్ధన్. వరుస సినిమాలతో, విభిన్నమైన కథలతో ప్రేక్షకుల ముందుకువస్తున్నారు నటుడు విజయ్ దేవరకొండ. ప్రస్తుతం రవికిరణ్ కోలా దర్శకత్వంలో ఆయన నటిస్తోన్న చిత్రం 'రౌడీ జనార్దన్'. విజయ్ పుట్టినరోజు సందర్భంగా టీమ్ ప్రత్యేక పోస్టర్ పంచుకుంది. ఇప్పటివరకూ విజయ్ సీరియస్ లుక్‌లో ఉన్న ఫొటోలు పంచుకున్న చిత్రబృందం తాజాగా ఓ లవ్లీ పోస్టర్‌ను షేర్ చేసింది. 'ప్రపంచంతో పోరాడతాడు.. ప్రేమకు లొంగిపోతాడు' అంటూ విజయ్‌కు విషెస్ తెలిపింది. ఇందులో విజయ్‌కు జోడీగా కీర్తి సురేశ్ కనిపించనున్నారు. దిల్‌రాజు ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇటీవల ఆయన ఇందులో విజయ్ పాత్ర గురించి కొన్ని విషయాలు పంచుకున్నారు. 'విజయ్ దేవరకొండ ఇప్పటివరకు విభిన్నమైన సినిమాలు చేస్తూ వచ్చాడు. కానీ, ఇలాంటి పూర్తిస్థాయి మాస్ పాత్ర ఇంతవరకు చేయలేదు. తొలిసారి ఈ సినిమాలో తనతో తూర్పుగోదావరి యాసలో మాట్లాడిస్తున్నాం. ఈ కథ విన్నప్పుడే నాకు చాలా వినూత్నంగా అనిపించింది. 80వ దశకం నేపథ్యంలోని ప్రపంచాన్ని మా సాంకేతిక నిపుణులంతా అద్భుతంగా పునఃసృష్టించారు' అని తెలిపారు. ఈ సినిమా నుంచి మేకర్స్ ఒక పవర్‌ఫుల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో విజయ్ ఇంటెన్స్ లుక్ అందరినీ ఆకట్టుకుంటోంది. అతడి గుండెపై హీరోయిన్ కాలుపెట్టగా.. ప్రపంచంతో పోరాడే మొండివాడు.. కానీ ప్రేమకు మాత్రమే తలవంచుతాడు అంటూ ఈ పోస్టర్‌కి క్యాప్షన్ ఇచ్చారు. కీర్తి సురేష్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్నారు.

PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656